2.	Sugarcane (Gur) ,,	0–24	0–24	0–24	0–45	0–24
3.	Oil Seeds ,,	0–86	0–80	0–86	1–23	0–86
4.	Cotton (in bales)	0–12	0–19	0–27	0–22	0–19

Clause (b): *The names of the Crops, which have exceeded the targets and those of which could not achieve the targets fixed in the State: and*

(c): *the reasons thereof, and the steps taken to improve the tempo of production.*

The achievements for the year 1961–62 in the case of Sugarcane, Oil Seeds and Cotton Crops are higher than those targetted. In the case of foodgrains there are no grainwise targets fixed, as the approved yardsticks are to be adopted for foodgrain crops as a whole. For the year 1961–62, against the target of 4.11 lakhs tons of foodgrains, the production potential of 3.38 lakhs tons could be achieved. The short fall of 0.73 lakhs tons is due to the short supply of fertilizers in the year 1961–62. As against the target of 3 23 lakhs of Nitrogenous fertilizers, 1.83 lakhs tons only could be distributed during 1961–62. To increase the tempo of Agricultural production especially in the present context of emergency, the schemes relating to agricultural production have been re-examined from the stand point of their importance for increasing the production. The Research schemes which are not of immediate benefit have been deferred and the savings have been diverted to production programmes, namely plant protection, package programmes for cotton and oilseeds etc. for the current year as well as for 1963–64.

It is also programmed to increase the production through the schemes under Minor Irrigation and Soil Conservation by 50% over and above the existing targets.

To step up agricultural production further, the proposal of modified package approach is under examination for implementing the same in some more districts in the State.

Package programme in Kurnool District.

1421—

* 3088 Q.—*Sri P. Subbaiah* :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the time from which the posts of Mukhya Sevikas are kept vacant in Darsi, Sullurpet, Naidupet and Varikuntapad blocks in Nellore district; and

(b) when they will be filled up?

Dr. M. Chenna Reddy:—(a) The posts of Mukhya Sevikas in the undermentioned blocks are vacant as follows:—

Darsi–from 28–7–1961.

Sullurpet–from 1–4–62 to 11–7–1962.

Naidupet–from 25-10–61 to 23–11–1961.

Varikuntapadu–from 24–8–62 to 20–10–1962.

(b) All posts except in Darsi have been filled up.

Medium size Projects in Pulicherla Block.

1635—

* 2599 Q.—*Sri C. K. Narayana Reddy (Pileru)*:—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether the Government are in receipt of the representation, dated 2—8—1962 from Sri V. Raja Reddy, President, Pulicherla Panchayat Samithi, Miryalagudem of Nalgonda district, regarding the medium-size project in Pulicherla Block; and

(b) if so, the action taken thereon?

Sri A. C. Subba Reddy: (a) Yes, Sir.

(b) Out of the seven schemes referred to in the representation, the estimate for Moolapalli reservoir and Moolavaricheruvu have already been prepared and the opinion of Revenue Department is awaited. The Chief Engineer (Minor Irrigation) has been requested to investigate the other schemes.

Construction of Channels from Malleswaram to Peddapatnam.

1636—

* 3002 Q.—*Sri G. Mahalakshmi (Razol)*:—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

Whether the Government propose to sanction the construction work of side channels on both sides from 2nd mile of the branch channel that proceeds directly for 5 miles eastwards from Malleswaram to Peddapatnam and irrigates the lands there, in Bandar taluk, Krishna district ?

Sri A. C. Subba Reddy :—Yes, Sir.

Supply of Tractors to the Ryots in Chittoor Dt.

1637—

* 3152 Q.—*Sri K. Nanjappa* (*Palmaner*) :—Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether any praposal is under consideration of the Government to keep one or two tractors and oil engines at the taluk-headquarters with the agriculture department in Chittoor district, for supply to the ryots requiring the same on hire basis ; and

(b) the loss, if any, resulting to the Government as a result of this arrangement?

Sri A. Balarami Reddy : - (a) The answer is in the negative.

(b) Does not arise.

Ramagundam Power House

1412—

* 1055 Q.—*Sri P. Rajagopal Naidu*:—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :—

(a) when the appl cation for import licence to the materials required for Ramagundam Power House was sent by the State Government to the Central Government; and

(b) the stage at which the matter stands?

A: - (a) Application for import licence for obtaining certain spares for the existing boiler of the Ramagundam Power House has been sent to the Government of India by the Chief Engineer, Electricity (Projects & Board) on 5-9-1962.

(b) The Import Licence has since been received.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1963-64:

Voting of Demands for Grants:

DEMAND No. II-Excise Department-Rs. 1,02,04,000.

DEMAND No. XXVIII-Welfare of Scheduled Tribes, Castes and Other Backward Classes- Rs. 3,33,96,700.

శ్రీ ఎస్. ఆర్. దాట్ల:-అధ్యక్షా, కనీసం కల్లుమీదనైనా నిషేధం తొలగించ మని, నీరా దుకాణాలవిషయం ఎట్లాగూ ఆలోచన చేస్తున్నామని ప్రభుత్వంవారు చెప్పారు కాబట్టి 'స్వీట్ టూడీ'లాల్సు- 1959 లో కొన్ని సవరింపులు తీసుకువచ్చి మార్పులు తీసుకురావాలని, లేనిచో ప్రయోజనం ఉండదని నిన్న తమద్వారా ప్రభుత్వా నికి మనవిచేశాను. "నీరా దుకాణాలు సహకారసంఘాలకు కాలుకు ఇవ్వటమే మా పాలసీ కాని, ఇప్పుడుమాత్రం వేలం వేస్తున్నాము." అని మంత్రిగారు తమ నోట్‌లో తెలియజేశారు. అందరికీ నీరా అందుబాటులో ఉండాలంటే, ఆ దుకాణాలు వేలం వేయాలని చెప్పటం హాస్యాస్పదమైన విషయము. అందరికి అందుబాటులో ఉండా లంటే, సహకారసంఘాలకు ఇవ్వటం, ప్రతి గీతకార్మికుడు స్వంతంగా గీసుకొని స్వంతంగా అమ్ముకొనే అవకాశం ఇవ్వటం, సరైనపద్ధతి అని మనవిచేస్తున్నాను. నీరా దుకాణాలను వేలంవేయటం సరైందికాదు. చెట్టుకుపన్ను కట్టి గీసిన ప్రతి కార్మికునకు తమంతటతాము అమ్ముకొనే అవకాశం ఇవ్వాలి. గతంలో కల్లు ఉన్నప్పుడు ట్రీటాక్స్ ఎంత ఉండేదో ఇప్పుడుకూడ అంతే ఉండాలని నేను చెప్పటంలేదు. ఇప్పుడు అన్ని వస్తువులధరలు పెరిగినట్లుగానే- ట్రీటాక్స్‌ను పెంచటానికి నాకు అభ్యంతరంలేదు. ట్రీటాక్స్ నిర్ణయించేటప్పుడు తెలంగాణాలో గైతుకు ఇవ్వవలసిన డబ్బు కూడ కలిపి తీసుకొంటున్నారు. ఆంధ్ర ఏరియాలో అది సాధ్యంకాదు. ఆంధ్ర ఏరియాలో గైతు చెట్టు ఒకటికి 5 నుండి 10 రు.ల వరకు పన్ను తీసుకొనే అవకాశం ఉంది. ట్రీటాక్స్ నిర్ణయించేటప్పుడు అదికూడ దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఆదాయం రాబట్టుటతోబాటు గీతకార్మికులయొక్క- శ్రేయస్సుకూడ దృష్టిలో పెట్టుకో వాలి. అందువల్ల చెట్టుపన్ను పెంచి ప్రతిగీతకార్మికుడు, ప్రతి గీతవృత్తిదారుడు స్వంతంగా గీసుకొని తోపుల్లో అమ్ముకోవటంతోబాటు గ్రామాల్లోగాని, పట్టణాలలోగాని ఒక నిర్ణీతమైన స్థలంలో అమ్ముకోవచ్చును అనే పద్ధతిలో వారికి ఇవ్వటం ఒకటే మార్గం. ఇప్పుడు మళ్ళీ వేలంపాట పెడితే, పెట్టుబడిదారులు, ధనవంతులు, కంట్రాక్టర్స్ దీనిలో ప్రవేశించటం జరుగుతుంది. ఆంధ్రఏరియాలో ఈ గ్రామపెత్తందార్లను ఈ వేలం పాటలో ప్రవేశపెట్టి, రాజకీయాలు కల్పించి, గీతకార్మికులకు వృత్తిలేకుండా చేసే ప్రమాదాన్ని చేతులారా తీసుకురావద్దని విన్నవిస్తున్నాను. ఇప్పుడు గీతకార్మికులు ఒక

పూట గంజి ఎండుచేప బెల్లంతో తింటూంటే–వారికి వృత్తి లేకుండా చేయవద్దని కోరుతున్నాను. ట్రీటాక్సు పెంచి, ఆ ట్రీటాక్సు కట్టుకొనేవారందరికీకూడ నీరా గీసుకొని తోపుల్లోను, నిర్మితమైన స్థలాల్లోను అమ్ముకొనే అవకాశం కలిగించాలి. దానికి స్టాఫ్ పెంచి చేయటానికి ఇంకా కొంతకాలం ఆలస్యం అయ్యేటట్లుగా ఉంటే – తాత్కాలికంగా ఈ నీరాదుకాణాలను ఇప్పుడు ఉన్న నీరా సొసైటీలకే కాలుక ఇచ్చేపద్ధతి నిర్ణయించమని కోరుతున్నాను.

(*Mr. Deputy Speaker in the Chair*)

గతంలో నిషేధ చట్టం ప్రవేశపెట్టకముందు ఏ ఏ దుకాణానికి ఏ ఏ rate ఉండేదో అది average కట్టవచ్చు. దానిని యిప్పుడు ధరల పెరుగుదలతోపాటు కొద్దిగా మార్పులు చేయవచ్చు. కావాలంటే ఈ విధమైన మార్పులుచేసి తాత్కాలికంగా నీరా దుకాణాలను నీరా సొసైటీలకు అప్పజెప్పాలని శాశ్వతంగామటుకు గీసుకొనే కార్మికునికే స్వయంగా అమ్ముకొనే అవకాశం కల్పించాలని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. నీరా దుకాణాల పేరుతో తాటి బెల్లం పరిశ్రమకు ఏవిధమైన నష్టం రాకుండా గమనించమని నాకోరిక. ఈ నిషేధ చట్టం ప్రవేశపెట్టక ముందు ఆంధ్ర రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లాలో, నెల్లూరు జిల్లాలో జిల్లా వ్యాపితంగాను, మిగతా జిల్లాలలో ప్రాంతాల వారీగాను తాటిబెల్లం పరిశ్రమ గతంలోనే ఉన్నది. ఇప్పుడు ఆ తాటిబెల్లం పరిశ్రమకు ఏ విధమైన ఆటంకం, అభ్యంతరం లేని పద్ధతిలో నీరా దుకాణాలను ప్రవేశపెట్టాలి. అలా కాకుండా తాటిబెల్లానికి నష్టం జరిగే పద్ధతిలో అయితే ఆంధ్ర రాష్ట్రంలో గీత కార్మికులకు క్రొత్తకష్టాలు తెచ్చిపెట్టిన వారు అవుతారనే విషయాన్ని గమనించమని కోరుతున్నాను. ఇకపోతే తాటిబెల్లం విడుదల అవడంలేదు. అందుచేత పంచదార స్కీము తీసుకువచ్చి పెడదామని గతంలో మంత్రిగారు పదే పదే నొక్కిచెప్పారు రాష్ట్రంలో ఒకటన్ను unit పంచదార యంత్రాలను తీసుకువచ్చి పెట్టడంలో గవర్నమెంటు తనశక్తి నంతటిని వినియోగిస్తుందని మంత్రిగారు చాల పట్టుదలగా చెప్పారు. ఆ విషయం దీనిలో ఉదహరించలేదు. పంచదార స్కీమును ఎంతమాత్రం వదలడానికి వీలులేదు. దానిని కొనసాగించాలి. నీరా షాపులు పెట్టినంతమాత్రాన, లేక కల్లుమీద నిషేధం తొలగించినంత మాత్రాల పంచదార స్కీము లేకపోతే గీత కార్మికులకు పూర్తివృత్తి జరగదు అనే విషయాన్ని కమ్యూనిస్టు M. L. A. గానే కాకుండా Tappers ప్రతినిధిగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి తమ ద్వారా మనవి చేస్తున్నాను. గీసే టప్పుడు, సేరం చేశారని అనుమానించగానే వెంటనే గీత పరికరాలను స్వాధీనం చేసుకుంటున్నారు. అనుమానం బుజువు కాలేదు. బుజువు అయినతరువాత, నేరస్థుడు అయినతరువాత తీసుకోవాలా, అక్కరలేదా అనే సమస్య

లేదు. అవి అమాంతంగా బజారులో దొరికేవికావు. సంవత్సరాలతరబడి స్వయంగా తయారుచేసుకోవలసిన పరికరాలు. కాబట్టి పరికరాలను స్వాధీనం చేసుకునే పద్ధతిని వెంటనే ఆపుచేయాలి. నీరా సమస్యను తీవ్రంగా ఆలోచిస్తున్నారు. బెల్లం తయారు చేసే గీతకార్మికులకు నీరా స్వంత ఉపయోగంనిమిత్తం అవసరం. గతంలో బెల్లపు పారిశ్రామికులకు స్వంత ఉపయోగం నిమిత్తం తెల్లకల్లుకు ఒక్కొక్కరికి రెండుచెట్లు licence యిచ్చేవారు. అదేవిధంగా ఈనాడుకూడ బెల్లం తయారుచేసే కార్మికులకు మనిషి ఒకరికి రెండుచెట్లు స్వంత ఉపయోగం నిమిత్తం అనుమతించాలని ఆవిధమైన మార్పులు Sweet Toddy Rulesలో తీసుకురావాలని తమద్వారా మనవిచేసుకుంటున్నాను. ఇప్పుడు ఉన్నటువంటి బెల్లపు సొసైటీలు, నీరాసొసైటీలు ఏమీ ఉపయోగపడనిరీతిగా ఉన్నాయి. ఈసొసైటీలద్వారా ప్రభుత్వం అప్పులు యివ్వకపోయినట్లయితే అవి గీతవృత్తికి ఎంతమాత్రం ఉపయోగపడవు. కాబట్టి సొసైటీలద్వారా గీతకార్మికులకు అప్పులుయిచ్చేపద్ధతి అవలంబించాలని కోరుతున్నాను. Ex-tappers యొక్క సంక్షేమానికి చదువు సదుపాయం చేయకపోవడం చాలా విచారకరము. మామూలుగా backward classesతో పాటు వీరికికూడ చదువు చెప్పిస్తున్నాము గదా అనవచ్చు. వీరి వృత్తి మనం చేతులారా తీసివేశాము. ప్రభుత్వంయొక్క చర్యవల్లనే వారు చేస్తున్న వృత్తులు పోయినాయి. కాబట్టి వారికి ప్రత్యేకంగా నిర్బంధ ఉచిత విద్య నేర్పించాలి. వారికి scholar-ships యిచ్చి హాస్టల్సులో seat యిచ్చి పుస్తక సదుపాయాలు అన్నీచేసి కనీసం వారికి School final వరకైనా విద్య నేర్పించే బాధ్యత తీసుకోవాలని నాకోరిక. తెలంగాణా areaకు సంబంధించి ప్రభుత్వాన్ని రెండువిషయాలు అడుగుతున్నాను. Hostels పెట్టకుండా అయిదారువందల సొసైటీలకే మామ్లూ యివ్వవలసిన అవసరం ఉన్నది. ఇంతమటుకు వారికెక్కడ ప్రకారం 1,012 సొసైటీలకు యిచ్చారు. ఈ సంవత్సరం 300 మాత్రమే యిస్తున్నారు. మేము ఏదో కళ్ళనీళ్ళు తుడవడానికి అన్నాముగాని ఆచరణలో పెట్టము అంటూరా సరే. లేదా పెట్టదలచుకుంటే, 5 సంవత్సరాలుగా వున్నది, యిప్పటికైనా కొద్దిగా వ్యాపారంచేసే వారందరికి వెంటనే మామ్లూ యిచ్చేఏర్పాట్లు ఉన్నాయా? లేక మాకళ్ళనీళ్ళు తుడవడంకోసం వ్యవహరిస్తున్నారా? అది నిర్ధారణచేయడం ఒకటి. రెండవది బకాయిల విషయంలో ధనికులు, లక్షాధికారులు ఎగగొడుతున్నారు అంటే రాజకీయ కారణాల వల్ల ప్రభుత్వం వసూలు చేయడంలేదని అనుకుంటున్నారు. దానికి ఎన్నో ఆటంకాలు ఉన్నాయని అనుకుంటున్నారు. ప్రతి సమావేశంలో యిది వస్తూనే ఉన్నది. బకాయిదారుల list పైట పెట్టండి. అనధికారులయొక్క సహకారం తీసుకొని ఎవరు యిచ్చుకోగలరు, ఎవరు యిచ్చుకోలేరు అనేది నిర్ధారణ చేయకుండా రాజకీయకారణంకోసం

పెద్దపెద్ద లక్షాధికారులు ఎగవేసిన బకాయిలను సమర్థిస్తున్నారు. గట్టిగా వసూలు చేయడంలేదు అనే నిందను శాశ్వతంగా ప్రభుత్వం మోయనక్కరలేకుండా Houseను confidence లోకి తీసుకొని దానిని finalise చేయమని కోరుతున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) : అధ్యక్షా, సాంఘిక సంక్షేమ మద్య పాన నిషేధపద్దులు ప్రవేశపెట్టబడ్డాయి. దీనిమీద సుదీర్ఘమైన చర్చ జరిగే సందర్భంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఈ రెండు పద్దులు సంఘసంస్కర్తగా రాజకీయంగా ఆలోచించేవారికి చాల ప్రముఖమైన పద్దులు అని చెప్పకతప్పదు. స్వతంత్రభారతంలో రెండే రెండు ఆశయాలు ఉన్నాయి. (1) ఆర్థిక స్వాతంత్ర్యం సిద్ధింపచేసుకోవడం, (2) సాంఘిక న్యాయం సిద్ధింపచేసుకోవడం. ఈ రెండూ, పదేపదే ఎన్నిమాటలలో చెప్పుకున్నా రామరాజ్యం అనిపించుకున్నా, నవసమాజ నిర్మాణం అని చెప్పుకున్నా, శ్రేయోరాజ్యం అని పిలుచుకున్నా, ధ్వనింపచేస్తున్నాయి. వీటిని చేరుకోడానికి ఈ రెండు పద్దులయొక్క ప్రాముఖ్యత ఇంతఅని చెప్పలేము. వీటిని గురించి ప్రభుత్వంవారు చేసిన కృషి గణనీయమైనదని వారిని అభినందించక తప్పదని మనవి చేస్తున్నాను. హరిజనుల విషయం ఒకటి, రెండుమాటలలో చెబుతున్నాను. గుడికి బడికి వెలియై అంటరానివారుగా చూడబడి కూటికిగుడ్డకు సోచుకోనటువంటి నికృష్టమైన దరిద్రజాతిలో, సమాజంలో మానవులుగా పరిగణింపబడనటువంటి స్థితిలో ఉన్నవారిని గురించి రాజకీయవేత్తలచేత, సంఘసంస్కర్తలచేత శాసనకర్తలచేత ఎంతో శ్లాఘనీయమైన కృషి జరుగుతూ వచ్చిందనే సంగతి మనం మరచిపోలేము. ఈ రోజున హరిజన సమాజంలో గొప్ప చైతన్యం వచ్చింది. నికృష్టమై అంధకార బంధురమైన జీవితంలో ఉన్నవారికి ఆశాజనకంగా భవిష్యత్తు ఉన్నదనే నమ్మకం కలగడానికి వీలుగా మన ప్రభుత్వం అన్నిరంగాలలో కృషిచేస్తూ వచ్చినదనే సంగతి మనవి చేస్తున్నాను. విద్యారంగంలో హరిజనులగురించి చెప్పాలంటే—చదువు మొదలు పెట్టినదగ్గరనుంచి కళాశాల విద్య పూర్తిచేసేవరకు లేదా వేలకువేలు ఖరీదైన వృత్తి విద్య చదివేటప్పుడుకూడ, ఒక్క దమ్మిడి ఖర్చులేకుండా హరిజన విద్యగురించి ప్రభుత్వంవారు డబ్బు వెచ్చిస్తున్నారనే సంగతి మనం మరచిపోకూడదు.

ఓనమాలు చదివే రోజులనుండి స్కూలుఫైనలువరకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్‌నుండి సహాయం పొందుతున్నారు. ఒకరోజున అత్యుత్సాహంకూడ తెలియనివారు ఈరోజున కళాశాల విద్యనుకూడ పొందగలుగుతున్నారు. పెద్ద పెద్ద ఇంజనీర్లు, డాక్టర్లు మొదలైన టెక్నికల్ విద్యనుకూడ చక్కగా పొందగలుగు

తున్నారు. పెద్దపెద్ద చదువులు చదివి ప్రభుత్వ అధికారులుగా ఎంతోమంది ఉంటూ తమకు, తమ దేశానికి పేరు ప్రఖ్యాతులార్జించుతున్నారు. మసిబొగ్గునుండి మాణిక్యం వచ్చినట్లుగా వీరిని చూచి ఎంతోగర్వపడే పరిస్థితి ఈనాడున్నది. మాకుకూడ అవకాశములు ఇచ్చినట్లయితే మేముకూడ ఉపయోగించుకొనగలమని హరిజనులు ఎంతోమంది పెద్దపెద్ద స్థానములలోఉంటూ నిరూపించుచున్నారు. ఆ విషయం తమకందరికీ కూడ తెలుసు. ప్రభుత్వస్థాయిలో ఉద్యోగులుగాఉంటూ అనేకమంది తమతమ బాధ్యతలను చక్కగా నెరవేరుస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వమునొక్క కృషి ప్రశంసాపాత్రముగానున్నదని మరియొకసారి చెప్పుచున్నాను. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్సుగాను, పోలీసు ఆఫీసర్సుగానుకూడ పెక్కుమంది ఉన్నారు. కేంద్రప్రభుత్వములో కూడ పెక్కుమంది పనిచేయుచున్నారు. ప్రైవేటురంగంలో కూడ పెద్దపెద్ద ఇంజనీయర్లుగా, ఇతర టెక్నికల్ పోస్టులందుకూడ అనేకమంది ఉన్నారు. ఇందుకు మనం ఎంతో సంతోషించాలి. శరీరంలో ఒకచోట ఒక కురుపు లేస్తే మనసంతా బాధపడినట్లు, సంఘములో వెనుకబడి కొందరు బాధపడుతుంటే వారి అభివృద్ధికొరకు ప్రభుత్వము ఆవిధముగా కృషిచేయుచున్నది. పల్లెటూళ్ళలో ఉండే పది, పదిహేను ఎకరాలుగల ఒకరైతు తన కుమారుని యం. బి. బి. యస్. చదివించుకోలేడు. కాని, సాధారణ హరిజనుడ్ము తన కుమారుని ఈనాడు చదివించుకునే అవకాశమున్నది. అందువలననే ఎంతోమంది హరిజనులుకూడ డాక్టర్సుగాను, ఇంజనీర్లుగాను రాగలుగుతున్నారు. ఇది ప్రభుత్వమువారు చేసిన గొప్ప సేవలలో ఒకటియని చెబుతున్నాను. 1939 వరకు హరిజనులకు చదువుకొనడానికి స్కాలర్ షిప్పులులేవు. లా చదువుకొనవలయుననుకుంటే నాకు స్కాలర్‌షిప్పు దొరకలేదు. ఈరోజున ఒక్క న్యాయశాస్త్రమే గాదు, అన్ని వృత్తివిద్యలలోను స్కాలర్‌షిప్పులు ఇస్తున్నారు. ఈ విషయములోగూడ ప్రభుత్వమును అభినందించకుండా ఉండలేము. ఈరోజున హరిజనులకు సంబంధించి భోజన, వసతి సదుపాయముల నిమిత్తం 700 హాస్టల్సు వైచిల్లర ఉన్నాయి. వెలకు పదిహేను రూపాయిలచొప్పున సబ్సిడీ ఇస్తున్నారు. హరిజనులలో కూడ ఆత్మభక్తి ఆత్మగౌరవం, సంస్కారం కలిగించుటకు ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసాపాత్రమైనది. ఈసమయములో హాస్టల్సులో ఇస్తున్న పదిహేను రూపాయిలు సరిపోతాయా, చాలవా అనే విషయమును కూడ తీసుకువస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలోవుంచుకొని ఆలోచించినప్పుడు ఈ పదిహేను రూపాయిలు చాలవని, దానిని ఇరవైరూపాయిల వరకైనా పెంచితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం ఆలోచించి, తప్పక ఆవిధంగా పెంచడానికి ప్రయత్నిస్తుందని ఆశిస్తున్నాను.

ఈ సమయములో మరియొక విషయమును కూడ గుర్తించవలసియున్నది. ఏదో, కొద్దిమంది విద్యను పొంది, ఉద్యోగములు చేయుచున్నంత మాత్రమున అంతా చదువు కుంటున్నారని, అందరూ ఉద్యోగములలో ఉన్నారని, తద్వారా అంతా అభివృద్ధి చెందినారని అనుకొనడానికి వీలులేదు నిన్న ఒకరు చెప్పినట్లుగా, నూటికి ఎనభైమంది హరిజనులు వెనకబడియుండడానికి కారణం, వారికి సరియైన వృత్తి లేకపోవడమే. ఇంకా అనేకవేలమంది వ్యవసాయకూలీలుగా ఉన్నారు. భూమిపై ఇక్కడ వున్నంత వత్తిడి మరెక్కడాలేదు. దీనికి మనమేమి చేయాలి; అమెరికాలో నూటికి పన్నెండు మంది మాత్రమే వ్యవసాయంపై ఆధారపడివున్నారు కాని మనదేశంలో చూడండి మూడువందలనుండి తొమ్మిదివందలవరకు ఇక్కడవున్నారు. దీనికి మార్గం ఏమిటి ? పారిశ్రామికరంగములోకి ఎక్కువమందిని తరలించినట్లయితే ఈ సమస్యను పరిష్కరించవచ్చునని నిన్న ఒకరు సూచించారు. మామూలుగా ఆలోచిస్తే అది బాగుగానే కనబడుతుంది; రెండు మూడు రోజులక్రిందట అమెరికా ప్రెసిడెంటు కెన్నెడీ చేసిన ప్రసంగాన్ని చూడండి. అమెరికాను గూర్చి మాట్లాడుతూ ఆయన ఇక్కడి ప్రప్రథమ సమస్య నిరుద్యోగ సమస్య అని చెప్పారు. నూటికి పన్నెండుమంది మాత్రమే భూమిపై ఆధారపడివున్నవారికే నిరుద్యోగసమస్య ప్రథమ సమస్యగావుంటే, ఇంక మూడువందలనుండి తొమ్మిదివందలవరకు ఉన్న ఇక్కడ మనమేమనుకోవాలి ? ఈ సమయములో కాపిటల్ ఇన్ టెన్సివ్ స్కీముల ద్వారా ఇండస్ట్రియలైజ్ చేయవలయుననేగాక, కుటీరపరిశ్రమలవంటి వాటిగూర్చి ఆలోచించవలసియున్నది. అందుకనే సాంఘికసంక్షేమశాఖలో ఇప్పుడిప్పుడు కుటీరపరిశ్రమలకు ప్రాముఖ్యం ఇవ్వవలయునని ఆలోచిస్తున్నారు. అటవిజాతులవారి శ్రేయస్సుగూర్చి కూడ మనవారు తగుకృషి చేశారు. వారికి విద్య, విజ్ఞానము గరపి, అనాగరికదశనుండి నాగరికదశకు మార్చడానికి అనేక పథకాలు వేస్తున్నారు మన్యప్రాంతములనుండి వారు తెచ్చు అటవీ సంపదను స్వల్పధరకు కాజేసి మధ్య దళారీలనుండి వారిని రక్షించుటకు పరపతి సహకార సంఘములవంటి సదుపాయములు ఏర్పాటుచేయుచున్నారు. అయితే ఇవి సక్రమంగా పనిచేయుచున్నవా అంటే కొన్ని చోట్ల హెచ్చుతగ్గులు జరుగుతున్నమాట నిజమే. ఒక రిద్దరు సభ్యులు ఈ విషయాన్ని గూర్చి చెప్పారు. వాటిని సర్దుబాటు చేయాలి. సక్రమంగా వారి శ్రేయస్సుకొరకు పనిచేసేట్లు చూడాలని మనవి చేస్తున్నాను. తద్వారా వారు సంఘములవద్దకు రాకుండా ఇతరచోట్లకు పారిపోయి అమ్ముకొనకుండా చూడవలసినదిగా కూడ కోరుతున్నాను.

ఇక మందులవిషయం. అటవీప్రాంతములో 'యాస్' అనే జబ్బు విపరీతముగా ప్రబలుతున్నది. చిన్నచిన్న గడ్డల రూపములో ఇది వస్తూవుంటుంది. ప్రభుత్వంవారు

మొబైల్ వాన్స్‌ద్వారా ఇంజక్షన్స్ మొదలైనవి ఇస్తున్నారు. అలాగే ఇతర అంటు వ్యాధులనుండికూడ చెంచులు మొదలైన అటవిజాతులవారిని రక్షించడానికి ప్రభుత్వం ప్రశంసార్హమైన కృషి చేయుచున్నది. ఈ పద్దును నేను బలపరుస్తూ, ప్రభుత్వమును మరియొకసారి అభినందిస్తూ ఇంతటితో శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. పున్నయ్య (పొందూరు):- అధ్యక్ష మహాశయా, మంత్రిగారు ప్రతిపాదించిన పద్దులను బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలను ఈ సందర్భములో ప్రస్తావిస్తాను. మాకు యిచ్చిన సమాచారములో ప్రతి ఒక్క అక్షరంకూడ యదార్థమే నని హరిజన సభ్యులమందరంకూడ అంగీకరిస్తున్నాం. అయితే, మేము ఏవైనా విషయాలు చెప్పినప్పుడు వాటిగూర్చి విపరీతమైన అర్థాలు తీయడం మాత్రం అంతమంచిది కాదని ప్రప్రథమంగా మనవిచేస్తున్నాను. ఏవైనా జరగలేదు, అని అంశే యిప్పటి వరకూ ప్రభుత్వం ఏమీ చేయలేదని అర్థంకాదు. ప్రభుత్వముచేసిన ప్రతిదానిని మేము బలపరుస్తూనే వున్నాము. ఏవైనా సూచనలను మేము చేసినప్పుడు యింతవరకు సంతృప్తికరముగానే చేసినారు, యికముందు వీటిని కూడ చేయవలయునని చెప్పడం తప్ప, యింతవరకు ఏమీ చేయలేదని కాదు. వాటిని ఆవిధంగానే తీసుకోవలయును తప్ప వేరొక దృష్టితో తీసుకొనడం మంచిదికాదని మనవిజేస్తున్నాను. హరిజన సమస్యల వల్ల ఈవిధమైన మిస్-అండర్ స్టాండింగ్ వున్నదని నా అభిప్రాయం. కనుక, ఆ విధంగా అర్థం చేసుకొనడం నిర్మాణాత్మకమైన ధోరణి కాదనిమాత్రం చెబుతున్నాను. దీనికి ఒక విధమైన రాజకీయ ప్రాధాన్యత వుందని గమనించి, మిత్రులంతా కలిసి ఈ సమస్యాపరిష్కారానికి ఆలోచించవలయునని నా అభిప్రాయం. పూనా పాక్ట్ ఎందుకు ఏర్పడింది; కాన్‌స్టిట్యూషన్‌లో గ్యారంటీలను ఎందుకు ఏర్పాటు చేశారు; వీటిని సక్రమంగా అమలు జరుపుటకు మనం చేయవలసినది విధులు ఏమిటి అనే ధోరణిలో ఆలోచించవలయునని మనవిజేస్తున్నాను.

మేము పీరి ఉద్యోగం గురించి మాట్లాడితే చదువు సంధ్యలు లేకుండా ఉద్యోగం కావాలని కోరుతున్నారనే దురభిప్రాయం ఒకటి ఏర్పడింది. ఉద్యోగాలలో రిజర్వేషను కావాలంటున్నాము. చదువు సంధ్యలు లేనివారికి అడ్మినిస్ట్రేషను యిచ్చేస్తే అంతా నాశనమైపోతుందనే అభిప్రాయం వున్నది. అర్హతలు లేకుండా ఉద్యోగాలు కావాలని ఎవరైనా కోరుతున్నారా? పరీక్షలలో హరిజనులకు మార్కులు తక్కువ వచ్చినా పాస్ చేయాలని ఏ హరిజన సభ్యుడైనా కోరుతున్నాడా? గజిటెడ్ ఆఫీసరు పోస్టులున్నాయి. అందులో రిజర్వేషను కావాలంటున్నాము. మేము కోరేది-ఆప్టరాల్, ఈక్వల్ అపరార్చునిటీ యివ్వండి అని. మెరిట్ అనేది దృష్టిలో లేకుండా ఉద్యోగం

యివ్వాలని కాదు. ఈ ఇంటర్ ప్రెటేషను ఎందుకు తీస్తున్నారో తెలియడం లేదు. అప్పాయింట్ మెంట్సులో రిజర్వేషను, కాన్ స్టిట్యూషనల్ గ్యారంటీలే మేము కావాలని అడుగుతున్నాము. దురదృష్టవశాత్తుగాని, అదృష్టవశాత్తుగాని, సంజీవయ్యగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రమోషనులకుకూడ ఈ రిజర్వేషను సిద్ధాంతం అప్లయి చేస్తే మంచిదని—కాబినెట్ నిర్ణయం చేసిందో లేదో తెలియదు కాని—ఒక జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. దానిపైన బ్రహ్మాండమైన దుమారం లేచిపోయింది. అయితే దాని నెందుకు స్క్రాప్ చేయకూడదు? ఎందుకు ఆ జి. ఓ. వుండడం? ఇంతమంది ప్రజలకు వ్యతిరేకం అయితే ఆ జి. ఓ. అసలు వుండనక్కరలేదు. స్క్రాప్ చేసేస్తే తర్జనభర్జనలు లేకుండా పోతుంది. ధైర్యం, సాహసంతోకూడిన ఆ కార్యం ఎందుకు చేయకూడదు? దేశం మొత్తంమీద బ్రహ్మాండమైన అలజడి ఎందుకు కలిగించాలి? ప్రభుత్వానికి అధికారం లేదా? అది సక్రమంగా వుంటేనే వుంచండి. అక్రమంగా వున్నదని ప్రభుత్వం భావించినప్పుడు అధికారం వున్నది కాబట్టి తీసేయవచ్చుకదా, తీసేయడానికి శక్తిలేదా? ఈ విషయంలో బాగా ఆలోచించి చేయాలని ప్రభుత్వాన్ని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

హాస్టల్స్ విషయం వుంది. హరిజనులు హాస్టల్సు పెట్టితే ఒబొక ఓబిజెన్ అయిపోతోంది అంటున్నారు. ఇతరులనే పెట్టుకోమనండి? అప్పుడేమవుతుందో చూద్దాం. ఇతరులెవ్వరు పెట్టినా కరప్షను లేదట, హరిజనులు పెట్టితే కరప్షనట. ఇది ఒక విపరీతమైన ఆందోళనకు కారణమవుతున్నది. రాజకీయంగా యిటువంటి ఆరోపణలు చేస్తుండడం సరైనదికాదని మనవిచేస్తున్నాను. కరప్షనువుంటే ప్రభుత్వ డిపార్టుమెంటు ఏమి చేస్తున్నది? ఇంతమంది సభ్యులు చెబుతున్నప్పుడు కఠినమైన యాక్షను ఎందుకు తీసుకోకూడదు? జిల్లా వెల్ ఫేర్ ఆఫీసర్సు, కలెక్టరు ఏమి చేస్తున్నారు? వారు రికమెండ్ చేస్తేనేకదా ప్రభుత్వం గ్రాంటులిస్తుంది. బాడ్లీ మేనేజ్డ్ హాస్టల్స్‌కు మేమెవ్వరము సపోర్టు చేయడంలేదే. వాటిని వుండాలని యేము ఎప్పుడైనా కోరామా? ఈ విషయాలన్నీ ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలి. ఒక సాంఘిక కార్యకర్త హాస్టలు పెట్టుకొంటున్నాడు. దానిమీద బాధాకరమైన పరిస్థితితో చూడడం సరైన ధోరణికాదు. సంఘంలో వ్యాయంకోసం కృషి చేయాలన్నప్పుడు అది జరుగుతున్నదా, లేదా అనేది కూడా ఆలోచించాలి. చాల ప్రభుత్వ హాస్టల్సు గురించికూడ నాకు తెలుసు. వాటిలో కరప్షను లేదంటారా? ప్రభుత్వం బాధ్యత తీసుకుంటే నేను వెంటనే రుజువుకూడ చేయగలను. కంప్లయింటు లేదని వారు కరప్షనులేదని చెప్పుకుంటున్నారు. ఫస్ట్ క్వాలిటీ బియ్యం బస్తా 60 రూపాయల ఖరీదుపెట్టి యివ్వాలని ప్రభుత్వం తాఖీదు. ప్రభుత్వంచే

నియమింపబడిన వార్డెను, లోయర్ డివిజన్ గుమాస్తా 55 రూపాయలకు సెకండ్ క్వాలిటీ లేక థర్డ్ క్వాలిటీ రైసు కొంటారు. లెక్కలలో మాత్రం ఫస్ట్ క్వాలిటీ వుంటుంది సరుగుడు కట్టెలు-ఫ్యూయల్‌కు యివ్వాలనిఉంది. ఆ క్లార్క్ ఏవో కొంటాడు. ఖర్చు పెట్టినదాంట్లో - ఆ డబ్బులో డిఫరెన్సు ఏమవుతుంది? ఆ గుమాస్తా, వెల్ఫేర్ ఆఫీసరుకూడ ప్రతినెలా పంచుకుంటున్నారు. ఇది ఒక విపరీతమైన పరిస్థితులకు దారి తీస్తోంది. కాబట్టి మా జిల్లాలో సరైన పద్ధతిలో నడిచేటట్లు ప్రభుత్వ హాస్టల్సు పెట్టాలని చెబుతున్నాను. కరప్షను నిరోధించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేయాలి. ఒక వెల్ఫేర్ ఆఫీసరును ఒకేచోట పది, ఇరవై ఏండ్లు అట్టేపెట్టటం ఎందుకు? వారిని 5 సంవత్సరాలకంటె ఎక్కువకాలం ఎందుకు వుంచాలి? వారు యింకొక డిపార్టుమెంటుకు పనికిరారా? ఎల్లప్పుడు అక్కడే వుండాలా? అతనికి ప్రతినెలా ఎన్నిబస్తాల బియ్యం వస్తాయో-ప్రభుత్వం ఎంక్వయిరీ చేయడానికి పూనుకుంటుందా? ఇది కరప్షనుకాదా? ఇది ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారం-200 రూపాయల బిల్డింగు బాగా కనబడుతోంది. సైనుబోర్డులు మంచివి పెట్టుతున్నారు. కంప్లయింట్స్‌లేవు. ఇవన్నీకూడ బైటకు లెక్కలలో కనుపించవు కాని ఆ డిఫరెన్సు ఎక్కడకు పోతుంది? ఎంక్వయిరీ చేయడానికి పూనుకుంటారా? అన్‌టచ్‌బిలిటీ వుంది. అన్‌టచ్‌బిలిటీ ఆక్టు సరిగా అమలు చేయబడుతున్నదీ లేనిదీ చూడవద్దా? రిపోర్టులు ఎవరిస్తారు? కాన్‌స్టిట్యూషనల్ గ్యారంటీలు వచ్చాయికదా. ఎడ్యుకేషను విషయంలో బ్రహ్మాండంగా కృషిచేస్తున్నారు. ఇందుకు సంతోషపడుతున్నాను. మా సభ్యులమందరమూ వినయపూర్వకంగా కృతజ్ఞత తెలియ జేస్తున్నాము. మేము చాల గర్విస్తున్నాము. ప్రభుత్వాన్ని ఎన్నివిధాల పొగడాలంటే అన్నివిధాలకూడ పొగడతాము. అన్‌టచ్‌బిలిటీ లేదంటారా? మనూమా బీగం గారు మంత్రిగా వున్నప్పుడు పశ్చిమ గోదావరిజిల్లా మున్నగు రెండు మూడు జిల్లాలలో అస్పృశ్యత పోయిందని ఒక స్టేటుమెంటు ప్లేస్ చేయడం జరిగింది. సబ్సిక్వెంట్ యియర్స్‌లో అటువంటి పొరపాట్లేమీ జరగలేదు. అస్పృశ్యత లేకపోతే యీరిప్రజెంటేషను తీసేయవచ్చుకదా. గ్రామాలలోకూడ అస్పృశ్యత సంపూర్ణంగా నిర్మూలన అయిపోయిందనే భావం వున్నప్పుడు మేముకూడ ముందుకువచ్చి రిప్రజెంటేషను తీసేయాలని చెబుతాము. ఏ గ్రామంలోనైనా ఒక్క కేసు ఫైలుచేశారా? దీనికి బాధ్యత ఎవరిది? హరిజన సభ్యులదా? మేము చెప్పినా ప్రయోజనం కంప్లయింట్స్‌కు విలువ ఏమిటి? కాగ్నిజబుల్ ఆఫెన్స్ అంటే పోలీసు డిపార్టుమెంటు వెంటనే యాక్షను తీసుకోవాలి. అన్‌టచ్‌బిలిటీ ప్రతిగ్రామంలోకూడ వుంది. లేకపోతే హరిజనులకు ప్రత్యేకంగా బావులెందుకు నిర్మించారు? అస్పృశ్యత లేకపోతే ప్రత్యేకంగా బావులు ఎందుకు వుండాలి? గ్రామంలో వేరే బావులు లేవా? సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పాటు చేస్తున్న

బావుల సంగతి ఏమిటి? హరిజనులకోసం హరిజనవాడలు నిర్మిస్తున్నారు. జనాభా ప్రాతిపదికపైన మన రాష్ట్రానికి కేటాయింపులు జరగాలని శ్రీ విశ్వనాథంగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెబుతారు. అందులో హరిజన పాపులేషన్ సంగతి ఏమి చేస్తున్నారు? మన రాష్ట్రంలో వీరికి పాపులేషను బేసిస్ మీద అలాట్‌మెంట్స్ జరగకూడదా? ఈనాడేకాదు, ప్లానులు పూర్తిఅయిపోయినప్పటికీకూడ హరిజన సమస్య యథాతథంగానే వుంటుంది. అప్పుడైనా ఒక ప్లాను వేసుకోవాలికదా, మరొక 5 సంవత్సరాలుగాని 20 సంవత్సరాలుగాని గడచినా, రిప్రజెంటేషను తీసేసినా, ఈ ప్రజలున్నంతవరకు వీరి అభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం వున్నదికదా. దానికి ప్రాతిపదికలు యిప్పుడే ఎందుకు వేసుకోకూడదు? ఒక క్రమమైన పద్ధతి ఎందుకు ఆలోచించకూడదు? ట్రయిబల్ వెల్‌ఫేర్ గురించి కొంతవరకు కృషి జరుగుతోంది. విస్తృతమైన కృషిచేస్తున్నారు. రోడ్లు వేస్తున్నారు, ఉద్యోగాలున్నాయి. ఆర్థిక పరిస్థితులు చక్కబడడానికి చేస్తున్నారు. డబ్బు యిస్తున్నారు. ఇంకా ఎక్కువ యివ్వాలని కోరుతున్నాము. అటువంటి పథకం వీరికికూడ ఎందుకు వేయకూడదు? హాస్టల్సు పెట్టినంత మాత్రాన, ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ యిచ్చినంతమాత్రాన సరిపోయిందా?

ఒక ప్రణాళికను ఎందుకు సృష్టించకూడదు? ఇటువంటి కేటాయింపులకోసమై కేంద్రప్రభుత్వంతో ఎందుకు మాట్లాడకూడదు? మనకు చేతకాకపోతే కేంద్రప్రభుత్వానికి ఇచ్చివేయవచ్చును; కేంద్రప్రభుత్వం తీసుకోవచ్చునుకదా. అపుడు ఏ అలజడి ఉండదు. ఎన్నో కోట్లు ఖర్చుచేయడానికి కేంద్రప్రభుత్వానికి శక్తికూడాఉంటుంది. Housing scheme central sponsored scheme. కేంద్రప్రభుత్వం ఏమీఇవ్వలేదు కాబట్టితీసివేశామని అన్నారు. రాష్ట్రప్రభుత్వానికి బాధ్యతలేదా? House sites acquisition విషయంలోనేకాక గృహనిర్మాణంలోకూడా ప్రతిపట్టణంలోను సహకార సంఘాలుపెట్టి construct చేస్తున్నపుడు దానికి కావలసిన డబ్బు ఎందుకుకేటాయించకూడదు? కేంద్రప్రభుత్వంవారు స్కీము రద్దు చేశారు కాబట్టి చమ్కిడీ ఇవ్వడం లేదు కాబట్టి రాష్ట్రప్రభుత్వం తీసివేసినది అన్నారు. Is it an excuse, Sir. ఆలోచించవలసిఉన్నది. ప్రతిగ్రామంలోను బావి ఏర్పాటు కావాలి, రెండువేల రూపాయిలు మాత్రమే బావికై ఇస్తున్నారు. మా జిల్లా మొత్తానికి 40 వేల రూపాయిలు ఇచ్చారు. అంటే 20 నూతులు వస్తాయన్నమాట. సంవత్సరానికి 20 నూతులు చొప్పున జిల్లాకువస్తే, ఈ కార్యక్రమం ఎప్పటికి పూర్తి అవుతుంది? ఒక్కొక్క తాలూకాలో సంవత్సరానికి పది నూతుల చొప్పున ప్రణాళిక ఉంటే ఎప్పటికి యీ బావుల కార్యక్రమం పూర్తిఅవుతుంది. బావులు కట్టమని చెబుతున్నాకాని ప్లాట్ ఫారాలు కట్టడంలేదు, సమితులకు జిల్లాపరిషత్తులకు అప్పగించాము అంటున్నారు. సమితులు

ఏమి చేస్తున్నాయి ? ఎప్పుడైనా హరిజనుల కార్యక్రమంక్రింద ఒక సుయ్యి అయినా కట్టించారా ? Statistics call for చేయండి. Welfare department వాళ్ళే call for చేయాలి. సమితులలో హరిజనులకు జరుగుతున్న కృషి తెప్పించండి. ఒక broad G.O. issue చేశారు. 15% వరకు హరిజనుల అభివృద్ధికొరకు ఖర్చు చేయాలని G.O. issue చేశారు. అమలు చేస్తున్నారా ? కనీసం నూతులకోసమైనా చేయండి. ఎందుకు ఆలోచన చేయరు ? అంతా వారికేనా అంటున్నారు. అదృష్టవశాత్తు గాంధీ మహాత్ముడు బ్రహ్మాండమైన సేవచేశారు; ప్రకాశంగారివంటి జాతీయనాయకుల కృషి చేశారు, సంజీవరెడ్డిగారికి తెలుసు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ సమస్య సందర్భంలో కులతత్వ సమస్యగా ఆలోచిస్తే ఎట్లా ? సాంఘికన్యాయం కోసం కృషి చేయాలి. అందుకు ఏమిచేయాలో ఆలోచించండి, పెద్దలున్నారు. మనం జాతీయ ఉద్యమంలో పాల్గొన్నవారముకదా ! అటువంటివారున్న ఫలు ఇటువంటి భావాలు రావు. దురదృష్టవశాత్తు అటువంటివారు లేకపోవడమే ఈ రాష్ట్రానికి ఈ సమస్యకు వచ్చిన దరిద్రం, దీనావస్థ అనిచెప్పుకోవాలి. ఇంతమంది శాసనసభ్యులము ఉన్నప్పుడు represent చేయవద్దా ! అప్పారావుగారివంటి మంచివారు ఈ శాఖకు మంత్రిగా రావడం సంతోషం. అసలు సమస్య అనేదేలేదా ! సదాలక్ష్మిగారు అప్పుడప్పుడు ఉపన్యాసాలు చేస్తుంటే రాష్ట్రంలో బాధపడుతున్నారు. ఏమిచేస్తున్నారని మావంటి శాసనసభ్యులనుకూడ అడుగుతున్నారు. ఏమిచేస్తున్నారు మీరందరు అంటే ఊరుకున్నాము, బాధపడుతున్నాము. పెద్దలందరు గమనించుకోవాలని మా సహృదయ పూర్వకమైన ప్రార్థన. ఆమెను బాధపెట్టవద్దని మా రాష్ట్రంలోని ప్రజలందరికి శాసన సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. తుమించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం : అధ్యక్షా, ఇందులో మొదట Excise, తరువాత Social Welfare, తరువాత Scheduled Tribes చాలా ముఖ్యమైన మూడు డిమాండులను ఒకే చర్చలో కలిపారు. విపులంగా మాట్లాడడానికి కష్టంఅవుతుంది. చాలామంది చాలా విషయాలు చెప్పారు. కాబట్టి వదలిపెట్టి నాకు తోచినవి డిమాండులోని విషయాలనుగురించి మనవిచేస్తాను. ప్రొహిబిషన్ విషయమై నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. దానిని రద్దుచేయాలనే విషయంలో అన్నిపార్టీలవారు ఏకంగానే ఉన్నారు. ఒకరోజు మాట ఇస్తారు; ఒకరోజు మాపుస్తారు. ఇది పద్ధతి అయిపోయింది. దానివిషయమై నేను ప్రత్యేకంగా వివరించనక్కరలేదు. ఆరోజున కొంతమంది—116 మంది సభ్యులు సంతకం పెడితే తీసివేస్తామన్నారు. తరువాతమాట మార్చుకోవలసివచ్చింది. మార్చుకున్నారు. మాట మార్చుకునేందుకు హక్కు ఉన్నది

కాబట్టి వారిని ఏమీ అనదలచుకోలేదు. కాని ఒకటి గ్రహించాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం follow అయే పాలసీకి ఒకపద్ధతి ఉందా లేదాఅని. ప్రొహిబిషన్ పాలసీయే అయితే ఇందరం ఒప్పుకుంటాము. ఇది ప్రొహిబిషన్ పాలసీకాదు. ఢిల్లీలో ఒక ప్రొహిబిషన్; బెంగాలులో ఒకప్రొహిబిషన్; తెలంగాణాలో మరొకరకం ప్రొహిబిషన్ ఉంది. ఆంధ్ర ఏరియాలో మరొకపద్ధతి ఉన్నది; ఏదో ఒక నికరమైన పద్ధతిని ప్రభుత్వంవారు అనుసరిస్తారని మేమందరమూ చాలాకాలంగా ఆశిస్తున్నాము. ఈ ప్రొహిబిషన్‌వల్ల corruption దేశంలో బాగా పెచ్చుపెరుగుపోయింది; intensive corruption కు ఇది breeding ground అయిపోయింది. కాబట్టి లక్షలకొలది ప్రజలను చాలామంది ఉద్యోగులను, యావన్మందిని తప్పుమార్గంలో తీసుపవెళ్ళే పాలసీ అయిపోయింది ఈ పాలసీని కొంతకాలం హృదయపూర్వకంగా అమలుచేయడానికి యత్నం చేశాము, కాని చేసిన యత్నాలు జయప్రదంకాలేదు. కాబట్టి మార్చుకుంటే బాగుంటుందని ప్రతిపక్షంవారము చాలారోజులుగా చెబుతున్నాము. 1952 లో composite state లో మనవిచేసుకున్నాము. అప్పటికే fail అయిపోయింది. మంత్రివర్గానికి బాగా తెలుసును. అయినా మార్చుకోలేదు కాబట్టే బడ్జెటు డిస్కషన్ అనేది చాలా తప్పువాతావరణంలో నడుస్తోంది. False atmosphere లో మనం చేసుకుంటున్నాము. ఇదివరకు గూఢ్యంగా ఉండేది. కాని మొన్నసే ప్రభుత్వ పార్టీ సభ్యులు 116 మందో 120 మందో సంతకంపెట్టి తీసివేయవలసిందని అన్నారు. అయినా ఈరోజున మరల దానిని ఉంచాలని డిమాండు పెట్టి ప్రొహిబిషన్‌ను మేము తీసివేయము అనిఅంటే ఈ చర్చ అంతా ఎంత తప్పువాతావరణంలో జరుగుతోందో తెలుస్తుంది. 'సత్యమేవజయతి' అని స్లోగన్‌ను ధర్మశాస్త్రాన్ని పెట్టుకొని 'అసత్యమేవవర్తతే' అనే పద్ధతిలో ప్రభుత్వంఅయితే దానివల్ల మిగిలినశాఖలన్నింటికి ప్రభుత్వ పద్ధతులన్నింటికి ఒక తప్పు అయిన శీలం కలుగుతూంటూంది. ఇది కేవలం త్రాగుడుతోనే పోవడంలేదు. సంఘాన్ని అంతను effect చేస్తోంది. ఒకమాటచెప్పి రెండవది ఇక్కడ చేస్తున్నాము. మరొకమారు ఈ ప్రభుత్వంవారు ధైర్యం తెచ్చుకోవాలని మనవిచేస్తున్నాను. మేము ఒకపార్టీవారము, మాకు ఆలిండియాపాలసీ ఉన్నదంటే ఆలిండియాపాలసీ అనేది మీకులేదని మనవిచేస్తున్నాను. ఢిల్లీలోలేని ప్రొహిబిషన్ ఆంధ్రలో ఉన్నది. హైదరాబాదులోలేని ప్రొహిబిషన్ ఆంధ్రలో ఉన్నది. మా పాలసీ, మాపాలసీ అంటే ఇది ఏదో నాటకంలో రాజులు మాట్లాడే మాటలుమాదిరి అనిపిస్తుంది కాని నిత్యజీవితంలో కంటికికనిపించే, స్పర్శకు దొరికే ప్రభుత్వం మాటగా లేదని మనవిచేస్తున్నాను; నిన్నసే ప్రశ్నోత్తరాలసందర్భంలో చాలామంది బాకీపడ్డారనేవిషయంవచ్చింది. ఎవరు బాకీపడ్డారనే ప్రశ్న వేయడం తటస్థించింది. **Information**

లేదు అన్నారు. మంత్రిగారు రేపు కాబోలు జవాబు ఇస్తారు. రేపు జవాబు ఇచ్చే సమయంలోనైనా ఎవరెవరు పెద్దవారిలో బాకీ ఉన్నారో లిస్టు ఇవ్వవలసిందిగా మనవిచేస్తున్నాను. ఇది ముఖ్యమైనది. ప్రభుత్వం సమతా దృష్టితో ఉందా లేదా అనేది ఇందులో ఇమిడిఉన్నది. అనాధులైనవారిని political influence లేనివారిని వేరే భాగ్యంలేనివారిని law ప్రకారం శిక్షలువేసి ఆస్థులు అమ్మించి వేయడం, influence ఉంటే ఎన్నిసంవత్సరాలు బాకీఉన్నా వారికంట్రాక్టులు బినామీగా వ్రాసుకున్నారనే సంగతి తెలుసుకునికూడా action తీసుకోకుండా write off చేసుకోవలసివస్తుందని ప్రభుత్వంవైపునుంచి సూచన రావడం చాలా విచారకరమైనవిషయం. తప్పనిసరిఅయితే write off చేసుకోవచ్చు. ప్రభుత్వం ఇటువైపు అవలంబించవలసిన విధానానికి ఇదిఅంతా మార్గదర్శిగా ఉంటుందికాబట్టి తప్పకుండా ఇందులోని లోతుపాతులు వైకి తెలియచేయవలసిందిగా మనవిచేస్తున్నాను.

ఎప్పుడైతే గవర్నమెంటుకి బాకీఉన్న డబ్బుని భాగ్యవంతులు హెచ్చుగా ఎగవేయడానికి సిద్ధపడతారో వారిని బయటపెట్టినట్లయితే ప్రభుత్వం బాగుపడుతుందిగాని భాగ్యవంతులపేర్లు మధ్యపెడితే బాగా అరాచకం పెరుగుతుందని మనవిచేస్తున్నాను. సీరావిషయం చెప్పారు. 460 సొసైటీలున్నాయన్నారు. సీరా అంతా అమ్మడానికి యత్నం గవర్నమెంటు ఒప్పుకుంది కాబట్టి మనరాష్ట్రంలో 20 జిల్లాలను 500 భాగాలుగానో వేయి భాగాలుగానో విభజనచేసి ప్రతిభాగానికి ఒక కన్సాలిడేటెడ్ సీరా లైసెన్సు ఇచ్చినట్లయితే రాష్ట్రం విస్తృతంగా 4 కోట్లు వస్తుందని వ్రాశారు కాబట్టి ఆ నాలుగుకోట్లేగాక చాల హెచ్చువస్తుంది. నాన్ ఆఫీషియల్సుని అసోసియేట్ చేసుకుందాం ఈ పాలసీలోనని క్రిందటిపర్యాయం అన్నారు. ఈ సంవత్సరం experiment చేస్తాం అంటున్నారు. నాన్ ఆఫీషియలు అసోషియేషన్ అంటే, ఇప్పుడున్న పద్ధతి సరియైన గుణం ఏమీ ఇవ్వదు. ఒకజిల్లాలో ఒకప్రాంతంలో ప్రత్యేకంగా తీసివేసి ప్రొహిబిషన్ స్కీములో వైకి చెబుతున్నంత హృదయపూర్వకంగా నమ్మకం ఉన్నవారి చేతిలో దీనియొక్క అమలును ఒకఫిర్కాలోనో ఒక తాలూకాలోనో అప్పచెప్పవలసినదని మనవి చేస్తున్నాను.

ఒకవేళ ఆవుతుందేమో, అవదేమో? అదికూడా అనుమానమే అయినప్పటికి ఆవిధముగాచేస్తే ఏదో కాంగ్రెసుప్రభుత్వంవారు పూర్వం మేమంతా పాలసీ అనుకున్న ప్రకారంగా గాంధీగారు చెప్పినమోస్తరుగా ఇదికూడా చేయదలచుకున్నాం అనే మాటచెప్పి experiment చేయడానికి వీలవుతుంది. ఏమీ నమ్మకంలేనివారిచేత డిపార్టుమెంటు అంతా అమలుపరిస్తే, సగంప్రభుత్వానికి నమ్మకం లేదు. 60% మెంబర్లకు నమ్మకం లేని అమలు కుదరదు. ఆకారణంచేత experimentalగా ప్రతిజిల్లాలో బాగా నమ్మకం ఉన్న నాన్ ఆఫీషియల్సు చేతిలో అప్పచెప్పి చూడవలసినదని మనవిచేసు

కుంటున్నాను. సోషల్ వెల్ఫేరు బోర్డులోకి వెళ్ళితే చాలచోట్ల అనేక విధాలైన విమర్శలకు లోనై ఉంటున్నది. ఈ డిపార్టుమెంటుయొక్క ఉద్దేశ్యం. చాలమంచి ఉద్దేశ్యాలతో ఆరంభంచేశారు. అయినప్పటికీ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు అన్నది ఒక ప్రత్యేకమైన వాతావరణంలో వస్తున్నది. హెడ్‌క్వార్టర్సులో ఒక ఇబ్బంది ఉంటున్నది. పెర్సనల్ అసిస్టెంటుని వేస్తారు. అతడు అప్పుడే ప్రొమోటు అయిన డిప్యూటీ కలెక్టరు వస్తారు. ప్రొబేషనరీ పీరియడులో వస్తుండడం ఒక్కొక్కప్పుడు తటస్థిస్తూ ఉంటుంది. అతడు కన్ఫర్మేషను కోరుమని పెద్దలు ఎవరేమిచెప్పితే అదిచేయడం న్యాయాన్యాయాలను చూసి కార్యక్రమం నడిపించుకునే శక్తి లేకుండా పోతుంది. అందుచేత పెద్ద ఆఫీసరుని బాగా కన్ఫర్మ్ అయిపోయినవాడిని వేస్తే సరియైన సలహా యివ్వగలడు గాని లేకపోతే మరొకవిధముగా కాదు. ఇక్కడ గ్రాడ్యుయేట్సుని క్లార్కుగా వేయాలని 1959లో ఒక ఆర్డరుకూడా పాసుచేసినారు. అయినప్పటికీ చాలమంది non-graduates ఉన్నారు. 20 మంది గుమస్తాలు ఉన్నారనుకొంటా. నలుగురైదుగురు graduates అయిఉంటారు. గాని మిగిలినవారందరూ non-graduates అని నాకు తెలుస్తోంది. Non-graduatesకి ఇవ్వడమే కాకుండా relaxation కోసం ప్రభుత్వానికి వ్రాసి relaxation తెచ్చుకున్నట్లు కనిపించదు. ఎందుకు ఈవిధముగా చేస్తున్నారో ఎవరైనా అడిగారో, లేదో మంత్రిగారు దర్యాప్తు చేయవలసినదని మనవి చేసుకుంటున్నాను. అంతేకాక ఇన్నాళ్ళు అయినప్పటికీకూడా staffకి confirmation రాలేదు. దానివల్ల తమకు తోచినవారిని వెంటవెంటనే Head of the Department ఇక్కడనుంచి అక్కడికి, అక్కడినుంచి ఇక్కడికి replace చేయడానికి వీలుగా ఉంటుందనే కారణంచేత confirmation proposals లేవు. Confirmation కాలేదు. గవర్నమెంటువారుకూడా ఇన్నాళ్లు confirmation proposals ఎందుకు రాలేదని ఎప్పుడూ గట్టిగా అడిగినట్టుగా కనిపించదు. Equipment కొనడంలో లోటుపాట్లు ఉన్నట్లు తెలుస్తోంది. పెండర్సు పిలవడం జరగలేదట. ప్రత్యేకమైన ఒక స్టోర్సు ఏదో ఉందట హైదరాబాదులో. అన్ని సామాన్లు అందులోనుంచి కొంటూ ఉండడం అయినదట. అటువంటిదిమాత్రం ప్రాపరుగా పెండర్సు పిలిచి సెంట్రల్ స్టోర్సు పర్చేజింగు డిపార్టుమెంటునుంచి నిష్కృతమయిన ఖరీదులకు కొనుక్కునే ఏర్పాటు జరిగేమోస్తరుగా మంత్రిగారు చూడవలసినదని ప్రార్థిస్తున్నాను. పెద్దపెద్ద amounts అయితే పెండర్సు పిలవవలసి వస్తుందని వేయిరూపాయిలు లోపుగా split up చేయడం అలవాటుకూడా ఉంది. బాగా తెలివైనవారు అందులో ఉన్నారు. వారిని గవర్నమెంటువారు కొంచెం చూడవలసినదని నేను మనవిచేస్తున్నాను. రేడియోలను కొంటూవుంటారు. అన్నీ ఒకేషాపులో కొనడంవల్ల పెండర్సు పిలవకపోవడంవల్ల స్టాండర్డ్డు షాపుకి వెళ్ళకపోవడంవల్ల మూడునాలుగు సంవత్సరాలు Sub-standard Radios కొని వారందరికి యిస్తున్నారట. మామూలుడీలర్సు ఎవరయినా కొంచెమన్న

పంపించినప్పటికి పక్కనుపెట్టేసి ప్రత్యేక షాపులో కొనడంవల్ల యివన్నీ వస్తున్నాయి. స్టాకురిజిస్టర్ల వెరిఫికేషను లేదని భోగట్టా తెలిసినది. స్టాకురిజిస్టరు వ్రాయడంలో ఒక సంవత్సరంనుంచి రెండవ సంవత్సరానికి తీసుకొని వెళ్ళడంలో క్రొత్తరిజిస్టరులో వ్రాసిన దానిని పాత దానితో compare చేయడంగాని పాతరిజిస్టరులో చూపించిన స్టాకు ఏమయినదని చెప్పడానికిగాని అజమాయిషీ జరగడంలేదని మేము వింటున్నాము. అంతే కాక వేరే చిల్లర చిల్లర వస్తువులు ఉమన్సు వెల్ఫేరు డిపార్టుమెంటు అని వ్రాసి ఉన్నప్పటికి కొంతమంది పలుకుబడి ఉన్నవారు పట్టుకునిపోయి తమ పేర్లు ఇనీషియల్సు వేసుకొని వాడుకునే వ్యవహారం జరుగుతూ ఉందని నాకు భోగట్టా తెలిసింది. దానికి కారణం ఏమంటే సరియైన ఆడిట్ లేదు. Accountant Generalకి పంపించిన బిల్సు వారి టేబిలుదగ్గర చూడడమేగాని మిగిలిన డిపార్టుమెంటులలో జరిగినమోస్తరుగా సంపూర్ణమైన ఆడిట్ లేకపోవడంవల్ల ఇటువంటి యిబ్బందులన్నీ కలుగుతున్నాయని నాకు తెలుస్తున్నది. అందుచేత ఈ డిపార్టుమెంటుకి సంపూర్ణమయిన ఆడిట్ అన్ని డిపార్టుమెంటులలో చేసిన మోస్తరుగా చేయవలసినదని మనవిచేస్తున్నాను. దీనికి కారణం మొత్తం చిన్నదేనని ఆడిట్ ఎందుకని ఇదివరకు ఎప్పుడో ఆఫీసర్సు అనుకున్న మోస్తరుగా కనిపిస్తోంది. దగ్గరదగ్గర 25 లక్షల రూపాయిలు ఖర్చవుతుంది కనుక తప్పకుండా ఆడిట్ దీనిలోకూడా initiate చేయవలసినది. ప్రొడక్షన్ సెంటర్సులో వచ్చిన ప్రొడక్షను ఎంతో దానికి డిస్ట్రిబ్యూషను ఎంతయినది, సరిగా accountకి తీసుకు వచ్చారో లేదో ఎక్కడా చూడడం అనేటటువంటిది ఏమీ జరగడంలేదు. ఇది చాలా ముఖ్యమయిన, స్త్రీజనం అంతటికీ ఒకవిధమయిన మార్గదర్శకంగా ఉండవలసిన సంస్థ కాబట్టి వయోపరిపూర్ణులయినవారిని డైరెక్టర్సుగావేస్తే చాలాభాగుంటుంది. ప్రొమోషన్సు జరిగినచోట సీనియారిటీని ఓవర్‌లుక్ చేసి వారికి తోచినవారిని ప్రొమోటు చేస్తున్నారని తెలిసినది. 12 సంవత్సరాలు, ఆరుసంవత్సరాలు సర్వీసు ఉన్నవారిని వదలిపెట్టి 48 రోజులు సర్వీసులో ఉన్న మనిషిని, రెండు నెలలు సర్వీసు ఉన్నమనిషినికూడా వీరందరిపైన తప్పించి ప్రొమోషన్సు చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. మైనరు వ్యవహారాలలాగ కనిపిస్తాయి.

(ఎక్సైజు, మద్యపాన నిషేధశాఖల మంత్రి) శ్రీ ఎం. ఆర్. అప్పారావు:— పేర్లు పంపిస్తే వెరిఫైచేస్తాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—డిసిప్లినరీ యాక్షను తీసుకోను అంటే పంపిస్తాను. మంచివాటికి ప్రొటెక్షను ఉండదుగాని చెడ్డవాటికి ఉత్సాహంగా ఉంటుంది.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:—డిసిప్లినరీయాక్షను తీసుకోను. కాన్ఫిడెన్షియల్‌గా నాదగ్గర ఉంచిచూస్తాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:– ఆరు సంవత్సరాలు సర్వీసు ఉన్నవారిని కాదని, 48 రోజులు సర్వీసు ఉన్నవారిని ప్రొమోటు చేశారు. క్వాలిఫికేషన్సు చెబితే పోల్చుకుంటారు, ఉత్తరం వ్రాయమన్నారు కాబట్టి వ్రాస్తాను. Grant-in-aid institutions కోసము intend అయినదని, individualsకి కూడా యిస్తున్నామని వ్రాశారు. అది ఏమిన్యాయంగా ఉందో బోధపడడంలేదు. Institutions కి 700 ఇచ్చిరు. 62,000 ఇండివిడ్యుయల్స్‌కిచ్చారు. బడ్జెటులో grant institutions కోసము ఏర్పాటయినదిగాని individuals కోసం కాదని వారికి తెలుసును. అందుచేత ఇది కూడా దర్యాప్తు చేయించవలసినదని మనవిచేస్తున్నాను.

ఉన్న పరిస్థితులలో నూతన చైతన్యము తీసుకొనివచ్చి బాగా పడిపోయిన వారికి శీలం అభివృద్ధి అయ్యేమో స్తరుగా ఈ social welfare organisations ఏర్పాటు అయినవికాబట్టి ఇదంతా జాగ్రత్తగాజరిపించాలని కోరుతున్నాను. మగవారికికూడ after care homes వున్నవి అని వాటికి లక్షరూపాయలు ఖర్చుపెడుతున్నట్లుగా చూపించారు. ఇది కేవలము ఆడవారికి వుంటేనే బాగుంటుంది. లక్షరూపాయలు మగవారిమీద ఖర్చుపెట్టడము కొంచెము దండుగలాగ కన్పిస్తోంది. మగవారిని ఎవరయినా control చేయగలరా? బడ్జెటులో 22 వేలు ఖర్చుచూపించిన చోట 69 వేలు ఖర్చుఅయినట్లు, కాని revised estimatesలో 22 వేలు చూపిస్తున్నట్లుగా తెలిసినది. ఆ item మంత్రిగారికి వ్రాస్తాను. దర్యాప్తు చేయించవలసినదని కోరుతున్నాను. Audit లేక, Service rules లేక Promotions, Confirmations లేకుండా nebulous conditionలో వుండడంవల్ల అనుకొంటాను. ప్రతివారు స్థైర్యముచేసి వారికి తోచినట్లు చేస్తున్నారు. Regularise చేసి పెద్ద సంస్థగా మార్పించే అవకాశము మంత్రిగారికి కల్గినది. కాబట్టి, వారి హయాములోనే చేయాలని కోరుతున్నాను. Scheduled Tribes యీవస్తుందిక్ సరియైన wages, వారు ఇచ్చేవస్తువులకు సరియైన ధరలు దొరకడానికి మొదట్లో Scheduled Tribes Corporation ఆరంభించ బడినది ఈ Corporationను నూతన మయిన State Trading Corporation క్రింద, Monopolist Organisation క్రింద మార్చి వేసినందువల్ల కొండ ప్రాంతాలకు దిగువన వున్న యీవస్తుందిప్రజల సౌకర్యాలు తగ్గిపోయే పరిస్థితి కన్పిస్తున్నది. ఈ Scheduled Tribes Corporation కొంతకాలము పనిచేసినది కాబట్టి ఇది ఏ విధముగా పనిచేస్తున్నదో ఒక కమిటీని ఏర్పాటుచేసి కొంతవరకు నడిపిస్తే బాగుంటుంది. అప్పుడే మంచి కార్పొరేషన్ క్రింద తయారవుతుందని నా ఆశ. మన రాష్ట్రము మొట్టమొదట proposals పంపినపుడు ఇంత విప్లవాత్మకమైన proposals ఏ రాష్ట్రము పంపలేదని కేంద్రము సంతోషించినది కాని, రానురాను Company administration మోస్తరుగా balance

Sheet తయారు చేసుకొని, అందులో లాభము చూపించే పద్ధతిని స్నేహితులకో, తెలిసిన వారికో, గిట్టుబాటు అయ్యేమో స్తరుగా ఈ కార్పొరేషను తయారయి పోతున్నది. ఇది చాల విచారకరము కాబట్టి దీని విషయములో ఒక కమిటీని వేయాలని కోరుతున్నాను. నాకు తెలిసినవి కొన్ని చెప్పాను. ఎన్నో జరిగి వుంటాయి కనుక ఇది పనిచేసే పద్ధతి ఎలావున్నది ఆలోచించి నట్లయితే బాగుంటుంది. ఈ డిమాండులో Social Welfare Board, Scheduled Tribes విషయము చెప్పినప్పటికి మన కంటికి కన్పించేది Excise demand తప్ప మరొకటి లేదు. Excise demand విషయములో మంత్రిగారు ధైర్యం వహించాలని మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రాంతానికి ఆల్ ఇండియా పాలసీలేదు. ఢిల్లీకి ఆల్ ఇండియా పాలసీలేదు. Prohibitionని cancel చేయడం ఇష్టములేదు. ఢిల్లీ మన భారత దేశానికి రాజధాని. మన పెద్దలందరూ అక్కడవున్నారు. కాబట్టి ఢిల్లీలో అమలులో వున్న పద్ధతినే ఇక్కడకూడ ప్రవేశపెట్టాలని మనవి చేస్తున్నాను. ఉత్తర ప్రదేశ్‌లోకూడ ఆ విధముగానే పెట్టారని తెలిసినది. ప్రభుత్వము తరపున వున్న పెద్దపార్టీ ఎంతో సంతోషముతో ఆశించి నప్పటికి అంతమందికి ఆశాభంగం చేయడము ఉత్సాహము కల్గిన మంత్రిగారికి న్యాయము కాదని మనవి చేస్తున్నాను. దేశానికి డబ్బువచ్చే పద్ధతిని, corruption తగ్గేపద్ధతిని అవలంబించ వలసినదిగా మనవి చేస్తున్నాను. Prohibition Stations ఒక్కొకచోట సరిగా వుండవు. నా నియోజక వర్గములోని వడ్డాది అనే గ్రామములో Prohibition Station పెట్టారు. కాని ఆఫీసరు ఇక్కడ, ఆఫీసు చోడవరంలోను వుంది కాబట్టి, ఇటువంటి అవకతవకలు లేకుండా చేయవలసినదని మనవి చేస్తున్నాను. Prohibitionని తీసివేయడము ద్వారా దేశమంతటా నూతనమైన శీల సౌజన్యము కల్గిస్తారని ఆశిస్తున్నాను. నమస్కారము.

శ్రీ జి. సూర్యనారాయణ (రామతీర్థం):– అధ్యక్షా, సోషల్ వెల్-ఫేర్ డిమాండును బలపరుస్తున్నాను. హరిజనులు అంటరాని వారయి, సాంఘికముగా, ఆర్థికముగా వెనుకపడినజాతి అని అందరికి తెలుసు. రాజ్యాంగములో చెప్పిన ప్రకారము కొంతకాలము సుముఖముగా జరిగినది. కాదనలేము. కొద్దో గొప్పో జరుగుతున్నది. కాని రాజ్యాంగ విధానము ప్రకారము జరగడము లేదని చెప్పకతప్పదు. అస్పృశ్యతపోయి సాటి మానవులవలె తిరుగుతున్నారని ఉపన్యాసాలు ఇస్తున్నాము. కాని వాస్తవ పరిస్థితులలో ఈ అస్పృశ్యత పోలేదని మనవి చేస్తున్నాను. కాఫీహోటల్సులో డబ్బా, మాటడుపోలేదు, పూరి గుడిసెలు పోలేదు అరాచకము పోలేదు. కాని ఉపన్యాసాలలో పోయినదని ఇస్తున్నాము. పల్లెటూళ్ళలో ఊరికి ఆవలడదూరాన వుండకతప్పదు. అగ్ర

జాతులున్నచోట హరిజనులకు ఇళ్లుఇవ్వరు. మధ్యపరచి ఉపన్యాసాలు ఇవ్వడమువల్ల హరిజనులు హర్షించరని అనుకొంటున్నాను. హరిజనులు కొంతమంది పిల్లల కోసము హాస్టలు పెట్టుకొంటే వర్తకము అని అనుకొంటున్నాము. 10,20 మంది పిల్లలను పెట్టుకొని, వారిని అభివృద్ధిపరుస్తూ వారి కుటుంబాలను పోషించుకొంటున్నారు. 20 మందికి హాస్టలులో భోజనము పెడుతూవుంటే 10 మందికే grant ఇస్తున్నారు. Additional grant అని పెట్టారు. అది సరిగారాక మేనేజర్సు డైరెక్టరు ఆఫీసుచుట్టూ తిరగవలసి వస్తోంది. కాబట్టి ఈ additional grantని తీసివేసి ఒక minimum సంఖ్యను నిర్ణయించి వారికి full grant ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పుడు ప్రభుత్వము ఇచ్చేరు. 15/- లు ఆకలితీరే దానికికూడ చాలడములేదు. 20 రూపాయలకయినా పెంచాలని కోరుతున్నాను. ఇళ్ళ విషయములో ఏమంత సుముఖముగా జరుగుతున్నట్లులేదు. జిల్లాలలోవున్న జిల్లా వెల్‌ఫేర్ ఆఫీసర్లు నిర్లక్ష్యము చేస్తున్నారని చెప్పకతప్పదు. ఇది విజయనగరం తాలూకాకు చెందిన పైలు. ఎన్ని ఉత్తరాలు వ్రాసినా సమాధానములేదు. భూ ఖామందుల దగ్గరకుపోయి వారితో సంప్రతించి చేద్దాము అని ఉద్యోగస్థులను రమ్మనమంటే ఉద్యోగస్థులు నిర్లక్ష్యము చేస్తున్నారు. సక్రమంగా పనులు చేయకుండా ఉద్యోగస్థులు నిర్లక్ష్యం చేస్తున్నారు. అందువల్ల పనులు సకాలంలో సక్రమంగా చేయాలని స్టేట్ వెల్‌ఫేర్ బోర్డుకు తాఖీదులు ఇవ్వాలని కోరుతున్నాను. ఇంతకుముందు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్‌లో ఎమ్. ఎల్. ఏ. లందరితో ఒక సలహా కమిటీ ఉండేది. ఇప్పుడు ఆ కమిటీని తీసివేయడంవల్ల డైరెక్టర్, సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్లు ఏకచ్ఛత్రాధిపత్యంగా నడవటంవల్ల, ఇదివరకు వున్న సలహా లేకపోవటంవల్ల పనులు కుంటుపడుతున్నాయనుకొంటున్నాను. ఇప్పుడు ఎమ్. ఎల్. ఎ. లందరితో ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇంతవరకు ప్రత్యేకంగా హరిజన వెల్‌ఫేర్ అని వుండేది. ఇప్పుడు సోషల్ వెల్‌ఫేర్‌లోనే స్త్రీ సంక్షేమం, వెనుకబడినవారు, ఏనాదులు అని చాలా కలిపి పెట్టారు. అందరికీ కలిపి డబ్బు కేటాయించటంవల్ల వారి వారికి వచ్చే డబ్బు చాలకుండావుంది. పూర్వం రాజ్యాంగంలో ఏవిధంగా నిర్వచింపబడిందో ఆవిధంగా చేస్తే పది సంవత్సరాలలో ఈ కార్యక్రమం సక్రమంగా జరుగుతుంది. హరిజనుల ఇండ్ల స్థలాలకు భూమిని సేకరించటం మానివేయాలని మనవిచేస్తున్నాను. అలా చేయటంవల్ల తగాదాలు రావటం, కోర్టులకు వెళ్ళటం జరుగుతున్నది. అందువల్ల భూమిని సేకరించి ఇవ్వటం కంటె ప్రతి కుటుంబానికి 500 రూపాయల చొప్పున ఇస్తే వారు పెద్దమనుష్యులతో స్నేహంగా వుండి వారు వుండే స్థలాలలోనే 250 రూపాయలతో స్థలం కొనుక్కొని మిగిలిన 250 రూపాయలను ఇండ్లు కట్టుకోటానికి ఉపయోగించుకొంటారు. ఇక హాస్టల్స్ విషయం

చూస్తే విద్యార్థులు స్కూల్స్‌లో జాయిన్ అయే సమయానికి హాస్టల్స్ తెరవరు. పిల్లలు జాయిన్ అయి హాస్టల్ వస్తుందని ఎదురుచూసినా ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో కాని తెరవటం లేదు. అంతవరకూ విద్యార్థులు ఎక్కడ వుండాలో తెలియక నానా ఇబ్బందులు పడుతున్నారు. కనుక వారి విషయం కూడా ఆలోచించి స్కూల్స్ తెరిచే సమయానికి హాస్టల్స్ తెరిచే ఏర్పాట్లు చేయించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై. పెద్దయ్య (దేవరకొండ):— అధ్యక్షా, మంత్రిగారు అనేక డిమాండులను కలిపి ఒకే డిమాండుక్రింద ప్రవేశపెట్టారు. అందువల్ల అనేక యిబ్బందులు కలుగుతాయి. ఇంతకుముందు హరిజన వెల్‌ఫేర్ ప్రత్యేకంగా వుండేది. పంచాయితీ సమితులలో ప్రత్యేకంగా కమిటి వుంది. నేను ఈ కమిటీలో నాలుగు సంవత్సరాలనుండి వున్నాను. కేవలం డబ్బు మంజూరు తీసుకోటానికి మమ్ము పిలుస్తూవుంటారు. ఆ డబ్బు ఏమి చేస్తారో, ఎక్కడ ఖర్చు చేస్తారో తెలియకుండావుంది. ఎక్కడో ఖర్చుచేసి చూపిస్తారు. అక్కడ మాకు అధికారంలేదు. కలెక్టరే అధ్యక్షులుగా వుంటారు. అక్కడ మా మాట చెల్లటంలేదు. వారిష్టంవచ్చినట్లు పనులు చేస్తున్నారు కనుక సోషల్ వెల్‌ఫేర్ జిల్లాపరిషత్తుల క్రింద వుంచకుండా ప్రత్యేకంగా వుంచితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. రాఘవులుగారు మాట్లాడుతూ ప్రభుత్వం హరిజనులకు మంచి స్కీములు తీసుకువస్తున్నదని చెప్పారు. ఇంగ్లీషువారుకూడ హరిజనులకు మంచి అవకాశములు కలుగచేశారు. నైజాం ప్రభుత్వంకూడ మంచి అవకాశములు కలుగచేసింది. అలాగే ఇప్పుడూ కొద్దో గొప్పో చేస్తున్నారు. మన రాజ్యాంగం తయారుచేసినవారిలో ఒకరైన అంబేద్కర్‌గారు ఇంగ్లీషువారి కాలంలోనే చదువుకొన్నవారు. ఇప్పుడు హరిజనులలో చదువుకొన్నవారందరకూ కూడా ఉద్యోగాలు దొరకటంలేదు. వారు చదువుకొన్నా ఉద్యోగాలు దొరకాలంటే ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్‌లో రిజిష్టరుచేయించాలి, సీరియల్ ప్రకారం వారికి రావాల్సిందే. ఆఫీసులచుట్టూ తిరగలేక జేబులో బ్రేలను కాచుకొని వ్యవసాయం చేసుకొంటున్నవారే ఎక్కువమంది వుంటున్నారు. చేతిలో నాలుగుపైసలు వున్నవారికే ఉద్యోగాలు దొరుకుతున్నాయి. వీరి చేతిలో డబ్బు వుండదు; సిఫార్సు చేయించుకోవటం చేతకాదు. సోషల్ వెల్‌ఫేర్ స్కీము క్రింద అక్కడక్కడ కొన్ని వ్యవసాయ క్షేత్రాలు వున్నాయి. వారు ఎప్పటినుండో ఆ భూములను దున్నుకొంటున్నారు. దాదాపు 20 సంవత్సరములనుండి దున్నుకొంటున్నా వారు ఆ భూమి తనది అని చెప్పుకొనే హక్కులేకుండా వుంది. వారు దున్నుకొంటున్న భూములకు పట్టాలుఇస్తే వారు తమ స్వంతభూమిగా భావించి ఎక్కువ

పంట రావటానికి కృషిచేస్తారు. కనుక ఆహారోత్పత్తిని అధికం చెయ్యాలంటే వారు దున్నుకొంటున్న భూములకు వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను.

ఇక, విద్యావిషయంలో ప్రైమరీ స్కూల్స్‌లో విద్యార్థులకు సహాయం చేస్తున్నారు. అక్కడ మధ్యాహ్న భోజనం అని పెడుతున్నారు. అది భోజనంకాదు, ఉప్మా చేసి పెడుతున్నారు, పాలు యిస్తున్నారు దానిలో పంచదార గాని, బెల్లం గాని వుండదు. ఆ పాలను వారు త్రాగలేక తీసుకెళ్ళి కుడితిలో పోసుకుంటున్నారు. అది మధ్యాహ్నం భోజనం అని చెప్పటానికి వీలులేదు. ఇక పుస్తకాలు ఇచ్చేటప్పుడు 1961 వ సంవత్సరం పుస్తకాలు 1962వ సంవత్సరంలో ఇస్తారు. 62 వ సంవత్సరం పుస్తకాలు 63లో ఇస్తారు. మా సమితిలో అట్లా ఇచ్చారు. అలా ఇస్తే చదువు ఎలా వస్తుందని అడిగితే మమ్మల్నేం చేయమంటారు, పైనుండి మాకు పుస్తకాలు రాలేదని చెబుతున్నారు. పిల్లలు శ్రద్ధగా చదువుకోవాలంటే, వారికి చదువు నేర్పాలంటే వారికి పుస్తకాలు సకాలంలో అందేటట్లు చేయాలని మనవిచేస్తున్నాను.

ఇక, దేవరకొండ తాలూకాలో వేలకొలది హరిజన కుటుంబాలు వున్నాయి. అక్కడవున్న హాస్టల్‌లో పదముగ్గురికిమాత్రమే గ్రాంటు ఇచ్చారు. మిగిలిన వారందరికి చదువు అక్కరలేదని అభిప్రాయమాా? ఆ విషయాన్నికూడా ప్రభుత్వం గమనించి అందరకీ అవకాశం దొరికేటట్లు చూడాలని కోరుతున్నాను.

హరిజనుల ఇండ్లస్థలాల విషయంలో కూడ అనేక ఇబ్బందులు కల్గుతున్నాయి. 800 రూపాయలు ఇస్తామని అంటారు. భూములకు పట్టాలు ఇస్తామంటారు. మాటలు చెప్పటమే కాని ఆచరణలో ఏమీ కన్పించటంలేదు. వారికి రిజిస్ట్రేషన్ వగైరా లేకుండా చేయాలి. ఇండ్ల స్థలాలకు సంబంధించి మా తాలూకాలో అనేక సమస్యలున్నాయి. వాటి నన్నింటిని పరిశీలించి తగు చర్యలు తీసుకొని వారికి అన్నివిధాలా సహాయపడాలని కోరుతున్నాను. ' మరి దీనివిషయంలో Deputy Collector భూమి మంజూరు చేయాలి. దానికి దరఖాస్తు పెట్టుకోవాలి తరువాత Social Welfare Officer ఏమో చూడాలి. తరువాత Social Welfare Officerకు ఆజిల్లాలో ఉండే కొన్నివేల గ్రామాలు తిరిగి చూడవలసియుంటుంది, కాని అతనికి జీపులేదు. అందువలన వారికి ఇళ్ళస్థలాలుగురించి ఈవిధంగా యిబ్బందులు ఉన్నాయి. వీటిని అన్నిటినీగూడా దృష్టిలోపెట్టుకొని పరిశీలించవలయునని కోరుతూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ వి. రామారావు (చేవెళ్ళ) : అధ్యక్షా, Social Welfare, Excise Minister గారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేనుబలపరుస్తున్నాను. ఈ down trodden

communities యొక్క సాధకబాధకాలను ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఈనాడు ఈ జాతులకు 3 కోట్లు 33 లక్షలు consolidated fund కేటాయించినారు. అందులో నిజంగా ఈ రెండు డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని చూస్తే ఏదోఒక చేతితో ఇచ్చినట్లే ఇచ్చి ఇంకొక చేతిలోనుంచి తీసుకొంటున్నట్లు ఈ వ్యవహారం కనిపిస్తున్నది. ఈ వెనుకబడిన జాతులవిషయంలో ప్రభుత్వము ఇంత సహాయం చేస్తున్నప్పటికి, వారికి ఒక బాధ్యతకూడా ఉన్నది. ఈనాడు ఈ excise department కు ఇన్ని కోట్ల రూపాయలు వృధాగా ఖర్చుపెట్టకపోయినట్లయితే ఆ వెనుకబడినవారియొక్క ఆర్థిక సాంఘిక పరిస్థితిని బాగుచేయడానికి ఒకమార్గం ఉండేది. కాబట్టి ఆంధ్రలోమాదిరిగా, తెలంగాణాలోకూడా prohibition పెట్టినట్లయితే, తెలంగాణా ప్రజలుకూడా బాగుపడడానికి మార్గం ఉన్నది. ఇప్పుడు కేటాయించిన 3 కోట్లు 33 లక్షల రూపాయిలు ఈ ప్రకారంగా ఖర్చుఅవుతున్నది. అందులో 11, 12 లక్షలరూపాయలు establishment ఖర్చులుక్రింద తరువాత 50 లక్షలు తక్కా వీ వ్యవహారాలకు. ఈ విధంగా ఈ నిమ్నజాతులకు కేటాయించినటువంటి 3 కోట్ల రూపాయలలో ఈమొత్తం జాతులన్నీ బాగుపడడానికి వీలులేదు. తరువాత loans and advances క్రింద మొత్తం ఖర్చు అవుతున్న 17 కోట్ల రూపాయలనుంచి ఈ జాతులకు ఏదో percentage ప్రకారంగా కొంతడబ్బు కేటాయిస్తున్నారు గాని, దానినుంచి వారు బాగుపడే టటువంటిమార్గం లేదు. ఇప్పుడు 17 కోట్ల రూపాయలనుంచి ఈ హరిజనులకు industrial loans గాని, agricultural loans గాని, housing loans గాని ఇచ్చేపద్ధతి లేదు. వారికి దాంట్లో ఏమాత్రం గుంజాయిలేకుండా ఉన్నది. ఎట్లయితే ఈ మూడు కోట్ల రూపాయలు ఒక subsidy రూపకంగా ఖర్చుపెడుతున్నారో, అదేప్రకారంగా ఒక మూడుకోట్ల రూపాయలు loans రూపకంగా ఈ హరిజనులకు ఇచ్చేందుకు బజ్జెటులో provide చేసినట్లయితే వారు అన్నివిధాలా బాగుపడడానికి మార్గం ఉంటుంది. Estimatesలో మాత్రము housing loans అని, agricultural loans అని, industrial loans అని అస్నీ ఉన్నాయి. కాని ఆ ప్రకారంగా కేటాయించలేదు. రెండవది, అంటరానితనము గురించి చెప్పవలసివస్తే నిజంగా ఈ అంటరానితనము అనేది మనదేశానికి irreparable loss అని చెప్పవలసియుంటుంది.

"మతము చేసెనో లేక మనుజులే చేసిరో
దూరమనగ సుఖము దూరమాయె
ఇంక దూరమన్న హిందూమతము సున్న"—

అని ఒక Hindu Reformer అన్నారు. ఈ ప్రకారంగా దూరం, దూరం అంటే, మహమ్మదీయమతములో కలసిపోయారు. ఆదేప్రకారంగా చాలామంది క్రైస్తవమతంలో కలసిపోయారు.

ఒకప్పుడు మనదేశంలో hand full of Muslims వచ్చి ఉంటే, ఈనాడు కోట్ల కొలది ప్రజలు Muslims కావడంవల్లనే పాకిస్తాన్ అనేది ఏర్పడింది. మన దేశానికి ఒక రాచపుండు ఈ ప్రకారంగా పుట్టినది. ఈ అంటరానితనమువల్లనే నా చిన్నతనములో ఒక సామెత వింటూఉండేవాడిని.

"ధేడ్ వాడా, చంబార్ వాడ, ముసల్మానోంకో ససురాల్ వాడా"— అనే పద్యం నా చిన్నతనంలో వినేవాడిని. నాకు 6 ఏళ్లు, 7 ఎళ్లు ఉన్నప్పుడు 800 జనాభా గల మా ఊరిలో 50% Muslims ఉండినారు. ఆర్యసమాజం పుణ్యమా అంటూ, రామకృష్ణ పరమహంస అంటూ, బ్రహ్మసమాజం పుణ్యమా అంటూ ఇంకా కొన్ని సాంఘిక సంస్థలు ఈ conversions అనేది stop చేయడంవల్ల, ఇప్పుడు అనేకమంది హరిజనులు అట్లాగే హిందూమతములో నిలబడిపోయినారు. ముస్లిములు ఎక్కువై పోయినారంటే, ఒక్కొక్క ముస్లిము ఒకఆడదాన్ని పెట్టుకొని వ్యవహారం చేసేదికాదు. ఒక్కొక్కరు ఇద్దరిని, ముగ్గురిని, నలుగురిని ఆడవాళ్ళను పెట్టుకొని ఈ ప్రకారంగా పిల్లలు ఎక్కువగా పుట్టుతూ అమతంలోనివారి సంఖ్య పెరిగిపోతున్నది. కాని మన హిందూదేశములో "ఏక్ నారీ సదా బ్రహ్మచారీ" అనే వేదాంతము ఉన్నది. కాని మన ఈ అంటరాని తనము వలన అనేకమంది ఇతరమతాలలోకి కలసిపోతున్నారు. ఇది చాలా serious problem. దీనిని తేలికగా చూడకూడదు. దీనిని పునాదులతోకూడా పూర్తిగా పీకిపాచేయవలసియుంటుంది.

తరువాత, మద్యపానం విషయంలో "లక్షాధికారులెల్ల భిక్షాధికారులైరి, మద్య పానకంబు మహిమవలన" అనే సామెత ఉన్నది. మనదేశముయొక్క spirituality, mentality, morality గనుక చూచినట్లయితే, మనదేశానికి ఈ మద్యపానం అవసరంలేదు. అది చల్లనిదేశములలో అవసరం కావచ్చు. మనదేశము త్రికాలములతో కూడుకొన్నటువంటిది. మనదేశానికి, మన ప్రకృతికి ఇది అవసరం లేదు. అందుకొరకే ఈ మద్యపానం తెలంగాణాలోకూడా లేకుండా చేయవలెనని సూచిస్తున్నాను. తరువాత ప్రభుత్వము ఈవిషయంలో చేస్తున్నటువంటి కృషి, పనులు వివరంగా, తేటతెల్లంగా తెలుపుతూ ఒక report ప్రతి సంవత్సరం అసెంబ్లీకి అప్పచెప్పాలి. What the Government has done to the untouchability అనేదానిని గురించి. ఇప్పుడు మన Commissioner for Scheduled Castes and Scheduled Tribes and other Backward classes of India. వీరు ఒక రిపోర్టు ప్రతి సంవత్సరం ఈ జాతులయొక్క సాధకబాధకాలను తెలియజేస్తూ పార్లమెంటుకు ఇస్తు

న్నారు. అదేప్రకారంగా, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని departments లోను, వివరంగా ఈహరిజనులు class-I లో ఎంతమంది ఉన్నారు, class-II లో ఎంతమందిఉన్నారు, class-III లో ఎంతమంది ఉన్నారు; తరువాత హరిజన education విషయంలో ఎంతమంది ఈ సంవత్సరం scholarship holders ఉన్నారు, మొదలైన వివరాలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం అసెంబ్లీకి ఒక రిపోర్టు ఇస్తే బాగుంటుంది.

తెలంగాణా విషయంలో చాలా damage జరుగుతున్నది. ఇప్పుడు educationకు ఒక కోటి, రుపై్పె లక్షలు ఏదైతే కేటాయించారో, అందులో కోటి రూపాయలు ఆంధ్రకు ఖర్చు పెడుతున్నారు. తెలంగాణాకు 30 లక్షలు మాత్రమే ఖర్చు పెడుతున్నారు. 2:1 proportion ప్రకారం చూచినాకూడ, అంతకంటె ఎక్కువగా అక్కడ ఖర్చు అవుతున్నది. ఇక్కడ ఖర్చు చాలా తక్కువగా ఉన్నది. తెలంగాణాకు హెచ్చు డబ్బు కేటాయించి, ఇక్కడి హరిజన గిరిజనుల సాధకబాధకాలు తొలగించటానికి ఎక్కువ స్కీములు ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. బాబురావు (పోలవరం) : అధ్యక్షా, కార్మిక సంక్షేమశాఖకు కొంత డబ్బు కేటాయించారు. జనరల్ బడ్జెట్ నుండి కూడ వారికి రావలసిన వాటా ప్రకారం ఖర్చుపెట్టి, ఈ డబ్బును ఎడిషనల్ గ్రాంట్‌గా భావించి వారికి అదనపు సౌకర్యాలు కలుగజేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు వారికి రావలసిన వాటా జనరల్ బడ్జెట్ నుండి రావటంలేదు. పశ్చిమగోదావరిజిల్లా పోలవరం తాలూకాలో అనేక వాటర్ రిసోర్సెస్, రహదార్లు ఉన్నప్పటికీ, వాటినిగురించి ప్రభుత్వం 15 సంవత్సరాలనుండి శ్రద్ధ తీసుకోవటంలేదు. మనం షెడ్యూల్ ట్రయిబ్స్ కొరకు కొన్ని శాసనాలు చేస్తున్నప్పటికీ, వాటివల్ల వారికి ఉపయోగంలేకుండా ఉన్నది. కోయలు మొదలైనవారు ఇతరులవద్దనుండి అధికవడ్డీలకు అప్పుతెచ్చుకొనే పద్ధతి ఆపటానికి 1957 లో డెట్ రిలీఫ్ యాక్ట్ ఒకటి చేశాము. అయినప్పటికీ, వారిదగ్గర వడ్డీ అధికంగా పుచ్చుకొని అప్పులిస్తున్నవారు ఉన్నారు. వారి భూములను ఇతరులు ఆక్రమించుకోవటం జరుగుతోంది. వారి భూములను ఇతరులు ఆక్రమించకుండా చేయటానికి ఒక ఉద్యోగిని వేశాము. కాని ఆచరణలో దానివల్లకూడ వారికేమీ ఉపయోగపడలేదు. ట్రయిబ్స్‌కు ఉద్దేశించి కొన్ని పథకాలు వేస్తున్నాము. ఫారెస్టు గ్రూపు లేబర్ సొసైటీస్ మనం పెట్టటానికి ఈసంవత్సరం కొంతడబ్బు కేటాయించాము. గత నాలుగు సంవత్సరములనుండి పోలవరం తాలూకా కన్నాపురంలో ఇటువంటి సొసైటీ ఒకటి పనిచేస్తున్నది. గత సంవత్సరంనుండి ఈ బాంబూస్ వారికి లేకుండా

సిరిపూర్ పేపర్ మిల్స్‌కు పూర్తిగా ఇవ్వటం జరిగింది. ఇదివరకునుండి ఉన్న సొసైటీలను సరిగా పనిచేయించలేకపోవటంవల్ల పెద్దపెద్ద పేపర్ మిల్స్‌కు కాంట్రాక్టు ఇవ్వటంవల్ల– ఈ సొసైటీస్‌కు డబ్బు ఇచ్చినంతమాత్రమున ఉపయోగంలేదని మనవి చేస్తున్నాను. ఆంధ్ర షెడ్యూల్డు ట్రయిబ్స్ కో-ఆపరేటివ్ సైనాక్షియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ విశాఖపట్నంలో పనిచేస్తున్నది. దాని బ్రాంచెస్ ఆంధ్ర ప్రదేశ్‌లో కొన్నిచోట్ల పనిచేస్తున్నవి. అవి కోయలకు, కొండజాతులవారికి చాలా ఉపయోగకరంగా ఉన్నవి. వారికి లోన్స్ అధికంగా ఇచ్చి సహాయం చెయ్యాలి. కొన్ని శాసనములవల్ల వారికి షావుకార్లనుండి అప్పులు తెచ్చుకొనే అవకాశంపోయింది. అందువల్ల ఆకార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం, వారికి వ్యవసాయానికి సరిపడుబుణాలు ఇచ్చే ఏర్పాటుచేస్తే వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వారు పండించిన పంటలకు మంచిధరలు ఇస్తున్నారు. వారికి చేతిపరిశ్రమలు నేర్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కొన్ని పథకాలు వేసింది. పశ్చిమగోదావరిజిల్లా పోలవరంలో కార్పంటర్ సెంటర్స్ పెట్టి వాటికి కొంతడబ్బు కేటాయించటం, అందులో 20, 30 మంది ట్రయినీస్‌ను చేర్చుకోవటం, 12 మాసాలు ట్రయినింగ్ ఇచ్చి తర్వాత వారికి జీవనోపాధి కల్పించటానికి ఉద్దేశించబడ్డ పథకంఅది. కాని, ప్రారంభంలో నాలుగు మాసాలవరకు ముడిసరుకులు ఉండి, పని నేర్చుకోటానికి ఉపయోగపడింది. తర్వాత ఎడ్మినిస్ట్రేషన్ డిఫికల్టీస్‌వల్ల ముడిసరుకులు తెచ్చుకోలేకపోవటం, నాలుగుమాసాల వరకు వారు ఖాళీగా ఉండటం జరుగుతున్నది. పథకాలు సరిగా పనిచేసేటట్లు చూడాలి. ఏజన్సీప్రాంతాలలో పనిచేసే ఉద్యోగస్థులు తృప్తికరంగా పనిచేయాలంటే వారికక్కడ ఇళ్ళసౌకర్యాలు కలిగించాలి. అక్కడ పనిచేసే ఉద్యోగస్థులు ఉండటానికి ఇళ్ళులేక, కమ్యూనికేషన్స్ సౌకర్యాలులేక చాలా ఇబ్బంది పడుతున్నారు. వారికి ఏజన్సీ ఎలవెన్సు 1962 సెప్టెంబరు నుండి తీసివేయడం జరిగింది. వారికి ఏజన్సీ ఎలవెన్సు ఇప్పించి వారు సంతృప్తికరంగా పనిసేటట్లు చూడాలని కోరుతున్నాను. హరిజనులను ఇళ్ళస్థలాలు కొనుక్కోటానికి వీల్లేకుండా భూస్వాములు ఇబ్బందులు పెడుతున్నారు. గవర్నమెంట్ భూమిలో కొందరు ఇళ్ళు కట్టుకొంటే, ఆభూమి ఎవరో సాగుచేసుకొంటున్నారని చెప్పి, వారిని ఆ భూమినుండి తొలగించటం జరిగింది. అటువంటివారికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతున్నాను. అస్పృశ్యతా నివారణకు మనం శాసనం చేశాము. అది ఆచరణలో పూర్తిగా ఫెయిల్ అయినది. గ్రామాలలోని మంచినీటిబావులలోంచి హరిజనులను నీళ్ళు తెచ్చుకోనివ్వటంలేదు. హరిజనులు గ్రామాలలో ఉన్న మంచినీటిబావులలో నీరు తోడుకొంటూంటే ఆ గ్రామాలలోని పెత్తందార్లు వారిని దౌర్జన్యం చేసిన మూలముగా వారు గ్రామాలు

వదలిపెట్టిన పరిస్థితులుకూడా ఉన్నవి. ఆచరణలో అస్పృశ్యతా నివారణ జరిగేటట్లు చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి (హైదరాబాదుఈస్ట్:-) అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన Social Welfare మరియు Excise demandsను బలపరుస్తూ కొన్ని సూచనలు తమ ముందు పెట్టదలచుకున్నాను. హరిజన గిరిజన వెనకబడ్డ జన, వీటన్నిటి సంక్షేమం అన్నమాట స్వతంత్రం రాగానే మన పెద్ద నాయకులు ఈజాతుల నన్నిటిని బాగుపరచాలని ఒక పథకం వేసి చాలమంచిగా నెరవేర్చారు. ప్రతి Stateలో ఈ జాతులకు కొన్ని మేళ్ళు చేయాలని మంచి విధానంతో దానిని నెరవేర్చుకుంటూ వచ్చారు. ఇళ్ళు, బావులు విద్యా సౌకర్యాలు 60,61 వరకు బాగా జరిగిపోయినాయి. ఒక సోదరుడు మాట్లాడుతూ ఎడ్లు యిచ్చినాక, దానిని అప్పుగా చెల్లించుకున్నారు అన్నారు. అక్కడ ఎట్లా చెల్లించుకున్నారో నాకు తెలియదు. నా నియోజకవర్గంలో 400 ఎడ్లు ఊరికనే హరిజనులకు యిప్పించడమైనది. వాళ్ళు వాటితో వ్యవసాయం చేసుకుంటున్నారు. భూమి సంగతి Social Welfareకు సంబంధంలేదు. అది రెవెన్యూకు సంబంధం ఉన్నది కాబట్టి, రెవెన్యూ వారే ఏర్పాటుచేస్తున్నారు. నా నియోజకవర్గంలో 700 యిళ్ళు కట్టుకోవడం జరిగింది. Schools బావులు, మిషన్‌లు, ఈ విధంగా మంచిగానే పనులు చేసుకుంటూ ఉన్నాము. మొదలు రు. 700 యిచ్చినారు. తరువాత రు. 500 యిచ్చినారు ఇప్పుడు సమితుల దగ్గరకు వచ్చిన తరువాత 300 అయింది. 62లో సమితుల దగ్గరకు వచ్చింది. దానిని వివరించుకుంటే బాగా ఉండదేమో మంత్రిగారి దృష్టికి తేవాలి కాబట్టి చెప్పక తప్పదు అనుకుంటున్నాము. నిన్న కొందరు సభ్యులు మాట్లాడుతూ అంతా హరిజనులకే చేస్తున్నారు, విద్యలేకున్నా వాళ్ళకే యిస్తున్నారు, విద్యాహీనులు అధికారంలో కూర్చుంటే ఎట్లా నడుస్తుంది అన్నారు. హరిజనుడు ఏది లేకున్నా హీనుడే. ఉన్నా హీనుడే. గజిటెడ్ ఆఫీసరు అయినా హీనుడే. ఏమి లేనివాళ్ళు పెద్ద జాతివాళ్ళు కొందరు ఉన్నారు. మమ్మలను చూపిస్తే వాళ్ళను కూడ మేము చూపవచ్చుగదా! ఏమిలేనివారు ఏ సిఫార్సుల మీదనో telephoneల ద్వారానో పెద్దపెద్ద ఆఫీసరులయి కూర్చున్నారు. వాళ్ళు ఏపాటి నడిపిస్తున్నారు అని అడగక తప్పదు. అటువంటి వాళ్ళను తీసి చూపించాలంటేకూడ చూపిస్తాము మాకు యిచ్చినది ఏమిలేదు. ఆ సంజీవయ్య మా మెడకు ఒకతాడువేసి పోయినాడు. G. O. ప్రకారంగా మాకు యిచ్చినదిలేదు మేము తీసుకున్నదిలేదు. మాటమటుకు వచ్చినది విద్య లేని హరిజనులను అధికారాలలో పెడుతున్నారని. ఎక్కడ పెట్టినారు? చూపించండి ఫలానాచోట విద్యలేని హరిజనులను పెట్టినట్లుగా చూపించండి ఒప్పుకుని తలవంచు

కుంటాము. అసెంబ్లీలో అనే అధికారం ఉన్నది కాబట్టి ఎట్లా అంటే అట్లా అనడం బాగుండదు. విద్యలేని వాళ్ళు దొంగలు త్రాగుతున్నారు వాళ్ళు, అంటే త్రాగేది అంతామేమేనా? త్రాగేవాళ్ళు ఎంతమంది ఉన్నారు? బుడ్లకు బుడ్లు, కుండలకు కుండలు యిండ్లలో పెట్టుకొని త్రాగేవాళ్ళు ఉన్నారు. రెండు అణాలు, నాలుగు అణాలు త్రాగితే, సడక్‌లో త్రాగుతాడు కాబట్టి త్రాగుతారు అంటారు. ఒక సభ్యుడు మాట్లాడుతూ పిల్లలు ఎక్కువ మంది ఉన్నారు అన్నారు. హరిజనులు ఆరోగ్యవంతులు. ప్రొద్దునలేచి శ్రమపడతారు. భార్యభర్తలు నిష్ట నియమంగా ఉంటారు. కాబట్టి వారికి అధిక సంతానం ఉన్నదని ఒప్పుకోక తప్పదు. దవాఖానాలకు డాక్టర్ల దగ్గరకుపోయి మందులకు నూరులకు డబ్బు పెట్టుకొని ఆరోగ్యం పాడుచేసుకునే వారు కాను. కాబట్టి వారికి సంతానం అధికంగా ఉన్నది. అయితే ఆ సంతానాన్ని ప్రభుత్వం ఏమి పెంచడం లేదు. కష్టపడి గంజి, అంబలి, ఆకులు అలములు తినిపించి వారు తమ సంతానాన్ని పెంచుకుంటున్నారు. మాకందరికి అక్షరములే రాకుండా ఉంటే. Social Service వచ్చినాకనే చదువుకొన్నారని ఒకరు అన్నారు. వారు ఏ ధోరణిలో అన్నారో! ఆంధ్రలో అట్లా అయి ఉండవచ్చు తెలంగాణాలో సైజాఫ్ ఒక కోటి రూపాయలు Nizam Trust Fund గా హరిజనులకయిస్తే మేము అక్షరములు మొదలుపెట్టి ఆంధ్ర ప్రదేశ్ వచ్చేటప్పటికి B. A. M. A. లు కూడ అయినాము. ఇప్పుడు ఎక్కడైతే headmasters వేరే జాతి వాళ్ళు ఉంటారో అక్కడ ఫారాలు విషయం Director గారి దృష్టికి తెచ్చినాము. 10 మంది పిల్లలు ఉంటే రెండు ఫారాలు పంపితే పంపుతారు. లేకుంటే లేదు. ఫలానా పిల్లలకు డబ్బులేదు అంటే మేము ఏమి చేయాలమ్మా, ఇక్కడకు ఫారాలు రాలేదు అంటారు. అక్కడకుపోయి అడిగితే ప్రత్యేకంగా నాకు Staff యిచ్చినారా, నాకు తీరితే పంపుతాను లేకపోతే లేదు, మీ Social Service వాళ్ళను ఒక staff పెట్టుకోమను. ఇక్కడేమీ ఫారాలు fill up చేసి పంపడానికి మమ్మల్ని అడగనవసరంలేదు అని Headmasters మాట్లాడుతారు. ఎంతమంది హరిజనుల పిల్లలకు ఎన్ని కోట్లు, ఎన్ని లక్షలు రూపాయలు యిచ్చినారు? Scholarships అని లెక్కవేస్తే ఈ రెండు సంవత్సరాలనుంచి సున్న. ఈ సంవత్సరం క్రొత్తవి అసలే దొరకలేదు. డైరెక్టరుగారిని అడిగితే నన్ను ఏమి చెయ్యమన్నావమ్మా. Central Government డబ్బు పంపలేదు. మన State Government డబ్బు continue చేసినాము. నేను seniority చూసినాను, renewal యిచ్చినాను freshగా మటుకుతీసుకోడానికి వీలులేదు అంటారు. District Officerను అడిగితే నేను డైరక్టరుగారికి వ్రాసినాను. నన్ను ఏమి చేయమంటావు అని వారు అంటారు. వాళ్ళ దగ్గర డబ్బు లేకుంటే వాళ్ళను తిట్టి ఏమి లాభం? డబ్బు ఎక్కడనుంచి రావలసి యున్నది. హరి

జనోద్ధరణ కావాలనే భావం మనస్సులో పెట్టుకొని ఎక్కడనుంచి అయినా తెచ్చి దీనికి ఖర్చు పెడితేనే హరిజన సంక్షేమం జరుగుతుంది గాని ఏదో యిస్తున్నాము ఏడిచిన ముఖం తుడుస్తున్నాము అన్నట్లుగా ఉంటేమటుకు మాకు ఈ సంక్షేమం అవసరమే లేదు. ఇంతవరకు అయింది ఏదో అయింది. పెద్దపెద్ద ఆఫీసరులైనారు మేము M. L. A. లము అయినాము. మాకు తెల్లగుడ్లలు వచ్చినాయిచాలు. నడిపిస్తారా సక్రమంగా నడిపించండి లేకుంటే బొత్తిగా తీసివేయండి. భూమి పుట్టినప్పుడే మేము పుట్టినాము బ్రతక లేదా? ఎక్కువ majorityలో ఉన్నాము మేము. హరిజన, గిరిజన. క్రిందబడ్డజన, వెనకబడ్డజన, ముందరబడ్డజన, వీళ్ళందరిని చూస్తే ఎక్కువ majorityలో ఉన్నాము. చచ్చిపోలేదు. గంజిత్రాగి ఎట్లాగో బ్రతుకు తున్నాము. అక్కడ Christians ఎత్తుకపోయినారు. ఇక్కడ మహమ్మదీయులు ఎత్తుకపోయినారు. అయినా మేము majorityలోనే ఉన్నాము. వాళ్ళను ఎత్తుకపోకుండా ఉంటే ఇంకా బాగా ఉంటూ ఉంటిమి. ఎత్తుకపోయినా మా మెజారిటీ ఎప్పుడూ తగ్గలేదు. తగ్గదుకూడ. అయినా చేసేసంక్షేమాన్ని సక్రమంగా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. కొన్ని నిబంధనలు ఉన్నాయి. దీనికి యిక్కడ సిబ్బంది ఉన్నది ఒక ఆఫీసు ఉన్నది. ఒక Director ఉన్నారు. ఇవన్నీ ఉన్నప్పటికి వీళ్ళు డబ్బు తీసుకోవడం జిల్లాపరిషత్‌లకు యివ్వడం, ఆ డబ్బు తీసుకొనిపోయి అతనికి యిచ్చే అధికారమేగాని మెదిలే అధికారం మటుకు ఎవరికీలేదు. జిల్లాపరిషత్ Chairman గారి దయాదాక్షిణ్యంతో పోయేవాళ్ళకు పోయింది. సమితికి పోతుంది. ఆ సమితులలోకూడ దరఖాస్తులు ఉన్నా లేకపోయినా ఎవరికి యిచ్చినా యివ్వకున్నా వారికి ఇష్టమైన వారికి యిచ్చేస్తారు. Social Service వాళ్ళు ఒక నియమం పెట్టినారు. ఒక గ్రామంలో 5 ఇళ్ళకు తక్కువ కట్టవద్దు అని. Chairman గారి యిష్టం అయితే 50 యిళ్ళు 50 గ్రామాలలో కట్టుకుంటారు. నిజంగా 50 గ్రామాలలో యిళ్ళు కట్టబడ్డాయా లేదా? ఆ contractors ఎవరు? సమితి President, పంచాయితీ ప్రెసిడెంటులయొక్క చుట్టాలు, అన్నతమ్ములు. వాళ్ళు బ్రతకడం Supervisor గారికి 50 రూపాయలు జేబులో పెడితే ఆయనకూడ గమ్మున ఊరుకుంటాడు. అక్కడ బావి complete అని వ్రాయడం, ఎక్కడ complete అయిందయ్యా అని గుంజుకపోయి చూపించడంకూడ జరిగింది. హరిజనులకు అస్తి వచ్చినాయి ఎక్కడ వచ్చినాయి? ఎంత వరకు వచ్చినాయి? ఎక్కడ ఉన్న గొంగళి అక్కడనేఉన్నది. ఎంతమంది హరిజనులకు ఉద్యోగాలుయిచ్చినారు ఎంతమంది హరిజనులకు ఎన్ని కోట్ల యిళ్ళుకట్టినారు ఇళ్ళుకట్టిస్తే ఊరుబైట కట్టించినారు బావులు త్రవ్విస్తే మురికి కుంటల దగ్గర త్రవ్విస్తారు. ప్రతి సంవత్సరం దీనిమీద మాట్లాడడం జరుగుతోంది. సభ్యులు ఎవరికి తోచినట్లు వారు చెప్పడం జరుగుతోంది. కాని వాటి అమలు మటుకు ఏమీలేదు. మీరు అనేది అనండి. మేము

చేసేది మేముచేస్తాము అనే పద్ధతిలో ఉంటారు. పోయినసారి ముఖ్యమంత్రిగారు దయతో హరిజన సభ్యులందరిని కూర్చోబెట్టి, Director గారిని కూడ కూర్చోబెట్టి మీకు వచ్చిన యిబ్బందులు ఏమిటి అని అడిగినారు. ఫలానా యిబ్బందులు ఉన్నాయి, వీటిని తొలగిస్తేచాలు అన్నాము. అప్పుడు డైరక్టరుగారుకూడఉన్నారు. అసెంబ్లీ అయిన తరువాత నన్ను కలవండి ఏమైనా మార్పులు చేద్దాము అన్నారు. ఇంతవరకు మార్పులేదు. ఉన్నదికూడ సున్న అయింది. Scholarships అసలే సున్న చేసినారు. Vocational aid కూడ సున్న చేసినారు. ఈనాం భూములు వగైరాలలో ఎవరైన అపహరించుకుంటే కోర్టుకు పోవలసిఉంటే ప్రతిమనిషికి 50 రూపాయలు legal aid యిచ్చేది ఉండె. అదికూడ ఖతమ్ చేసినారు. Vocational aidను ఖతమ్ చేసినారు ఇండ్లకొరకు 200 రూపాయలు యిస్తున్నారు. అందులో 100 రూపాయలవరకు Supervisor జేబులోకి పోతాయి. ఇంకవచ్చేది 200, 250 రూపాయలు దానిలోకూడ వాళ్ళుతినివేయడం లేకపోతేవద్దు అని వదిలి వేయడం యివన్నీ జరుగుతున్నాయి. ఈ యిబ్బందు లన్నిటిని ఎవరికి చెప్పుకోవాలి అసెంబ్లీలో చెప్పుకుంటే ఆఫ్ బార్ లలో రావాలి అని చెపుతారు అంటారు. పార్టీలో చెప్పుకుంటే వినరు. Director గారికి చెపితే నేను ఏమిచేయాలమ్మా డబ్బు ఉంటే నేను యివ్వనా అంటారు. కనుక ఎవరిని అని లాభంలేదు అని గమ్మున ఊరుకోవడం జరుగుతోంది. Beggar homes నడిపిస్తున్నారు. అప్పుడు డబ్బు బాగాఉండేది. శంకర్ దేవ్ గారు, రామకిషన్ రావుగారు వాళ్ళంతా centre కోరుతున్నది కాబట్టి పెట్టాలని పెట్టారు. దానికి కొన్నివేలు ఖర్చు అవుతున్నాయి. ఈ పరిస్థితులలో beggar homes మనకు అవసరంలేదనుకుంటాను. Beggars రోడ్డు వెంబడి బిచ్చం అడుక్కుంటూ ఉంటారు రాత్రిపోయి అక్కడతిని పడుకుంటారు. మనకు అవి అవసరం లేదు. Women welfare ఉన్నది. కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. కొందరు స్త్రీలు బాగు పడుతున్నారు. కొందరు విద్యావంతులు అవుతున్నారు. వాళ్ళ కాళ్ళపైన వాళ్ళు నిలబడుతున్నారు. కనుక వాటికి అభ్యంతరంలేదు. కాని ఈ beggar homes అనవసరం ఆ పోయిన సంవత్సరం చెప్పాము. ఈ సంవత్సరంకూడ చెపుతున్నాము. ఆ డబ్బును విద్యార్థులపైన ఖర్చుపెడితే బాగా ఉంటుంది. పిల్లలకు hostelలో admission యిచ్చి నప్పుడే పుస్తకాలడబ్బుకూడ యిచ్చేటట్లుచూస్తే చాలబాగా ఉంటుంది.

అధ్యక్షా, ఇంకా నేను ఎక్కువ విషయాలు చెప్పదలచుకొనడంలేదు. ఎక్సయిజ్ డిమాండుకు సంబంధించిమాత్రం రెండు సంగతులు చెబుతాను. ఈ రెండు పద్దులుకూడ కలిసివచ్చాయికాబట్టి ఒకసారే వాటికి సంబంధించిన విషయాలు చెప్పడం అవసరంగా నేను భావిస్తూ ఈ అవకాశాన్ని తీసుకుంటున్నాను. కాని, తీరా చెప్పబోయేసరికి ఏమి చెప్పాలో మాత్రం నాకు అర్థంకావడంలేదు. వేలు మనదే కన్ను మనదే. ఇంటింటా

ఈ నాడు గుడుంబా దుకాణాలు వెలిశాయి. రాత్రింబగళ్ళు తన్నుకుంటూ వుంటారు. నారాయణగూడాలో మా యింటిముందు వాళ్ళు అన్నారు కాని, అక్కడవచ్చి రాత్రింబగళ్ళు గొడవచేస్తూ వుంటారు. తమకుకూడా అక్కడ ఎలావుండేదీ తెలుసు. ఇంటిలో ప్రవేశించి గలాటా చేస్తూవుంటారు. ఆడవాళ్ళు వుంటారు. ఈ విధమైన గలాటను మాత్రం అరికట్టడానికి పోలీసువారు పూనుకోరు. అమ్మేవారు డబ్బులు యిస్తూ వుంటారు కాబట్టి వారినేమీ అనరు పోలీసులు. వస్తున్నారని తెలియగానే వారు వచ్చి చెప్పేస్తారు. అంతేగాక సుమిత్రాదేవి షికాయత్ చేసిందంటారు. ఇది ఈ విధంగా సాగవలసిందేనా, దీనిని ఆపడానికి మన ప్రభుత్వంవద్ద బలమేలేదా! అని అడుగుతున్నాను. చిన్నపిల్లలు సైతం త్రాగి లొల్లిచేస్తూ వుంటారుగా? ఇంటింటికి నారాయణగూడాలో గుడుంబా వెలిసింది. రోజురోజుకు దెబ్బలాటలు ఎక్కువ అయిపోతున్నాయి. దీనిని గూర్చి ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంక సాల్వెన్సీ సర్టిఫికేట్సుగూర్చి చెప్పవలసివున్నది. రెండువేలు జాయెదాద్ వుంటే అతనికి ఇరవైవేల సర్టిఫికేట్ ఎలా దొరుకుతుందో అర్థం కావడంలేదు. హఠాత్తుగా వచ్చినప్పుడు తన అన్ననో, తమ్ముడినో నిలబెట్టి తీసుకుంటాడు. ఈ విషయాన్నికూడ ఆలోచించవలసిందిగా ప్రభుత్వానికి మనవిచేస్తూ ఈ పద్దుపై మాట్లాడడానికి నాకు అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సైదయ్య (గజ్వేల్):— అధ్యక్షా, ఈ సమయములో మెదక జిల్లాకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వద్వష్టికి తీసుకురావలయునను కుంటున్నాను. హరిజనులకు కావలసిన అప్పులు, బావులు త్రవ్వుకొనడానికి, యితర సౌకర్యాలు చేసుకొనడానికి యిస్తున్నామని ప్రభుత్వం అంకెలు చూపిస్తుంది. హరిజనులకు ఇళ్ళు కట్టుకొనడానికి లక్షలు ఖర్చుపెడుతున్నామని ప్రభుత్వం చెబుతుంది. ఇంకా అనేక రకాలుగా వారి అభివృద్ధికి అవసరమైన పథకాలు వేస్తున్నామనికూడ ప్రభుత్వం అంటుంది. కాని ఒకసారి ఎవరైనా పల్లెలకువెళ్ళిచూస్తే ఆచరణలో వారి అభివృద్ధి కొరకు ఎంతపని జరుగుతున్నదో తెలుస్తుంది. బావులు సగం వరకు త్రవ్వి అలాగే వుంచేస్తారు. అందులో కుక్కలు, పందులు పడి చస్తున్నాయితప్ప నీళ్ళు తోడుకొనడానికి ఉపయోగపడడంలేదు. అసలు కొన్ని గ్రామాలకు ఆ విధంగా త్రవ్వడంకూడ వుండదు. గజ్వేలు తాలూకాలోని నాలుగు గ్రామాలలో హరిజనులకు భూములు యివ్వడానికి ప్రయత్నించారు. వారు నాగలి కట్టుకుని ఆ భూములలోకి వెళ్ళబోతే పోలీసులువచ్చి పట్టుకొని కచేరీలకు తీసుకువెడుతున్నారు. ఈ విధంగా ఎన్నో అన్యాయాలు జరుగు

తున్నాయి. ఇవి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడంలేదు. మెదక్ జిల్లాలో చాలా ఇళ్ళు కాలిపోయాయి. వారికి ఏ విధమైన సహాయం జరగలేదు. వారికి చదువుమాట అటుంచి, తినడానికి తిండికూడ లేక ఉపవాసాలుచేస్తూ ఎంతో బాధపడుతున్నారు. చెప్పుకుందామన్నా దిక్కు కనిపించడంలేదు. హైదరాబాదులో అనేక బిల్డింగులు కడుతున్నారుతప్ప గ్రామాలలో హరిజనులకు కాలనీలను ఏర్పాటు చేయడానికి మాత్రం ప్రయత్నించడంలేదు. వారికి బట్టలులేవు, పాతలు లేవు. ఇళ్ళు కాలిపోతే సహాయం చేసేవారు లేరు. కానీ, ఎక్కడ ఖర్చు పెడుతున్నారో మాత్రం తెలియడంలేదు. మెదక్ జిల్లాలో గజ్వేలు తాలూకా చాల వెనుకబడిన ప్రాంతం. అక్కడ చాలా గ్రామాలలో ఎలక్ట్రిసిటీలేదు. పత్రికాల్వలు వున్నా ఉపయోగపడే స్థితిలోలేవు. రైతులు ఎంతో కష్టపడి బావులక్రింద నే వ్యవసాయం చేసుకొనవలసి వస్తున్నది.

6 ఎడ్లుపెట్టి వ్యవసాయంచేస్తే నాలుగు ఎడ్లుమాత్రం మిగులుతాయి. రెండుఎడ్లు పోతాయి. నేను బీదవాడను, అన్ని పనులు చేసినవాడను, బీదప్రజలు కష్టాలు నాకు తెలుసు. అక్కడ చాల అన్యాయమైన పరిస్థితి ఉంది. మా తాలూకాకు సహాయం చేయవలసిందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట):—అధ్యక్షా, ఆబ్కారీ మద్యనిషేధ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంవారు ఆంధ్రలో ఎరుకల, ఏనాది, సుగాలీలను షెడ్యూల్డు ట్రైబ్స్‌లో చేర్చినందుకు షెడ్యూల్డు ట్రైబ్స్ తరపున హృదయపూర్వకమైన నమస్కారములర్పిస్తున్నాను. మన రాష్ట్ర గవర్నమెంటు తెలంగాణాలోవున్న ఎరుకల, ఏనాది, సుగాలీల వారినికూడ షెడ్యూల్డు ట్రైబ్స్‌లో చేర్చవలసిందిగా కేంద్ర గవర్నమెంటుకు రికమెండ్ చేయగా—దానికి ప్రతిఫలంగా—ఇప్పుడున్న షెడ్యూల్డు ట్రైబ్స్‌వారినికూడ ట్రైబ్స్‌నుంచి ఎందుకు తొలగించకూడదు అని రాష్ట్ర గవర్నమెంటును అడిగినట్లు తెలుస్తోంది. ఎరుకుల వారి భాషకు వ్రాతలేదు. ఏనాదివారి భాషకు వ్రాతలేదు. అట్లాగే సుగాలీవారి భాషకు కూడ వ్రాతలేదు. వారెవరూకూడ ఒకచోట వుండేవారుకాదు. గాడిదలతో సామానులు మోసుకుపోతూ అక్కడక్కడ తిరుగుతూ జీవిస్తుంటారు. విద్యలేక, ఉద్యోగాలు లేక నానా విధాల యిబ్బందులు పడుతున్న షెడ్యూల్డు ట్రైబ్స్‌ను ఎందుకు తొలగించకూడదు అని అడగడం విచారకరం. ఇంకా పదిహేను ప్రణాళికలవరకుకూడ ఆంధ్రలో వున్న షెడ్యూల్డు ట్రైబ్స్‌ను అట్లాగే వుంచవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వంవారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరగలందులకు నేను కోరుతున్నాను. ఇద్దరు బీదవాళ్ళు ఆకలితో అన్నం పెట్టమని కోరితే ఒకనికి విస్తరివేసి అన్నంపెట్టి, రెండవవానికి అన్నములేదని విస్తరిలాగి

అవతలవేసినట్లున్నది ఈ పద్ధతి. షెడ్యూల్డు జాతులు, కులాలు, విముక్తజాతులు, వెనుక బడ్డ వర్గాలవారు—వీరి సంక్షేమం నిమిత్తం 62—63 సంవత్సరంలో 3 కోట్ల 55 లక్షల 89 వేల రూపాయలు ఖర్చుచేశారు. ఈ సంవత్సరం, 63-64లో 3 కోట్ల 33 లక్షల 96 వేల 700 రూపాయలున్నది. 24 లక్షల 92 వేల, 300 రూపాయల తరుగుతున్నది. ఇది చాల అన్యాయం. ఇంత తక్కువగా కేటాయించడంవల్ల మా జాతుల అభివృద్ధికి యిబ్బంది కలుగుతుంది. దాదాపు 5 కోట్ల రూపాయలైనా కేటాయించవలసిందిగా అధ్యక్షులద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 1961 జనాభా లెక్కలప్రకారం 13 లక్షల 24 వేల 368 మంది షెడ్యూల్డు ట్రైబ్స్‌వారం వున్నాము. వారి అభివృద్ధికి కావలసిన వివరం:— ఉండుటకు యిల్లు, త్రాగుటకు నీరు, ఆరోగ్యం, విద్య, ఉద్యోగాలు, భూమి వున్నవారికి ఎడ్లు, బళ్ళు, నాగళ్ళు, ఆర్థులు, విత్తనాలు వగైరా సబ్సిడీగా యివ్వవలయును. వృత్తిపన్ను లేకుండా ఎరుకలవారికి వెదురు, ఈత చువ్వల కొరకు కుటుంబం ఒక్కంటికి నూరు రూపాయలుయిచ్చి అల్లుకొనే ఏర్పాటు చేయించవలెను. ఏనాది వారికి చేపలుపట్టే వలలు సబ్సిడీగా యివ్వవలెను. సుగాలీవారికి గొగునార, జనపనార సబ్సిడీగా యివ్వవలెను. ఇందుకుగాను కుటుంబమునకు నూరు రూపాయలు యివ్వవలసివుంటుంది. 62-63 సంవత్సరానికి 200 ఇళ్ళకు, 25 బావులకు, ఒక లక్షా 50 వేలు కేటాయించారు. 63—64లో యిళ్ళకు, బావులకు ఒక లక్ష రూపాయలు మాత్రమే కేటాయించారు. ఇది తీరనిలోటు. 13,24,368 జనాభా కలిగివుంటే యిళ్ళకు, బావులకు ఒక లక్షయిస్తే 20 జిల్లాలలో ఎంతమందికి ఎంతవస్తుందో, ఎన్ని యిళ్ళకు వస్తుందో, ఎవరికి అభివృద్ధి కలుగుతుందో ఆలోచించాలి. కనీసం మూడు లక్ష లైనా యిళ్ళు కట్టుకోడానికి, బావులకు కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరు తున్నాను.

శ్రీ బి. ధర్మభిక్షం (నల్‌గొండ):- అధ్యక్షా, ప్రొహిబిషను శాఖామాత్యులు వారికివున్న ఇతర శాఖలకు సంబంధించిన పద్దులన్నీ కలిపి పెట్టారు. అందువల్ల వివరాలు చెప్పడంలో మాకు కొంత యిబ్బందిగా వున్నది. సోషల్ వెల్‌ఫేర్ గురించి అందరూ మాట్లాడడానికి ప్రయత్నించడంవల్ల ఎక్సయిజ్ గురించి, ప్రొహిబిషను గురించి చెప్ప డానికి అవకాశం తక్కువగా వుంది. ప్రొహిబిషను తీసేయడానికి ప్రభుత్వం ఒప్పుకోక పోయినా ఆంధ్రప్రాంతంలో నీరా సొసైటీలు పెట్టి అధనంగా నాలుగుకోట్ల రూపాయలు సంపాదించుకుంటామని ప్రకటించడం ఒక తెలివిగలపని అని యీ సందర్భంలో చెప్పక తప్పదు. ఈ విషయంలో ప్రభుత్వానికి కైంటిమెంటల్ ఫీలింగ్స్ వున్నట్లు కనిపిస్తోంది. ఒకసారి మద్యనిషేధం చేసినతరువాత మళ్ళా ఎట్లా రద్దుచేయ్యాలి అని వారు అనుమాన పడుతున్నట్లు కనుపిస్తోంది. ఇది చాల తప్పు పద్ధతి. విశ్వనాథంగారు చెప్పినట్లుగా

ప్రొహిబిషను పాలసీనే కంప్లీట్‌గా మార్చవలసిన అవసరం వుందని చెబుతున్నాను. ప్రొహిబిషను రద్దుచేయాలని మేము అంటే అందరు కల్లు, సారాయి త్రాగాలని మా ఉద్దేశమని ఎవరూ అనుకోవలసిన అవసరంలేదు. ఈనాడున్న పరిస్థితులలో ప్రొహిబిషను అమలు పెట్టలేరు. నేడున్న ఆర్థిక సామాజిక పరిస్థితులలో యిది అసంభవం. త్రాగుడు మానండి, త్రాగితే జైలులో పెట్టుతాము, శిక్షిస్తాము అనే బదులు ప్రజలను ఎడ్యుకేట్ చేయడంద్వారా మన ఆశయాన్ని సాధించాలనితప్ప మరొకటి లేదు.

రెండవది మనంచూస్తూనే ఉన్నాము. మద్యపాననిషేధం అమలులోఉన్న ప్రాంతాలలో శాసనోల్లంఘనం బ్రహ్మాండంగా జరగడం అలవాటుగా మారింది అనేది ప్రభుత్వమే అంగీకరిస్తుంది. ప్రభుత్వం తీసుకున్న చర్యలద్వారా జరుపుతున్న దాడులద్వారా ఇది స్పష్టంగా తెలుస్తుంది. ఈపద్ధతిని వదలుకుని ప్రజలను educate చేయడంద్వారా ఈపద్ధు divert చేయాలని కోరుతున్నాను. ప్రజలను జైలులోపెట్టి మద్యపాన నిషేధ చట్టాలు అమలుచేసేబదులు ప్రచారపద్ధతులద్వారా సారాయివల్ల ఈనష్టం ఉంటుందని educate చేయవచ్చును. అదేపద్ధతిని విదేశాలలో అవలంబిస్తున్నట్లు పత్రికలలో చదివే ఉంటారు. జెకోస్లేవేకియాలో ఏపద్ధతిని అవలంభిస్తున్నారో 30-12-62 తేదీనాటి Sunday Standard పత్రికలో ఒక వ్యాసము వచ్చింది. దానిప్రకారం చట్టాలను అమలుచేసి లక్షలు ఖర్చుచేసి కుటుంబాలను చెదరగొట్టడంద్వారా ప్రొహిబిషన్‌ను అమలు చేయలేము; ఆడబ్బును ప్రచారానికి social and cultural activitiesకు ఖర్చుచేస్తే మంచిఫలితం వస్తుందని స్పష్టం అవుతుంది. Fruit Drinks, soft drinks అనే పద్ధతిని అవలంబించి 1961 నుంచి 1965వ సంవత్సరానికి 40% increase సాధించారు. మొన్ననే మా పార్టీ ఆఫీసుపై దుకాణాలు పెట్టారని అమ్ముతున్నారని దాడి జరిగితే firing జరిగితే ప్రాణంకూడా బలిఅయినట్లు వార్తవచ్చింది. ఇది ఎంత విచారకరమైన విషయమో ఆలోచించవలసి ఉన్నది. ప్రభుత్వం నాలుగుకోట్ల ఆదాయానికై జిల్లాకు 100, 150 దుకాణాలు ఇవ్వడంద్వారా సమస్య పరిష్కారంకాదు. నీరా సొసైటీలు ప్రతిగ్రామంలోను ఇవ్వాలి. అందుకు అవసరమైన పథకం వేయాలి. ఆ పథకం వేసినపుడు ఎంతడబ్బు ఖర్చు అవుతుందని చూడవలసిన అవసరం లేదు. దానిని అమలులో పెట్టడానికి పూనుకోవాలని చెప్పదలచాను. ఆదుకాణాలను హరాజు వేస్తారని ప్రకటించారు. హరాజు వేయడమనేది మంచిపనికాదు. ఇదివరకు వలెనే tappers societies కు ఇస్తే బాగుంటుంది. ఈవృత్తితో సంబంధంలేని వారిని మరొక రకంగా ఈవృత్తిలో ప్రవేశపెట్టడానికి హరాజుపద్ధతి దారితీస్తుందని తప్ప మరొకటికాదు. ప్రభుత్వం సాధ్యమైనంతవరకు "జిల్లాలలోను అప్లికేషన్‌తో నిమిత్తంలేకుండా అన్ని

ప్రధాన కేంద్రాలలోను నీరా దుకాణాలు తెరవడానికి లైసెన్సులు ఇవ్వాలి. మద్య పాన నిషేధం పాలసీని సంపూర్ణంగా వదలిపెట్టడానికి సిద్ధపడాలి. తెలంగాణా సొసైటీల విషయం మాట్లాడుతాను. మంత్రిగారి లెక్కలలో చాలా వివరాలున్నాయి. తెలంగాణా ప్రాంతంలోని ముస్తాజరు విధానాన్ని కంట్రాక్టుపద్ధతినిపోగొట్టి tappers' co-operative societies పెడతామని ప్రకటించారు. 1957–58లో ఇది మొదలు పెడితే 1963లో ఇపుడు మనం ప్రవేశిస్తే 1012 దుకాణాలు సహకారసంఘాలకు allot చేసామని చెప్పారు ఇంకా అయిదువేలకు పైగా దుకాణాలున్నాయి. ఈలెక్క ప్రకారం పోతే వెయ్యిదుకాణాలకు ఆరు సంవత్సరాలు పట్టింది. అయిదువేలు దుకాణాలు ఇవ్వడానికి 30 సంవత్సరాలు పడుతుందన్నమాట. అప్పారావుగారు మంత్రి అయినతరువాత ప్రభుత్వం తాబేలు నడక అనుసరిస్తూ cooperative movement దెబ్బతింటోంది. తెలంగాణా రీజనియల్ కమిటీ ఒక తీర్మానం చేసినది. తెలంగాణా అంతా సహకార సంఘాలు కావాలని తీర్మానం చేశారు. ఉన్న గ్రామాలన్నింటికి సహకార సంఘాలు ఇవ్వాలని ఈ సందర్భంలో కోరుతున్నాను. Excise arrears విషయం హైదరాబాదు, మెదక్, నల్గొండజిల్లాలలో స్పెషల్ స్టాఫ్‌ను పెట్టి వసూలు చేయగా, 366 లక్షలు రావలసి ఉంటే 299 లక్షలవరకు మిగిలేఉంది. కోటికి పైగా వసూలు చేస్తారేమో. దానికి 20–30 లక్షలవరకైనా ఖర్చు అయివుంటుంది. నేను వివరాలు చూడలేదు. అధ్యక్షా, ఈరకంగా ఇన్ని సంవత్సరాలనుంచి ప్రత్యేకమైన staff పెట్టి వసూలుచేయడంవల్ల ఏగ్రామంలోనైనా పేదవానినుంచి వసూలు చేశారు. మిగతావారు లక్షలు బాకీ ఉన్నవారు. మేము అసలువాళ్ళం కాదని హైకోర్టులో రిట్ వేశారు. పెండింగ్‌లో ఉన్నాయి. పాలసీ నిర్ణయించండి. 1947–48 నుంచి 1951–52 వరకు రజాకారు period లోని అప్పులున్నాయి. దానికి total గా మాఫీ ఇవ్వండి. తరువాత వాటిని పేదవారికి మాఫీలు ఇచ్చి చెల్లించేవారినుంచి వసూలుచేయాలన్న సందర్భాలలో శాసనసభలో ప్రకటించాము. కనిపించిన వారినుంచి వసూలుచేయడంలో పేదవారు harass చేయబడ్డారు. పెద్ద దేశముఖ్‌లు, landlords escape అయినారు. రెండుకోట్ల రూపాయలు వసూలు కావాలంటే వారు ఇవ్వవలసిన డబ్బు అది. ఆవివరాలన్నీ శాసనసభముందు పెడితే బాగుంటుంది. ఎవరెవరు ఎంత బాకీ ఉన్నారో తెలుపక పోవడం భాగాలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. శాంతయ్య (పాలేరు):– అధ్యక్షా, గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. మనకు స్వరాజ్యం వచ్చి 15 సంవత్సరాలు మాత్రమే అయినది. కొంత అభివృద్ధిని సాధించు

కున్నాము. మనరాష్ట్రంలో హరిజన, గిరిజన, తదితర వెనుకబడ్డ జాతులకు 821 హాస్టల్సుమాత్రం ఉన్నాయి. ఇంగులో సుమారు 17 వేలమంది బాలబాలికలు విద్యను అభ్యసిస్తున్నారు వారుమాత్రమే కాకుండా బైటనుంచి వచ్చే బాలబాలికలకు కూడా ప్రభుత్వం స్కాలర్‌షిప్పులు ఇస్తూ వారియొక్క విద్యాభివృద్ధికొరకు ఎంతో తోడ్పడుతున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కాని ఈహాస్టల్సులో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి. హాస్టలు గ్రాంటు పదినెలలకు మాత్రమే ఇస్తున్నారు. న్యూల్సుతో పాటే హాస్టలును తెరువలేకపోతున్నారు. జూన్‌లో న్యూల్సు తెరిస్తే జూలైలో హాస్టలును తెరుస్తున్నారు. ఈకారణంచేత ఈవిద్యార్థుల తలిదండ్రులు విద్యా విజ్ఞానాలు లేనివారవడంచేత పిల్లలు సకాలంలో బడికి రాక హాస్టలులో వసతులులేక ఎక్కువసంఖ్యలో fail అవుతున్నారు. వారికి దొరికే స్కాలర్‌షిప్పులు సకాలంలో దొరకడంలేదు. న్యూలును వదలిపెట్టి వెళ్ళే సమయంలో స్కాలర్‌షిప్పు వస్తుంది. పుస్తకాలకు డబ్బు, స్కాలర్‌షిప్పులు బైటనుంచి వచ్చే విద్యార్థులకు సకాలంలో లభించడంలేదు. విద్యావిధానంలో హరిజనులు ముందుకు రావాలంటే రాజధానిలో ఉండే షెడ్యూల్డుకులాల హాస్టల్సులో ఇంజనీరింగు మెడిసను చదివే విద్యార్థులకు వసతులు చాలా తక్కువగా ఉన్నాయి. అయిదారు సంవత్సరాలనుంచి హైదరాబాదుకు వస్తూచూస్తూఉన్నాను. ఎప్పుడుచూసినా 50 మందికంటె ఒక పిల్లవాడుకూడా ఎక్కువ లేదు. ఎక్కువసీట్లు లేనికారణంచేత బయటిప్రాంతంనుంచివచ్చి ఉన్నతవిద్యను అభ్యసించలేక వెనక్కుతిరిగి పోవడం జరుగుతున్నది. అట్టి విద్యార్థులకు మెడిసనుకి సంబంధించిన పుస్తకాలుగాని ఇంజనీరింగుకి సంబంధించిన పుస్తకాలుగాని లైబ్రరీలో ఏర్పాటు చేస్తే చక్కగా చదువుకొని వారుకూడా మంచి డాక్టర్లుగా ఇంజనీర్లుగా తయారై మంచి సౌకర్యాలుపొందే అవకాశాలున్నాయి. కనుక ఇట్లాంటి సౌకర్యాలు కలిగించుటకుగాను ఈ సంవత్సరంనుంచి అయినా రాజధానిలో సుమారు వందమందిని తయారు చేయడానికి అయినా హాస్టలు వసతులు కలిగించడానికి ప్రభుత్వం తోడ్పడుతుందని ఆశిస్తున్నాను. తెలంగాణాలో కొంతమంది పేర్లు షెడ్యూలు జాతులలోలేవు. లంబాడీలు, సుగాలీలు, ఎరుకలు, ఏనాదులును షెడ్యూల్డు జాతులలో చేర్చుకోనందున తెలంగాణాప్రాంతంలో ఇబ్బందులున్నాయి. వరంగల్లుజిల్లాలో ఒక లంబాడీహాస్టలులో 50 మంది విద్యార్థులుంటే 15 మందికి కూడా స్కాలర్‌షిప్పులు దొరకడంలేదు. వారు షెడ్యూల్డు జాతులలో లేని కారణంచేత ఇబ్బందిపడ్డారు. ఖమ్మంజిల్లాలో లంబాడీ బాలిక మెడిసను చదువుతున్న ఆమెకు ఇలాంటి స్కాలర్‌షిప్పు దొరకాలంటే కష్టం. ఆమె కష్టపడి ఫస్టుమార్కు తెచ్చుకున్నందువల్ల మెరిట్ స్కాలర్‌షిప్పుమాత్రం దొరుకుతున్నది. గాని బీదతనంకు సంబంధించినది దొరకలేదు. అందుచేత వారిని షెడ్యూల్డు

జాతులలో చేర్చాలి. వెనుకబడిన తరగతులవారికి పిల్లలకు హాస్టలువసతులు. స్కాలర్ షిప్పులు, పుస్తకాలు, పరీక్షఫీజు ప్రభుత్వం యిచ్చి తోడ్పడుతుందని ఆశిస్తున్నాను. తెలంగాణాలోను ఆంధ్రలోను నాలుగేసి జైల్బలు జిల్లాలున్నవి. తెలంగాణాలోఉండే జైల్బలు ఏరియాలో మాత్రం ఖర్చుకావడంలేదు. పోయిన డివిజనల్ కమిటీలో నేను కొన్ని లెక్కలు తెలుసుకున్నాను. 1960-61 సంవత్సరంలో 50 లక్షలు మొత్తం శాంక్షను ఉన్నది. ఆంధ్రప్రాంతంలో నాలుగుజిల్లాలకు 33 లక్షలు ఖర్చయితే తెలంగాణాలో 2 లక్షలు మాత్రమే జైల్బలుకి ఖర్చయినది. తెలంగాణాప్రాంతంలో ఉన్న జైల్బలు ఏరియాని ఏజన్సీ ఏరియాగా గుర్తించని కారణంగా అవకతవకలు జరుగుతున్నయని భావిస్తున్నాది. ఆంధ్రఏజన్సీ ప్రాంతంలో జరుగుతున్నట్లు తెలంగాణాలో కూడా colonization, రోడ్సు మొదలగు సౌకర్యాలు లభింపజేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అయితే అవాంతర పరిస్థితులవల్ల సాంఘిక సంక్షేమానికి డబ్బు తగ్గించడం సబబుకాదని మనవిచేస్తున్నాను. మన ప్రణాళికలో 305 కోట్ల రూపాయలున్నవి. దానిలో 18% చొప్పున సాంఘిక సంక్షేమానికి ఖర్చుపెడితే అయిదు సంవత్సరాలలో అదనంగా 60 కోట్లు సాంఘికసంక్షేమానికి ఖర్చుపెట్టాలి. చైనా దురాక్రమణనుగాని అత్యవసర పరిస్థితులనుగాని ఎదుర్కొనాలంటే హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులను ముందుకు తెస్తేనే దేశాన్ని ముందుకి తీసుకొని పోగలుగుతాం. ప్రతిసంవత్సరం 12 కోట్ల రూపాయలు వరకు డిపార్ట్‌మెంటుమీద ఖర్చుచేసి ఆదిమ జాతుల, హరిజన, గిరిజనుల పురోభివృద్ధి చేయాలని ప్రభుత్వము దృష్టికి తెస్తూ తమకు నా హృదయపూర్వక నమస్కారాలతో శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : అధ్యక్షా, ఎక్సయిజు, సోషలు వెల్ఫేరు డిపార్ట్‌మెంటు, రెండూ కలుపుతూ చర్చకువచ్చినందువల్ల బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో చేసిన నిర్ణయం కాబట్టి ఇప్పుడు చెప్పేది ఏమీలేదు. కాలవ్యవధి లోపంవల్ల చెప్పవలసిన చాలా సమస్యలు చెప్పడానికి అవకాశంలేకుండా పోతున్నది. ప్రొహిబిషను సంబంధించినంతవరకు మన ప్రభుత్వంయొక్క పాలసీ అత్మవంచనకరమైన పాలసీ అని చెప్పకతప్పదు. అంగీకరిస్తున్నారు అందరూ. అంగీకరించడమే కాదు, సంతకాలుపెట్టి కాంగ్రెసు శాసనసభ్యులు, ఇదంతా విఫలం అయిపోయింది, నిరుపయోగం అయింది, రద్దుచేయండని చెప్పినమాట చెల్లకపోతే ఇది ప్రజాస్వామ్యమని భావించడం అంతకంటె తెలివితక్కువ మరొకటి ఉండదని మనవి చేస్తున్నాను. ఎవరో కేంద్రంలో ఒకరిద్దరు పెద్దమనుష్యులు పనికిరాదు, మేముచెప్పినట్లు 'సలామాలేకుం, అనే good boys లాగ behave చేస్తున్న శాసనసభక్రింద మార్చడం ప్రజాస్వామ్య

ధర్మానికి సూత్రానికి చాల ప్రమాదకరమని విరుద్ధమని మరొకసారి తమద్వారా మనవి చేస్తున్నాను. చేతకానిపని చేతకాదని చెప్పుకోవడంలో గౌరవం ఉంది. సభ్యత ఉంది. చేతకాదు పోతేపోనీ మేము అదే అన్నాం కనుక చేస్తున్నాం అంటే అది మూఢుల లక్షణమో, మొండిలక్షణమో తమరే ఆలోచించాలి. నేను దానినిగురించి ఎక్కువగా చెప్పవలసిన అవసరంలేదు. ఇప్పుడు tappersకి పాపం, 420 సొసైటీలు ఉన్నాయి. ఆంధ్రదేశంలో tappersకి పునర్‌వృత్తులు కల్పిస్తామన్నారు. చాలా సొసైటీలు సక్రమంగా ప్రవర్తించలేదని tappersను ఉద్ధరిసామని ఆక్ష నువేసిఎవరైనా అభిమానస్థులకు ఆదాయం కల్పించడానికి వేస్తున్న ఆక్ష నా, ఆ tappers కోసం వేస్తున్న ఆక్ష నా అని ఆత్మ పరీక్ష చేసుకోవలసినదని ప్రభుత్వాన్ని నేను వినయపూర్వకంగా కోరుతున్నాను. నిజంగా tappers మీద అభిమానం ఉంటే tappersకి సరాసరి లైసెన్సు యివ్వండి. Middle-men అక్కరలేదనుకున్నప్పుడు సొసైటీలో అన్యాయం జరుగుతున్నదంటే సొసైటీని రద్దుచేసే అధికారం ఉంది. వారు ఎందుకు విచారణ చేయరు ? ఈరోజు మార్కెటింగు సొసైటీలను క్రెడిట్ సొసైటీలను కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు మీద వస్తున్న పిర్యాదులను ఏవిధముగా పరిశీలనచేస్తున్నారో ఎట్లా చర్యలు తీసుకుంటున్నారో అందరికీ తెలిసిన నగ్నసత్యం. ఆటువంటి సందర్భంలో లేపర్సు కో-ఆపరేటివు సొసైటీలలో ఎవరో పదిమంది డైరక్టర్లు లాభాలు సంపాదించుకుంటున్నారు, గొప్పవారు అయిపోతున్నారు, చెప్పినమాట వినకుండా పోతున్నారనే నెపంతో వ్యవహారం చేయడం ఏ ప్రజాస్వామ్య సైతిక ప్రభుత్వానికి సరియైన ధర్మంకాదని అది పునరాలోచన చేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఆక్ష ను వేస్తారు. సొసైటీలనుకూడా ఆక్ష నుకి రమ్మంటారు. గీతపనివారలను ఆర్థికంగా సాంఘికంగా, బానిసత్వంలో పెట్టి నలగగొట్టడానికి, త్రొక్కిపెట్టడానికి దురుద్దేశ్యముతో చేయలేదని అనుకోడానికి అవకాశంలేదు. దీనిలో నిగూఢమయిన రాజకీయ దురుద్దేశ్యము ఇమిడి ఉందని చెప్పడానికి ఏలాంటి సందేహమూలేదు అని మనవిచేస్తున్నాను. పునరాలోచనచేసి నీరాదుకాణాలను వేలంవేయడంకంటే డిపార్టుమెంటుద్వారా సరాసరిగా tappersకి లైసెన్సుయిచ్చి వారు నిర్ణయించిన కొట్ల డగ్గర అమ్మించడానికి ఏర్పాటుచేస్తే కొట్టు పన్ను, చెట్టు పన్ను, నంబరు వేయడానికి ఒక పన్ను ఇవన్నీ తీసుకొనడానికి అవకాశం ఉంటుంది గాని కాంట్రాక్టర్సును పెట్టి నందువల్ల ఫీజు యివ్వాలి, గవర్న్‌మెంటు ఫీజు ఇవ్వాలి, తోట ఆసామీకి ఒక ఫీజు ఇవ్వాలి మరియాదలకోసం యధావిధిగా సాగిపోవలసినదే

నీరా దుకాణాలను వేలము వేస్తాను ఒక కోటి రూపాయలు రావాలని అంటున్నారు. నీరాదుకాణము అని పేరుకు కొన్ని conditions పెడుతున్నారు. కాగితము

మీద పెట్టాము. దానిని గురించి పట్టింపు చేస్తామా. పట్టింపుచేయములే అని అంటే అది ఆత్మవంచన అవుతుంది. అదిసరియైన మార్గముకాదు. విఫలమయినదనుకొన్నపుడు విరమించుకొనడము మంచిది. వికృతరూపములో వ్యవహారముచేయడము సబబుకాదని మనవిచేస్తున్నాను. తెలంగాణాలో excise arrears గురించి జరిగిన యదార్థ పరిస్థితులు ధర్మభిక్షంగారు చెప్పారు. Special staff ని వేసి కోటిరూపాయలు వసూలు చేశారు అంటే సామాన్యరైతుల ఇళ్ళమీద దాడి జరిపించి తిండికి దాచుకొన్న గింజలను జప్తు చేసి డబ్బువసూలుచేశారు. వేలాది రూపాయలు బకాయీలను పట్టుకొనడము చేతకాదు అని నిన్ననో మొన్ననో ముఖ్యమంత్రిగారు శలవుయిచ్చారు. దరిద్రులను ఏడిపించడానికి కాంగ్రెస్, సోషలిస్టు ప్రభుత్వానికి చేతనవుతుంది. అంతకంటె అక్రమము అన్యాయము మరొకటి లేదని చెప్పవలసివుంటుంది. ప్రతి case merit మీద విచారించకండి. Cheating చేస్తే case పెట్టండి. ఫలానా వ్యక్తి కంట్రాక్టుచేసి రు. 10ల ఆస్థికి 1 లక్ష రూపాయల ఆస్థిఅని సర్టిఫికెట్ తెచ్చాడు అని, మోసము చేశాడని కేసు పెట్టాలిగాని అమాయకులను పీడించి దోపిడిచేసుకొనడము దొరతనముకాదు. దుర్మార్గమవుతుందని మనవిచేస్తున్నాను. పునఃపరిశీలించుకోవలసిన అవసరమువుంది అని మనవిచేస్తున్నాను. సోషల్ వెల్-ఫేర్ డిపార్టుమెంటుగురించి మాట్లాడాలంటే సోషలా వెల్-ఫేరా ఏమి అనాలో తెలియదు కాని, కొన్ని లెక్కలు తమదృష్టికి తెస్తాను. Concession to backward classes 1961–62 లో రు. 36,17,359/– లు కేటాయిస్తే 1963–64 లో 34 లక్షల చిల్లర కేటాయించారు. 2 లక్షల progress వచ్చింది. 3 వ ప్లాను వచ్చేటప్పటికి అందరూ బాగుపడ్డారు. Progress ఏమంటే 1963–64 లో allotment ని తక్కువచేయడమన్నమాట. ఇది ఎక్కడి సోషల్ వెల్-ఫేర్. కంతశోష పెట్టుకొని చేస్తున్న కృత్రిమమయిన కపటనాటకమా అని అడుగుతున్నాను. వారు చేయదలచుకొంటే స్పష్టముగా చేయమనండి. వారికి ఇష్టము లేకపోతే రద్దుచేయమనండి. సవతితల్లిప్రేమ చూపించి కపటనాటక మాడడము సరియైన మార్గముకాదు. Amelioration of backward classes అనిచెప్పి 1961–62 లో రు. 7,11,892/- వుంది. 1963–64 లో రు. 6,16,000/- లకి తగ్గిపోయినది. తమరే ఆలోచించాలని కోరుతున్నాను. Schemes in 3rd plan అని చెప్పి 1961–62 లో 7 లక్షల 92 వేలు వుంటే 1963–64 లో 3 లక్షల 74 వేలకు తగ్గిపోయినది. కేంద్రప్రభుత్వము ఈమధ్య సోషల్ వెల్-ఫేర్ మీద ఒక సోషలిజం ప్రారంభించినది. Economic basis ప్రకారము backwardness ని నిర్ణయించాలని ఆన్నారు. Art. 15 clause (4) ను రద్దు చేయకుండా చెప్పడము దుర్మార్గముకాదా అవునా అనేది పరిశీలించాలి. Social and educational backwardness will

be the primary consideration to define backward class అని Art. 15 (4) కి amendment తెచ్చి నిర్ణయించిన తరువాత ఈరోజున కాకాకలేల్కర్ రిపోర్టును 7 సంవత్సరాలవరకు బుట్టలోపెట్టి–తగుదునమ్మా అని economic basis ను బట్టి backward classes నిర్ణయించడం రాష్ట్రపరిభుత్వాలకు ఆదేశాలు పంపడం జరిగింది. కేరళ ప్రభుత్వము దానిని అనుసరిస్తుందని ముఖ్యమంత్రి అన్నట్లు పత్రికలలో వచ్చినది. మన ప్రభుత్వము reservation principle ఉంది honour చేస్తున్నాము అని అంటూనే merit ఎక్కడయినా effect అయితే re-consider చేయండి అని మెమోలు పంపించి ఒకచేతితో ఇస్తున్నాను అని చెబుతూ రెండవ చేతితో లాక్కొంటూ కృత్రిమమయిన కపటనాటకము ఆడవలసిన అగత్యము ఎందుకువచ్చింది ? కేంద్రప్రభుత్వము చెప్పినది నమ్మితే తీసిపారేయండి. ఆత్మవిశ్వాసము, నీతి, నిజాయితీ ఉంటే చేసినపని నిక్కచ్చిగా, నిర్మొహమాటముగా చెప్పి చేయండి. ఉన్నదని చెప్పడము నాటకను ఆడడముకాదా ? ఇది ప్రజాస్వామిక మూలాలకు ద్రోహము అవుతుంది. హృదయముమీద చెయ్యివేసుకొని ఆలోచించమనండి. "లచ్చన్నగారు exaggerate చేసి చెబుతున్నారు. కాపులపేరుతో రెడ్లు వేయడము అబద్దము" అని బ్రహ్మానందరెడ్డిగారు general discussionలో సమాధానము చెపుతూ అన్నారు. విచారణ చేయండని చెప్పాను. తిరుపతి కాలేజిలో నెల్లూరు రెడ్లు కాపులు అనే పేరుతో ఎన్ని స్థానాలు సంపాదించారో విచారణ చేయించమని కోరుతున్నాను. సర్వీసుకమీషనుకు 8 అప్లికేషన్సు వస్తే రెడ్లనుకూడ కాపులుగా treat చేయమనా గవర్న్మెంటు intention అని సర్వీసు కమీషను ఇచ్చిన reference కి ఈరోజువరకు ప్రభుత్వము సమాధానము ఇవ్వరు. ఎందుకు ఈ కపటనాటకము ఆడాలని అడుగుతున్నాను. ఇది ఆత్మవంచన కాదా ? Backward class list లో అందరినీ పెట్టండి. Articles 340, 15, 325, 245 ప్రకారము assurances ఇచ్చి ఈరోజున backward class అని చెప్పడము తప్పు. అది కులతత్వము అని చెప్పడము న్యాయమయిన మాట కాదని మనవిచేస్తూ ఒక విషయము తమదృష్టికి తెస్తున్నాను. తరతరాలనుంచి చదువు సంధ్యలులేక బట్టలు మోసుకొని, మూటలుమోసుకొని, కర్రలు కొట్టుకొని, సాంఘికముగా వెనుకపడి నిర్లక్ష్యించబడి త్రొక్కివేయబడిన కుర్రవాడిని merit మీద compete చేయమనడము శాశ్వతముగా బానిసత్వములో పడివుండండని చెప్పడము కాదా. గుండెమీద చెయ్యివేసుకొని ఆలోచించాలని మనవిచేస్తున్నాను. Fail అయినవారికి scholarships ఇవ్వండని చెప్పడములేదు. Merit వుండి, poverty certificate ఉండి 100 మంది eligible అయి దరఖాస్తు పెడితే నలుగురికి scholarships ఇవ్వడానికి ఇంత రాద్ధాంత సిద్ధాంతము చేస్తున్నారు. వారితాతగారి సొత్తు

లాగ, వారి అబ్బగారి రాజ్యములాగ. ఇది ధర్మముకాదు అని నామనవి. కాలము ఎప్పుడూ ఒకరీతిగా ఉండిపోదు. కాలము తారుమారుకాక మానదు. కాలము వచ్చి నపుడు తగిన ప్రతీకారం పొందవలసివస్తుంది. అటువంటిదానికి సాధారణ ప్రజలను రెచ్చగొట్టవద్దు అని మనవిచేస్తు న్నాను. వారు చేయదలచుకొన్న ది ఏదో నిజాయితీగా నీతిగా, చెప్పినమాటమీద నిలబడి చేయమనండి. లేకపో తే ఇష్టములేదని చెప్పమనండి అని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—తమరు emotional గా మాట్లాడకూడదని నా విజ్ఞప్తి.

శ్రీ జి. లచ్చన్న : ఏదయినా అనకూడని పొరపాటు మాట వుంటే క్షమించండి.

శ్రీ జి. బసప్ప (మడూరు) :- అధ్యక్షా, Social Welfare మరియు Excise Demandను బలపరుస్తున్నాను. హరిజనుల డిమాండుచూసి సంతోషము పొందాలా, విచారము తెల్పాలా అని రెండు అంశాలున్నవి. హరిజనుల విద్యా, వైద్య, నిటి సరఫరా ఇళ్ళ స్థలాల సౌకర్యాల విషయములో అత్యవసర పరిస్థితులదృష్ట్యా డబ్బు తక్కువ కేటాయించబడినదని మంత్రిగారు వారి noteలో చెప్పారు. అది సంతోషకరమయిన విషయమే. చైనాదాడి ఎదుర్కొవలసిన సంఘటన గురించి డబ్బుతక్కువ చేశాము అని వారి noteలో వున్నందుకు సంతోషము. ఆ కొద్ది మాత్రమే ఎందుకు తగ్గించారో నాకు విచారముగా వుంది. దేశము బాగా వున్నపుడే ప్రజల మేలు కోసము ఏపని అయినా చేసుకొనే అవకాశము వుంటుంది. కాబట్టి ఈ డిమాండు కొరకు వున్న మొ త్తము డబ్బు అంతా అత్యవసర పరిస్థితులదృష్ట్యా దానికొరకు utilise చేస్తే ఎంతో హర్షించేవాణ్ణి.

వీనీకి 21 లక్షలు పై చిల్లర తగ్గించటం చాలా విచారకరమైన విషయమని భావిస్తు న్నాను. ఆర్థికమంత్రిగారి బడ్జెటు ప్రసంగంచూస్తే ఏ డిమాండు చూసినకూడ కొద్దో గొప్పో గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం అధికంగా కేటాయించినట్లు కన్పిస్తున్నది. అయితే ఆర్థిక మంత్రిగారు తమ ఉపన్యాసంలో ఎక్కడా కూడా హరిజన సంక్షేమం గురించి ఒక్కశబ్దంకూడా వాడినట్లు నాకు కన్పించలేదు. అది విచారకరమైన విషయమని మనవి చేస్తున్నాను. యుగ యుగముల నుండి వున్న అంటరానిన్ని తనాన్ని లేకుండా చేయాలని వెనుకబడిన కులాలను ఉద్ధరించాలని కాన్స్టిట్యూషన్‌లో ఒక ప్రొవిజన్ ఏర్పాటు చేసుకొన్నందువల్లనే ఈనాడు దీనికి ఇంత ప్రాముఖ్యత ఇవ్వవలసి వచ్చిందని

ప్రభుత్వం గుర్తించాలి. సత్య హరిశ్చంద్రుని కాలంనుండి, బసవేశ్వరుని కాలంనుండి అంటరానితనాన్ని దూరం చేయటానికే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ విషయాన్నే కలియుగంలో మహాత్మాగాంధిగారు గ్రహించి రాజ్యాంగంలో ప్రత్యేకంగా వీరికి అవకాశం కలుగచేసి పది సంవత్సరాల గడువు పెట్టారు. ఆ పది సంవత్సరాలలో మొత్తం హరిజనులయొక్క ఆర్థిక పరిస్థితి, సామాజిక పరిస్థితి, సాంఘిక పరిస్థితి వీటన్నింటిని సవర్ణులతో పాటుగా సమానం చేయాలని అనుకొని ఆ పది సంవత్సరాలను ఆ విధంగా గడిపారు. ఆ పది సంవత్సరాలు సరిపోలేదని మరో పది సంవత్సరాలు పొడిగించారు, అందుకు సంతోషం. అయినా ఈ పది సంవత్సరాలలో హరిజనులయొక్క, ఆర్థిక, సామాజిక, సాంఘిక పరిస్థితులను ఉద్ధరించలేదని చెప్పకతప్పదు. మినిష్టరుగారు ఇచ్చిన నోట్‌లో మిడ్డే మీల్స్ కొరకు రోజుకు సదహారు నయాపైసలు చొప్పున ప్రతి విద్యార్థికి కేటాయించినట్లు వుంది. పదహారు నయాపైసలకు చిన్న గ్రామంలోకూడా మూడు కిళ్ళీల కంటె ఎక్కువరావు. ఆ మూడు కిళ్ళీలతో తృప్తిపడి ఆ విద్యార్థి ఎట్లా చదవగలడో ప్రభుత్వం ఆలోచించవలసివుంది. గత సంవత్సరం ఈ డిమాండుపై మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు అంటరాన్ని తనాన్ని దూరం చేయటానికి హాస్టల్స్‌లో పది పర్సంటు సవర్ణులను చేర్పించటానికి ఆలోచిస్తామని చెప్పారు. అది సంతోషకరమైన విషయం. కాని ఈనాడు మంత్రిగారిచ్చిన నోట్‌లో రెండు చీలికలుచేసి హరిజనుల లిస్టులో నాలుగు కులాలను మాల, మాదిగ, మోచిఛమార్, పాకీవారని పెట్టారు. మాలవారికి ఇంత డబ్బు, మాలవారికి ఇన్ని ఇండ్లు అని, మాదిగ వారికి ఇన్ని ఇండ్లని, మాదిగవారికి ఇంత డబ్బని అలా ప్రత్యేకంగా కేటాయించటం గత పది సంవత్సరాలలో ఎప్పుడూ చూడలేదు. అందువల్ల ప్లాన్ సామూహికంగా నడిచేటట్లు కన్పించటంలేదు. బ్లాక్ లెవల్‌లో ఆఫ్కారీ ఖాతాలు తెలంగాణాలో గ్రూపుల వారికి హక్కురాజు. అలాగ్రూపు రూపంలో తీసుకోవటంవల్ల టూపర్స్‌కు దొరికే అవకాశంలేదని ప్రభుత్వం గుర్తించాలి, నిజంగా టూపర్స్‌కు సహాయం చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశమయితే ఆయా గ్రామాలలో వున్న చెట్లను విడదీసి అక్కడవుండే టూపర్స్‌కు సాసైటీఫారమ్ చేసి వారికి ఇవ్వాలని మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ ఉప్పల మలుసూర్ (నూర్యాపేట):— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండులో గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఈ పద్దుకు తక్కువ కేటాయించినట్లు కన్పిస్తున్నది. గతంలో 340 లక్షలు అయితే ఈ సంవత్సరం 333 లక్షలు మాత్రమే కేటాయించారు. ఇలా తగ్గింపుకు కారణం అత్యవసర పరిస్థితి అని చెప్పడం జరిగింది. అత్యవసర పరిస్థితి హరిజనుల మీదనే కేంద్రీకరింప బడిందా అత్యవసర పరిస్థితి

వీరి కొరకే వచ్చిందా అని అనిపిస్తున్నది. లేక తరతరాల నుండి వెనకబడివున్న ఆ కులాల వారు స్వరాజ్యం వచ్చిన తరువాత ఈ 15 సంవత్సరాలలో అభివృద్ధి చెందారని, బాగు పడ్డారని, విద్యావంతులయ్యారని, వారికి ఉద్యోగాలు దొరికాయని ఇక వారి అవసరాలన్నీ తీరిపోయాయని, ఇక చేయవలసింది ఏమిలేదనే ఉద్దేశంతో తగ్గించారేమోనాకు అర్థం కావటంలేదు. వీరిలో చాలామంది వ్యవసాయ కూలీలుగా జీవించేవారే. వారు కష్టపడే పనికిమాకు ఇంతడబ్బు కావాలి అని అవకాశం వారికి లేకుండా వుంది. వారి కొరకు చేసిన కనీస వేతనాల చట్టాన్ని అమలు జరిపి వారికి జీవనోపాధి కల్పించటానికి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం వారు పడుతున్న కష్టాలకు ప్రతిఫలం రాకుండా వుంది. వారు సమాజంలో చాల వెనుకబడ్డవారని అన్ని పార్టీల వారు అంగీకరించిన విషయం. దీనినిఅమలు పరచడంలో ప్రభుత్వం విఫలమై పోయింది. అదేవిధంగా బంజరు భూముల విషయం ఉన్నది. కూలీలు ఎట్లాగు రైతులమీద ఆధారపడి తెచ్చుకొంటారు కాబట్టి, ఈఅడవులలో ఉన్న బంజరు భూములలోనైన నేద్యం చేసుకొంటే మానెడు వస్తుంది కదా, ఈ భూములు ఎవరిసొమ్ముకాదు. ఎవరి ఆధీనంలో లేవు, కనీసం వీటిలో నైనా నేద్యం చేసుకొంటే కొద్దో గొప్పో వస్తుంది. కనీసం నేను కూలిచేసుకొని బ్రతికినా, ఇందులో వచ్చినటువంటి పంటతోటి ఆదాయంతోటి, నావల్లకాదు అనివదలుకొంటాడు అని దాంట్లో నేద్యం చేసుకొంటూ ఉంటే వారికి penalties వేస్తున్నారు. ఆ penalties కట్టలేక వారు తాము చేసేటటువంటి కూలి నుంచి తెచ్చి కట్టవలసిన పరిస్థితి ఈనాడు ఉంటున్నది. ఏదో ఈనాడు వారు బ్రతకలేక ఆ భూములలో కంటో సెంటో చేసుకొంటే, దానికి ప్రభుత్వము విధిస్తున్న పన్నులు చెల్లించలేక కూలి నుంచి దానిని కట్టుకొని ఉపవాసం ఉండేటటువంటి పరిస్థితి గ్రామాలలో ఉన్నది. ఇది చాలా విచారకరమైన విషయం. తరువాత, ఈ బంజరు భూములకు పట్టాలు ఇచ్చేదిలేదని చెప్పారు. దానితోవాటు, ఇప్పుడు చేసుకొంటున్నటువంటి ఈ బంజరు భూములకు penalties కూడా విధించడం, అదనపు శిస్తుకూడా వేయడం జరుగుతున్నది. కనీసం కొన్నిరోజుల వరకు ఇది జీవనాధారంగా బ్రతకండని, అది ఎవరికో పట్టా ఇచ్చిననాడు మాత్రం అధికారి స్వంతం అయిపోతుంది. అంతవరకు అయినా దీంట్లో చేసుకొంటూ బ్రతకండని చెప్పవలసినది. అవి కూడా ప్రభుత్వము చేయలేదు. కనీసం తినడానికి తిండి, కట్టుకోడానికి ఇల్లు, ఈ మూడు ఉంటే సరిపోతుంది. విద్య తరువాత సంగతి. ఆ సమస్య లే నేలేదు. పోనీ, ఇంటి జాగాలు ఇప్పించండయ్యా అంటే అదికూడా చేయడంలేదు. నేను M.L.A అయినప్పటినుంచి, 1952 నుంచి, 90 దరఖాస్తులు తహశిల్దారుకు వెడితే, 24 పరిష్కారమైనాయి. ఆ 24లో, 1,2 పరిష్కారం అయి మరల తిరిగి పోయినాయి. వాటి విషయంలో మంత్రులు stay orders ఇచ్చారు. ఉదాహరణకు మూడు సంవత్స

రాల క్రిందట హుస్సేనబాదు గ్రామంలో, గజెట్ నోటిపికేషన్ కూడా అయిపోయి, ఆ భూమిని acquire చేసి దానిని హరిజనులకు hand over చేశామని కలెక్టరు declare చేసి, తహశీల్దారునుంచి ఆ పంచాయితీ అధ్యక్షునికి, ఆ హరిజనులుఅక్కడ ఇళ్లు కట్టుకోడానికి అనుమతి ఇవ్వండని వ్రాయబడింది, ఇందంతా జరిగిన తరువాత, అక్కడ local గా ఉన్నటువంటి భూకామందులు ఇక్కడ మంత్రిగారి వద్దకు ఆ విషయం తీసుకొనివచ్చి హరిజనులకు hand over చేయాలని declare చేసినటువంటిదానిని stay orders ఇప్పించి దానిమీద గుడిసెలు వేయకుండా చేసిన పరిస్థితి ఉన్నది. అదే విధంగా తుమ్మల వెనుబాడు గ్రామంలో గ్రామ పంచాయితీ agree అయింది. Health Inspector approval అయింది, ఆ భూమి బాగా ఉంటుందని, భూకామందుకూడా ఇస్తానని తయారుగా ఉన్నాడు. అటువంటి దానిని తీసుకొని ఆరైతులకు ఇచ్చేందుకు ప్రభుత్వము సిద్ధంగా లేదు. కొన్ని సందర్భాలలో ఈ భూమి ఇస్తామని, ఎన్నికల కొరకు ఆ మాట చెప్పి ఆ విధంగా తమ కార్యాన్ని సాధించుకోవడం జరుగుతుంది. సూర్యాపేట మునిసిపల్ ఎన్నికలు జరిగేటప్పుడు, సంజీవయ్యగారు మంత్రిగా ఉన్నప్పుడు, ఆ భూమిని acquire చేయకుండానే ఆ భూమి ఎవరిదో తెలియకుండానే, అక్కడ హరిజనులకు కాలనీ కట్టిస్తామని పునాదివేశారు. ఇప్పటికి మూడు సంవత్సరాలైంది. కాని ఇప్పటికైనా ఆ భూమిని acquire చేసినారా అంటే లేనేలేదు. ఆమాటేలేదు. అది recordలో ఉన్నదా అని ప్రశ్నవేస్తే, దానికి answer లేదు. అసలు ఆ సమస్యలేదు. ఈ విధంగా ఇటువంటి వాగ్దానాలు చేయడం జరిగిపోతున్నది. ఆ విధంగానే Scholarships విషయంలో చెప్పవలసినప్పుడు లక్షలకొలది డబ్బు కేటాయిస్తున్నామని చెబుతున్నారు. కాని అది directగా పిల్లలకు అందడంలేదు. మధ్యలోనే పోతున్నది. నేను మొన్న జిల్లా పరిషత్తు Standing Committeeలో చూచినప్పుడు, ఒక పెద్ద కట్ట అట్లాగే పడియున్నది. అది ఏమిటి అని అడిగితే, పనికిరాని applications వారు పంపించినారని అవి సక్రమంగా పూర్తిచేయలేదని, Gazetted Officer సంతకము లేదని, అందువల్ల వాటిని cancel చేశారని, కొద్దిమాత్రమే వారు అంగీకరించారని తెలిసింది. ఆ విధంగా కాకుండా గ్రామాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు గాని, హరిజనులకుగాని, ఇదో మీరు ఈవిధంగా సక్రమంగా దరఖాస్తులు పెట్టుకోండి, సక్రమంగా పెట్టుకొన్నట్లయితే మీకు scholarships ఇస్తాము లేకపోతేలేదు అని ప్రచారము చేయడంగాని, లేక ఒక G.O. పంపడంగాని జరిగితే, ఆ అవకాశాన్ని వారు ఉపయోగించుకోటానికి వీలుగా ఉంటుంది. ఇప్పుడు లక్షలకొలది డబ్బు కేటాయిస్తున్నాము, scholarships ఇస్తున్నాము అని చెప్పడమేగాని అవి వారికి అందుతున్నాయా, లేదా అని చూడకపోవడం, వాటిని ఈవిధంగా

తిరగదోడడం జరుగుతున్నది. అంతేకాకుండా పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం అన్నట్లు, ఈ అవాంతర పరిస్థితి వారికే వచ్చినట్లు, demand యొక్క allotment ను తక్కువ చేశారు. మరి జమీందార్ల పద్దును అత్యవసరపరిస్థితులలో ఎందుకు ఎక్కువ చేయవలసి వచ్చిందో, అది గతములో 101 ఉంటే, ఇప్పుడు 142 దాకా పెంచారు. అదే విధంగా మంత్రులు రాజ్యాధిపతులు దరికి ఈ ఆత్యవసర పరిస్థితులు ఎందుకు రాలేదు ? గతములో ఆ డిమాండుమీద 189 ఉంటే, ఈ సంవత్సరం 215 కు ఎందుకు ఎక్కువ చేయవలసివచ్చింది ? వాటికి అత్యవసరపరిస్థితులు లేవా ? ఇటు అభివృద్ధి కాకుంటే, అటు అత్యవసరపరిస్థితులు వస్తే అణగద్రొక్కడమే ఈ ప్రభుత్వముయొక్క ఉద్దేశమాశి చేస్తామని చెప్పడం, demand లో తక్కువ కేటాయించడం, అవసరమైనవి చేయక పోవడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. రాములు (చొప్పదండి): అధ్యక్షా, నేడు సాంఘిక సంక్షేమ, Excise పద్దులపైన కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. 1958-59 లో స్వర్గీయ కళా వెంకట రావుగారు అబ్కారీ శాఖామాత్యులుగా ఉన్నప్పుడు తెలంగాణాలో ప్రప్రథమంగా గీత పారిశ్రామిక సహకార సంఘాలు ఇవ్వాలని సంజీవరెడ్డిగారి నాయకత్వంలో ఒక నిర్ణయం తీసుకోబడింది. అప్పటినుంచి నేటివరకు కూడా గ్రామ సహకారసంఘాలు దాదాపు 1480 వరకు తెలంగాణాలో చాలా సక్రమంగా నడుస్తూ చాలా విజయవంతంగా ముందుకు పోతున్నది. దానితోపాటు ఇప్పుడు ఈ గ్రూపు సంఘాలు తెలంగాణాప్రాంతంలో ఏవైతే ఉన్నాయో ఇవి సహకార సంఘాలకు ఇచ్చి కొన్ని రాజకీయకారణాలవల్ల వాటిని ప్రభుత్వము ఆపివెట్టింది. అవి అట్లాగే ఉండిపోయినాయి. ఇప్పుడు ఈ గ్రూపు సంఘాల పేరిట పెద్దపెద్ద contracts అధికలాభాలు ఆర్జించడంకొరకు దానిని తీసుకొని, బీద tappers కు వారి లక్షల రూపాయలు లాభము తీసుకొని వారికి కాలుకు ఇస్తున్నారు. దానివల్ల చాలా ఉపద్రవం ఉన్నది. కనుక ఈ గ్రూపు సంఘాలను వేరుగామార్చి గ్రామ సహకార సంఘాలకు ఇవ్వాలని అబ్కారీ శాఖామాత్యులతో, ముఖ్యమంత్రిగారితో, ఆర్థిక మంత్రిగారికి మెమొరాండంద్వారా అర్పించడం జరిగింది. అయితే ఈ గ్రూపు సంఘాలలో పెద్దపెద్ద contractors, ధనవంతులు తీసుకోవడంవలన, ఎన్నోకష్టాలు సంభవిస్తున్నాయి. కరీంనగర్ జిల్లాలో నాకు తెలిపినంతవరకు ఉదాహరణగా ఒకటి చెబుతున్నాను. హైదరాబాదు contractor ఇక్కడ మామ్‌లా తీసుకొని, మెట్టుపల్లి తాలూకానుంచి, సిరిసిల్లా తాలూకానుంచి, జమీరా తాలూకానుంచి చెట్లు allot చేయించుకొంటారు. హైదరాబాదులో లైసెన్సు పొందినవానికి ఇక్కడ చెట్లు ఉండవు. అయితే, ఒక్కొక్క గ్రూపు కంట్రాక్టరుకు ఒక్కొక్క జిల్లాలో కొన్ని లక్షలకొలది రాసులు ఉంటాయి. దీనివల్ల చిన్న

contractors చెట్లు తీసుకోవడం కష్టమైపోతుంది. దానివలన గ్రామసంఘాలలో పనిచేసే tappers ఇబ్బందులకు గురి అవుతున్నారు. కనుక గ్రూపు సంఘాలను విడదీసి వేరువేరుగా గ్రామవారీగా వేలము పద్ధతిమీద ఇచ్చినట్లయితే, localగా ఎవరైతే tap చేస్తారో ఆ గీతకార్మికులే స్వంతంగా లాభము పొందడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. తరువాత కొంతమంది గౌరవసభ్యులు దీనిలో విషాలు Hydro chloride మొదలైనవి కలుపుతారని సూచించారు. ఇది పెద్దపట్టణాలలో పెద్ద గ్రూపు సంఘాలలో తప్పితే, గ్రామాలలో ఆవిధంగా జరగదని ఈ సంవత్సరమైనా విడదీసి వేరువేరుగా గ్రామసంఘాల పేరట సహకారసంఘాలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆబ్కారీ బకాయిలు దాదాపు 8 కోట్ల రూపాయలు రావలెనని ఎక్సైజ్ మినిస్టర్ గారి రిపోర్టులో ఉంది. గ్రామాలలో ఒక ఇళ్ళు మాత్రమే ఉన్నటువంటి బీదకంట్రాక్టర్స్ ఇళ్ళు వేలం వేయవద్దని ప్రభుత్వం 1960లో ఒక జి.ఒ. చేసింది. అయినప్పటికి ఆబ్కారీ బకాయిలు వసూళ్ళు విషయంలో గ్రామాలలో పేదకంట్రాక్టర్స్ ఆస్థులు వేలంవేస్తున్నారు. లక్షాధికారులైన పెద్ద కంట్రాక్టర్స్‌కు బకాయిలున్నప్పటికీ, వారి ఆస్థులు వేలం వేయటంలేదు. ఆబ్కారీశాఖ ఉద్యోగస్థులలో ఎంతో కరప్షన్ ఉన్నది. పెనాల్టీ విధించబడిన కంట్రాక్టర్స్ పూర్తి ఎరియర్స్—సేల్స్‌టాక్స్ బకాయి, రెంటల్ బకాయి పూర్తిగా చెల్లించినట్లయితే—ఆ పెనాల్టీ మాఫీ చేయాలనికూడ ఒక జి. ఒ. ఉంది. కాని ఆ జి. ఒ. అమలు జరగటంలేదు. తెలంగాణాలో బీదపారిశ్రామికులకు ఆ జి.ఒ. సంగతి తెలియనందువల్ల, ఇవాళ వేలమంది ఆస్థులు వేలం వేయబడుతున్నవి. వారి పెనాల్టీస్ రైటాఫ్‌చేసి, వారినుండి సేల్స్ టాక్స్, రెంటల్ బకాయి మాత్రమే తీసుకోమని ప్రభుత్వంవారు ఉత్తరువు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి (వర్ధన్నపేట):-అధ్యక్షా, సాంఘిక సాంక్షేమ, ఆబ్కారీ శాఖ మంత్రిగారు మద్యనిషేధం పద్దు తగ్గించి, సాంఘిక సాంక్షేమంకొరకు పద్దును ఎక్కువచేస్తే బాగుంటుంది. సాంఘిక సంక్షేమం పేరుతో మనం ఖర్చుపెడుతున్న డబ్బు చాలా తక్కువగా ఉంది. అందుకు ఖర్చుపెడుతున్న డబ్బు ఏమాత్రం సరిపోదు. వారికి డబ్బు మార్చి చివరలో దొరుకుతున్నది. అదికూడ వారు స్వకష్టంగా పొందేది వీలులేకుండావుంది. వారికి అప్పులు పొందే అవకాశం ఉన్నప్పటికీ, వారి భూములకు పట్టాలు ఉండనికారణంగా సాల్వెంట్ సర్టిఫికేట్ తెచ్చుకోలేక, అప్పులు ప్రభుత్వం నుండి పొందలేకుండా ఉన్నారు. కనుక, వెనుకబడిన జాతులవారికి వ్యక్తిగత హామీ

లేకపోయినా వారి స్వంతహామీమీదనైనా కొద్దికొద్ది అప్పులిచ్చేదానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే బాగుంటుందని కోరుతున్నాను. ట్రయిబల్ వెల్ఫేర్ కొరకు, వారి వ్యవసాయ అభివృద్ధికొరకు ఒక ఆఫీసర్‌ను ఎపాయింట్ చేశారు. మూడు నాలుగు జిల్లాలకు కలిపి ఒక ఆఫీసర్‌ను వేశారు. వారేదో పెద్దపట్టణంలో ఉంటారు. వారి ఇంటికి అద్దె; జీపుఖర్చులు అవన్నీ ఉన్నవి. వారు ఎక్కడో అడవిలో మూడునాలుగు గుడిసెలున్న ట్రయిబల్ ఏరియాకు పోవటానికి జీపులకు పెట్రోలుకు అవుతున్న ఖర్చులకు సరిపోయేంతకూడ వారికిచ్చే డబ్బు ఉండదు. వారికొరకు ఉద్దేశించబడిన ఎరువులు విత్తనాలలో పదవభాగంకూడ వారికి ముట్టటంలేదు. అక్కడక్కడ దూరం దూరంగా ఉన్న ట్రయిబల్స్ అందరిని ఒక ప్రాంతానికి చేర్చి, వారందరికి చిన్న చిన్న ఇళ్ళు కట్టించి ఇచ్చి, వారికి దగ్గరలో ట్రయిబల్ వెల్ఫేర్ ఆఫీసు పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. చాలామంది సభ్యులు మద్యనిషేధం అమలుజరపకూడదంటున్నారు. మద్యనిషేధం ప్రజలకు లాభదాయకంగా లేదు; ప్రభుత్వానికీ లాభదాయకంగా లేదు. అది ఎన్నో అవకతవకలకుగురై, ప్రజలు దానివల్ల కష్టాలపాలౌతున్నారు. దానివల్ల ప్రభుత్వానికికూడ ఖర్చు ఎక్కువ అవుతున్నది. ప్రభుత్వం ఎట్లాగూ నీరాషాపులు పెట్టటానికి అవకాశం ఇస్తున్నారు. నీరా ఆన్నా, కల్లు అన్నా ఒకటే. తీసేపద్ధతి ఒకటే. తీసేచెట్లు ఒకటే. కల్లుకు నీరాకు కొద్దిమార్పు మాత్రమే ఉంది. కల్లుపైన నిషేధం పెట్టారు. నీరామీద నిషేధంలేదు. నీరాకు ప్రభుత్వం వారు ఒప్పుకొన్నారు. నీరా కాలుకు ఇచ్చేదానికంటే—ఆంధ్ర తెలంగాణాలో ఒకే విధంగా వేలంపద్ధతిమీద ఇస్తే బాగుంటుంది. గీత పారిశ్రామికులు తప్ప, వేరేవాళ్ళు ఆ వేలంలో పాల్గొనకుండా చేయాలి. చెరువులకు ఎట్లాగైతే మత్స్యపారిశ్రామికుల్లోనే పోటీపెట్టి, వారే తీసుకోవటానికి అవకాశం కలిగించినట్లుగా, గీతపారిశ్రామికులకే ఈ వేలంలో అవకాశం కల్పించి—వారికి ఇవ్వాలి. రాయల్టీ వేరు, చెట్టుపన్ను వేరు అని పెడుతున్నారు. అట్లాగాక, "ఇన్ని చెట్లతోటి వేలము వేస్తున్నాము అంటే—వారు ఒకేపద్ధతిగా రెండువేలో నాలుగువేలో ఇచ్చి, తీసుకొంటే" సౌకర్యంగా ఉంటుంది. దానివల్ల లంచాలు తీసుకోవటమనేది ఉండదు. బిలానెంబర్లు—అని ప్రభుత్వముయొక్క వత్తిడి వారికివుండదు. వాళ్లు దొంగతనంగా చెట్లు గీసుకోవటమనేది కూడ ఉండదు. వాళ్ళ ఇష్టంవస్తే పూర్తి చెట్లు గీసుకొంటారు. లేకపోతే కొద్దిగానే గీసుకొంటారు. పూర్తి చెట్లు గీసుకొని వారు నీరా ఎక్కువ తీయవచ్చును. తక్కువ ధరకు అమ్మవచ్చును. అందులో కల్మషంలేకుండా అమ్మవచ్చును. దానివల్ల చాలా మందికి పని కల్పించవచ్చును. దానివల్ల ప్రభుత్వానికికూడ వ్యయప్రయాసలు తగ్గుతాయి. బిలానెంబర్లు చెట్లు గీస్తున్నారని- ఒకరిపైన ఒకరు ప్రభుత్వోద్యోగులు చెక్ చేయటం—

లంచాలు తీసుకోవటం—మొదలైనవన్నీ తగ్గిపోతాయి. దానివల్ల ప్రజలకు లాభదాయకంగా ఉంటుంది. గ్రామాలలో కాఫీహోటల్స్ ఉండవు. అందువల్ల మద్యనిషేధం అమలుజరపటంవల్ల గ్రామాలలోని వ్యవసాయకూలీలకు, ఇతర లేబర్‌కు చాలాకష్టంగా ఉంది. గీతపారిశ్రామికులు కష్టపడుతున్నారు. ప్రభుత్వంవారు, నీరా షాపులు, కల్లు దుకాణాలు ఒకేమాదిరిగా ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఇప్పుడు గ్రామాలలో దొంగతనంగా సారా కాస్తున్నారు. దానిలో విషపదార్థాలు కలిపి త్రాగుతున్నారు; అమ్ముతున్నారు. ప్రభుత్వం సారా తక్కువ ధరకు సప్లయిచేసినట్లయితే, గ్రామాలలో దొంగసారాయి తయారుచేయకానికి అవకాశం ఉండదు. తెలంగాణాలో హక్కే మాలిఖానా అని—నెంబరువేసిన చెట్లుగల ఓనర్స్‌కు కొంత డబ్బు ఇచ్చే పద్ధతిఉంది. వారు తాలూకాకు పోయి తెచ్చుకొన్న ఆ డబ్బు వారి రానుపోను ఖర్చులకే సరిపోతున్నవి. ఇంతకుపూర్వం పోస్టుద్వారా వారికి డబ్బు పంపించే పద్ధతి ఉండేది. ఇప్పుడు కూడ అదేపద్ధతి ఉన్నది అంటున్నారుగాని—ఆవిధంగా ఎవరికీ పంపుతున్నట్లు లేదు. ఈ చెట్లు అన్నీ కలిపే ఒకే హక్రాజు చేసినట్లయితే, చెట్టుకు రూపాయో, రెండు రూపాయలో ప్రభుత్వం నిర్ణయించి. అక్కడికక్కడే ఆపక్షేదార్లకు— (ఈ హక్కే మాలిఖానా) డబ్బు ఇచ్చే ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఇకముందు చేసే వేలములలో చెట్లకు నెంబరువేరు, ఈ రాయల్టీ వేరు, అన్నదిగాక, ఈ రెండూ ఒకటిగాచేసి, ఒకే పద్ధతిగా గీతపారిశ్రామికులు ఆ వేలంలో పాల్గొనే అవకాశం కలుగజేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. జానకిరాం (నెల్లూరు): అధ్యక్షా, గౌ. సాంఘిక సంక్షేమశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని సూచనలు మీద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలనుకొంటున్నాను. ఈ శాఖక్రింద ప్రభుత్వము ప్రతి సంవత్సరం మూడు నాలుగుకోట్లు వ్యయపరుస్తున్నది. అది సక్రమంగా ఉపయోగపడటంలేదని మిత్రులచర్చలవలన తెలుస్తున్నది. 62–63 సంవత్సరంకన్నా, 63-64 సంవత్సరంలో సుమారు 21 లక్షల రూపాయలు తగ్గించటం విచారకరమైన విషయము. ఇప్పుడు దేశంలో ఏర్పడిన అవాంతరపరిస్థితులవలన ఆ తగ్గింపు జరిగినట్లు మంత్రిగారు తమ నోట్‌లో తెలియజేశారు. ఇటువంటి ముఖ్యమైన పద్దుమీద తగ్గించటం విచారకరము. బిత్తుక ఆశ్రమాలకుకూడ ఈ డిమాండ్స్‌లో కొంత కోతాయింపు తక్కువచేసినారు. హరిజనోద్ధరణ జరగవలెనంటే, వారికి మెచ్చు విద్యాసౌకర్యాలు కలుగజేయాలి. వారు ఆర్థికంగా బాగుపడేటట్లు చూడాలి. గ్రామాలలోని హరిజనుల, వెనుకబడినజాతులవారి ప్రధానవృత్తి వ్యవసాయం. వారు

వ్యవసాయం చేసుకోవాలంటే వారికి భూమి కావాలి; వ్యవసాయపరికరాలు, కావ్వాలి. వారికి ఎక్లు ఇవ్వవలసిన అవసరంవుంది. వారికి హెచ్చు ఆర్థికసహాయము; విద్యాభివృద్ధి జరుగునట్లు ఈ బడ్జెట్ ను రెండు భాగాలుగా భాగించి, వారి విద్యాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తే బాగుంటుందని నా సూచన.

హరిజన నిర్బంధ విద్యవంటి పథకాలను వేసి ప్రభుత్వ సిబ్బందికి పెట్టే ఖర్చులను తగ్గించి బీద హరిజనుల అభివృద్ధి కార్యకలాపాలకు ఖర్చు పెడితే ఎంతో లాభదాయకంగా ఉంటుందని సూచిస్తున్నాను. ప్రభుత్వం కోట్లకొలది ఖర్చు పెడుతుంది. గాని చాల మటుకు దుర్వినియోగం అవుతుందని గౌరవనీయ సభ్యులు శెలవిచ్చారు. దాని కొరకై Christians వలె ఒక machinary విద్యాసంస్థ నెలకొల్పి ప్రతిసంవత్సరం వేలాది విద్యార్థులను graduates గా చేసి, ఈసంవత్సరం యింతమందిని graduates గా చేసినాము, ఇంతమందిని నిపుణుల చేసినాము అని చెప్పుకొనే బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. ప్రతిసంవత్సరం ప్రభుత్వం ఖర్చు పెడుతున్న కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నదా లేక నిజంగా ఖర్చు అవుతున్నదా అనేదానికి ఒక commission ను ఏర్పాటు చేయలేదు. ప్రతిసంవత్సరం డబ్బు ఖర్చుపెట్టడమే కాకుండా అది మంచి ప్రయోజనాలకు ఉపయోగపడుతోందా, లేదా అనేదికూడ ప్రభుత్వం చూడవలసి యున్నది. మన ఆంధ్ర ప్రదేశ్ నుంచి Foreign Countries కు చదువుకోడానికి విద్యార్థులు ఒక్కరుకూడ పోలేదు. ఇది చాల విచారకరమైన విషయం. ప్రభుత్వం ప్రతి సంవత్సరం 15,20 మందిని foriegn countries కు చదువుకొరకు పంపితే బాగా ఉంటుందని నా సూచన. Hostel విషయంలో చాలాసార్లు చెప్పుకున్నాము. ప్రభుత్వ hostelలో 15 రూపాయల చొప్పున ప్రతినెల యిస్తున్నారు. అంటే విద్యార్థికి రోజుకు 8 అణాలు పడుతుంది. అదిసరిపోదు అని పదేపదే చెప్పుకున్నాగాని ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోదు. దానిని 20 రూపాయలకు పెంచితే బాగాఉంటుంది. విద్యార్థులకు scholarships time లోపల అందనందువలన నానాబాధలు పడుతున్నారు. ఆంధ్ర తెలంగాణా hostels విషయంచూస్తే చాల విచారం కలుగుతుంది. ఇంతకుముందుకూడ ఆంధ్ర తెలంగాణా hostels లెక్క చెప్పినాము. ఆంధ్రలో సుమారు 670 hostels ఉన్నాయి. తెలంగాణాలో 170 ఉన్నాయి. దీనికి కారణం ఏమని చాలాసార్లు ప్రభుత్వాన్ని అడిగినాము. దానిని సరిదిద్దడం లేదని తమద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదములు.

శ్రీ టి. బాల కృష్ణయ్య (సత్యవేడు):— ఆధ్యక్ష మహాశయా, గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖమంత్రిగారు ప్రవేశపెట్టిన demandను బలపరుస్తూ కొన్ని

ముఖ్యసూచనలు చేయదలచుకొన్నాను. హరిజనులకు ప్రభుత్వమువారు సానుభూతితో యిచ్చే సహాయానికి హరిజనులు ప్రభుత్వంవారిని అభినందించకతప్పదు. కొన్ని ముఖ్య విషయములగురించి ప్రభుత్వానికి చెప్పవలసిన అవసరం ఉన్నది. ఇచ్చే కొద్దిడబ్బు ఏ విధంగా ఖర్చుపెడుతున్నారు. ఎంతవరకు మనం దీనిలో కార్యాన్ని సాధించాము అని పరిశీలించడానికి ఒక officerను నియమించి తనిఖీ చేయించి ఉంటే బాగాఉండేది. ఆ విధమైన ఏర్పాట్లు చేయనందువలన ఎంతవరకు ఈ అభివృద్ధి కార్యక్రమాలు జరిగినాయి ఇంకా ఎంత చేయవలసి యున్నదనేది తెలియడంలేదు. ఇండ్ల స్థలాలకు కేటాయించిన మొత్తం చాల తక్కువ. చిత్తూరుజిల్లాలో 62-63 సంవత్సరానికి 45 వేల రూపాయలు యిచ్చారు. ఈ 45 వేల రూపాయలతో ఏవో గ్రామాల్లో యిళ్ళస్థలాలు కొనియివ్వడానికి వీలుఉన్నది. ఇళ్ళస్థలాలు కావలసిన గ్రామాలు అనేకం ఉన్నాయి. కాని వారికి డబ్బు కొద్దిగా ఉండడంచేత యివ్వలేకపోతున్నాము. ఇటువంటి ముఖ్యమైన అవసరాలకు కావలసిన డబ్బును హెచ్చించడం అవసరం. ఇండ్ల స్థలాలు acquire చేసేది welfare officers. పంచిపెట్టడం మాత్రం తాసిల్దార్లు చేస్తున్నారు. తాసిల్దారులకు వేరేపనులు ఉండడంచేత త్వరగా దీనిని పంచిపెట్టలేకపోతున్నారు. ఒకటి రెండు సంవత్సరాలు ఆలస్యం జరుగుతున్నది. ఇటువంటి ఆలస్యములు జరగకుండా పంచిపెట్టే పనినికూడ District Welfare Officerకు అప్పగించి త్వరితంగా పంచిపెట్టేవిధంగాచేస్తే హరిజనులు త్వరగా యిళ్ళుకట్టుకొని జీవించగలరని భావిస్తున్నాను. Housing Scheme, ఇళ్ళుకట్టి యివ్వడం అనేది ఇప్పుడు తెలంగాణాలో ఉన్నట్లుగా ఆంధ్ర జిల్లాలో లేదని యిక్కడ యిచ్చిన demand speech వల్ల తెలుస్తున్నది. అయితే ఆంధ్రలో ఉన్న హరిజనులుగాని, తెలంగాణాలో ఉన్న హరిజనులుగాని, రాయలసీమ హరిజనులుగాని అందరు ఆర్థికంగా వెనుకబడ్డవారే కాబట్టి ఈ విభేదం లేకుండా అన్నిచోట్ల యిలాంటి Housing Schme ను extend చేయవలసిందిగా మనవిచేసుకుంటున్నాను. మద్రాసు ప్రభుత్వం scavangers, sweepers చాల పేద వాళ్ళయిన హరిజనులు అని category పెట్టి ఒక్కొక్కరికి యింత percent అని యిస్తున్నారు. ఇక్కడ అదేవిధంగా sweepersకు యిన్ని percent, scavangersకు యిన్ని percent మిగతావాళ్ళకు యిన్ని percent యిస్తున్నామని ఆవిధంగా డబ్బు కేటాయిస్తే బాగుంటుందని నాఉద్దేశ్యం. వెనుకబడిన హరిజనులకు ఆర్థికంగా సహాయం చేయడానికిగాను legal aids యిస్తున్నారు. ఆ legal aids వారికి అందడంలేదు. కోర్టు ఫీజు remission యిచ్చే అధికారం ప్రభుత్వం చేతిలోఉన్నది కాబట్టి హరిజనులేసుకునే అర్జీలకు దావాలకు stamps ఆతికించవలసిన అవసరం లేదని remission యిస్తే చాల సహాయకరంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. Assignment of

land Soldiersకు భూములు యివ్వడంలో మాకు ఎలాటి ఆక్షేపణలేదు. వాళ్ళను తప్పనిసరిగా ఆదరించి ఉత్సాహపరచవలసిందే. కాని యిప్పుడున్నటువంటి G. O. Pending cases ను పరిష్కరించకుండా చూడవలసి ఉన్నది. ఈ G. O. లో ముఖ్యమైన wording ఒకటి పెట్టి ఉంచాలి. జవాన్స్‌కు preference యిస్తూ తదితరులకుకూడ భూములు యివ్వవచ్చునని ఉంటే చాల బాగా ఉండేది. Preference should be given to the Jawans, then others. అట్లా ఉంటే బాగుండేది. కాని అలా చేయకుండా ఆకార్యక్రమాన్ని పూర్తిగా drop చేశారు. దానిని పునరాలోచించ వలెనని మనవిచేస్తున్నారు. Hostels గురించి చాలమంది సభ్యులు మాట్లాడారు. దానిలో కొంత నిజంఉన్నది. Government hostelsకు 15 రూపాయలు యివ్వడమే కాకుండా, దానితోపాటు యింటిబాడుగ, మిగతా ఖర్చులకు అయ్యే డబ్బుకూడ ప్రభుత్వంవారు మంజూరు చేస్తారు. Subsidy hostels కు యిచ్చేది 15 రూపాయిలే. 15 రూపాయలతో వీళ్లు అన్నీ జరుపుకోవాలి, అందుచేత వాళ్ళు సరిగా తిండిపెట్ట లేకుండా hostels సక్రమంగా manage చేయలేకపోతున్నారు. అందుచేత 15 రూపా యలను హెచ్చించడమో లేక subsidy hostels ను completeగా తీసివేసి అన్నీ ప్రభుత్వ hostelsగా చేయడమో యోచించవలసిందని ప్రభుత్వంవారికి మనవిచేస్తు న్నాను. Abolition of caste system. దీనిని గురించి చాలమండి మాట్లాడినారు, గత సమావేశంలో ముఖ్యమంత్రిగారు కొన్ని సలహాలు చెప్పారు. మాలపల్లెలు, మాదిగ పల్లెలు అనేవి లేకుండా వాటి నన్నిటిని amalgamate చేయడానికి యితరులతో కలిపి యిండ్లు కట్టించడానికి ప్రయత్నంచేస్తే బాగుండును అని ముఖ్యమంత్రిగారు శెలవిచ్చారు. అది చాలమంచిసూచన. ఇప్పటికైన ప్రభుత్వంవారు ఎక్కడైన experimental basis పైన మాల, మాదిగలకు, యితరజాతులతో కలిపి కొన్ని యిండ్లు కట్టించి వాళ్ళతో కలిపితే అంటరానితనాన్ని నిర్మూలించడానికి అది దోహదంగా ఉంటుంది. Inter-caste marriagesను encourage చేయాలి. College hostels, High school hostels common hostels చేసి, జరిజనులకు యిచ్చే subsidy యిచ్చి, వాళ్ళు యితరులతో కలిసి ఉండడానికి ఎక్కువగా seats కేటాయించాలని ప్రభుత్వా నికి మనవిచేస్తున్నాను. Decentralization policy క్రింద ఎక్కువ అధికారాలు సమితి presidentsకు జిల్లాపరిషత్ Chairmen కు యిస్తున్నది. Chairman గాని, సమితి President గాని, B. D. O. గాని తగిన చర్య తీసుకోకుండా పోవడంవలన మనం యిచ్చే డబ్బును వాళ్ళు ఖర్చుపెట్టలేక ఈడబ్బునంతా ప్రభుత్వానికి surrender చేయడమో లేక lapse కావడమో జరుగుతున్నది. మా చిత్తూరుజిల్లాలో last time Third B, కమిటీక్రింద జరిగిన సమావేశ review ఒకటి ఉన్నది. ఎక్కు-

డెక్కడ ఏఏ సమితి ప్రభుత్వం కేటాయించిన డబ్బును హరిజనులకు వినియోగిస్తున్నదని పరిశీలించడానికి ఈసంఘానికి అధికారం ఉన్నది, దానిలోచూస్తే సమితులు 50 వంతు కూడ ఎవరూ ఖర్చుపెట్టలేదు, వారిని అడిగితే. మీరు ఏదో చెబుతున్నారు మంచిదే, అన్ని items క్రింద 15% మేము ఖర్చుపెట్టవలసిందే నని చెబుతున్నారు.

ఈ స్కీముకు సంబంధించి ఇరవైఅయిదు శాతం కంట్రిబ్యూషన్ హరిజనులు యివ్వవలసివున్నది. అంగువలన దానిని చేయలేకపోయినారు. దానికి మంత్రిగారు సమాధానం చెప్పారు. కలెక్టర్లకు ఆదేశం యిచ్చామని, వారు దానిని ఎగ్జామిన్ చేస్తున్నారని చెప్పారు. అంతేగాదు. ప్రభుత్వం ఈ విషయంలో ఇంకొకవిధంగా కూడా ఆలోచించవలసియున్నది. పదిశాతమో, అయిదుశాతమో వారు కంట్రిబ్యూట్ చేయగలరు. మిగతాది ప్రభుత్వమే భరించి చేయవలయును తప్ప అంతపెద్ద మొత్తాలలో వారు కంట్రిబ్యూట్ చేయలేరు. ప్రభుత్వంగనుక అంతంతపెద్ద మొత్తాలను ఇన్‌సిస్ట్ చేసినట్లయితే ఈ స్కీములన్నీ ఆగిపోవడంతప్ప మరేమీ జరగదు. కనుక ప్రభుత్వం ఈ విషయంలో సానుభూతితో ఆలోచించి చేయవలసియున్నదని మనవిజేస్తున్నాను. అందుకు అవసరమైన ఇన్‌స్ట్రక్షన్స్ క్రిందివారికి వెంటనే యివ్వవలసినదని కూడ వారిని నేను కోరుతున్నాను. హాస్టల్సుకు యిచ్చే ధనసహాయం చాలా తక్కువగా ఉన్నది. మా చిత్తూరుజిల్లాలో ఈ సంవత్సరం యిచ్చిన గ్రాంట్లనుండి సమితికి ఒకజత ఎద్దుల చొప్పున మంజూరు చేశాము, ఒక బావిని కేటాయించాము, హరిజనులకు కేటాయించిన మొత్తమునుండి 1/3 మాత్రమే రిలీజ్ చేశారు. తక్కిన మొత్తంకూడా వెంటనే రిలీజ్ చేయవలసివుంది. దీనివలన తలపెట్టిన కార్యక్రమములేవీ చేయలేకపోతున్నాము. సమాజములో అధిక సంఖ్యలోనున్న హరిజనుల అభివృద్ధికి కృషి చేయకపోయినచో మొత్తము సమాజమంతా వెనుకబడియుంటుందనే విషయం ప్రత్యేకంగా గమనించవలసినదిగా కోరుతున్నాను. వీరి విద్యాభివృద్ధికికూడ ప్రత్యేకంగా కృషి జరపవలసియున్నది. హైస్కూల్సు, కాలేజెస్ అప్లికేషన్ ఫారమ్స్, స్కాలర్‌షిప్ ఫారమ్స్ సచివాలయములో యివ్వడంలేదు. ఇటువంటివాటి విషయములో తగు శ్రద్ధగా వ్యవహరిస్తే ఎక్కువ ఎలిగేషన్స్ రావడానికి అవకాశముండదని అందుకు ప్రయత్నించవలసినదని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం నాకు యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో శలవుతీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:—అధ్యక్షా, మన రాజ్యాంగములోని 17,47 ఆర్టికల్స్ క్రింద నిషేధింపబడిన వాటికి సంబంధించినవి యిప్పుడు మనమందున్న పద్దులు. 17వ ఆర్టికల్ క్రింద అస్పృశ్యత నిషేధింపబడినది. 47వ ఆర్టికల్ క్రింద ప్రభుత్వం

నిషేధింపబడినది. ఈ రెండు నిషేధాలనుగూర్చి మనమిప్పుడు చర్చిస్తున్నాము. 47వ ఆర్టికల్ క్రిందవున్న నిషేధమును ఎవరైనా అతిక్రమించినట్లయితే వారిని ప్రభుత్వం జైళ్ళలో పెడుతున్నది. మరి, 17వ ఆర్టికల్ క్రిందవున్న నిషేధాన్ని ఎవరైనా అతిక్రమిస్తే వారినికూడ ఈ ప్రభుత్వం జైళ్ళలో పెడుతున్నదా అనేది నా ప్రశ్న. దీనిని సక్రమంగా అమలుజరపడానికి ప్రభుత్వం ఏవిధమైన శ్రద్ధ తీసుకొనడంలేదు. ప్రొహిబిషన్ అమలుజరపడానికి మాత్రం ప్రత్యేకంగా ఒక డిపార్ట్‌మెంటును వేశారు. రాజ్యాంగములో రచించిన ఉన్నతమైన ఆశయాలను అమలుజరపడానికి ప్రభుత్వం ఎందుకు ఉదాసీనత వహిస్తున్నదో నాకు అర్థం కావడంలేదు. దానికి కారణం, ఈ రోజుకీ, యింకా అగ్రకులాలలో అహంకారం పోకపోవడమే నేమో. ఇంకా కులం, మతం ప్రాతిపదికపైనే వ్యవహారాలు చేసుకుంటున్నారు. ఇంక 47వ ఆర్టికల్ క్రింద వ్యవహారం చూస్తే - యిది అర్ధనారీశ్వరుడుగా వున్నది. ఒకచోట వెట్, ఒకచోట డ్రైలా వున్నది. దీనిలో విశ్వాసం వుంటే - పూర్తిగా అన్నిచోట్ల ఒకేరకంగా అమలుజరపండి. లేకపోతే అన్నిచోట్ల తీసివేయండి. మా ఏరియాలో ప్రొహిబిషను అమల్లో వుంది. కాని, మేము ప్రొహిబిషన్ అమల్లోవున్న ఏరియాలో వున్నామను కోవడంలేదు. అంత విచ్చలవిడిగా కొనసాగుతున్నది. పట్టుకునేవారు లేరు. సత్తెనపల్లి తాలూకాఫీసుకు ఎదురుగుండా ఒక కొట్టువుంది. అక్కడకువెళ్ళి మందువుందా? అని అడుగుతారు, కొనుక్కుంటారు. ఆఫీసర్స్ అందరికీ ఈ విషయం తెలుసు. రెండుమూడు సార్లు ఆఫీసర్ల దృష్టికి తీసుకువచ్చాను. ఆక్కడకి ఎట్లాపోతామండీ, మరోచోటికి పోతాం' అని అంటారు. ఈ విషయంలో ఏమిశ్రద్ధ తీసుకోవడంలేదు. మంత్రిగారికి ఒకసారి నవ్వుతూ చెప్పానుకూడ. సత్తెనపల్లివచ్చినప్పుడు మీరుకూడ ఆక్కడకువెళ్ళి చూడవచ్చునని. దీనినిగూర్చి చాలా తీవ్రంగా ఆలోచించవలసివున్నది.

ఇంక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలున్నాయి. ఈ కార్యక్రమాలలో బీద వారికి సహాయంచేయడానికి ఎక్కువగా ఉద్దేశించబడినప్పటికి ఆచరణలో మాత్రం ఉన్నవారే వీటిని అనుభవిస్తున్నారు. ప్రత్యేకంగా వీరికి అని గాకుండా బీదవారందరికి వీటిని వర్తింపజేస్తూ బీదతనమే ముఖ్యంగా గమనిస్తూ యీకార్యక్రమాలను నిర్వహించినట్లయితే కొంతవరకైనా యీ పథకాలవలన బీదవారికి ప్రయోజనం కలగడానికి అవకాశమున్నదని మనవిజేస్తున్నారు. హరిజనులు, వెనుకబడినవారు, విముక్తజాతులు మొదలైన పేర్లతో మనం కార్యక్రమాలను రచిస్తున్నప్పటికి, ఆచరణలోమాత్రం ఆశయానికి విరుద్ధంగా జరుగుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా గమనించవలసి వున్నదని మనవిజేస్తున్నాను.

నల్లమలై ఏరియా, హరికోటఏరియా—యీ రెండింటిలో షెడ్యూల్డు ఏరియాలలో చేర్చాలని చాలరోజులనుంచి అడుగుతున్నాము. కేంద్రప్రభుత్వానికికూడ వ్రాశారని నా నమ్మకం. చేర్చినట్లయితే వారికి కొంతప్రయోజనం ఉంటుంది. ఎరుకల, ఏనాది, సుగాలీలు వున్నారు. వీరంతా ఆంధ్రప్రాంతంలో విముక్తజాతులలో వున్నారు. కొంత సౌకర్యం పొందుతున్నారు. తెలంగాణాప్రాంతంలో వుంటున్నవారినికూడా కలిపితే బాగుంటుంది. వీరు యిక్కడ దాదాపు 6 లక్షలమంది వున్నారు. వీరు ఆర్డినరీ జనాభా లెక్కలలోకే వస్తున్నారు కాని షెడ్యూల్డు లెక్కలలోకి రావడంలేదు. వీరినికూడ కలిపితే షెడ్యూల్డు జాతులవారు 20 లక్షలమంది అవుతారు. వీరి విషయం మన ప్రభుత్వం అనుకూలంగానే కేంద్రప్రభుత్వానికి వ్రాసింది. కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నాం అన్నారు. తెలంగాణావారికి లేనేలేదుకనుక ఆంధ్రలో వున్నవారినికూడ తొలగించేస్తే తగదావుండదు. యిద్దరూ సమానంగా వుంటారు అన్నారు. ఇంతకంటే అన్యాయం మరొకటి వుండదు. కేంద్రప్రభుత్వం మళ్ళీ ఆలోచించాలి. రాష్ట్రప్రభుత్వం మళ్ళీ స్ట్రాంగుగా వ్రాయాలి. ఈనాడు గ్రామాలలో హరిజనులకూ యితరులకూ కలిపి యిళ్ళు కట్టడం చాల అవసరం. 1931–32లో గాంధిగారు ఉపవాసం చేస్తానన్నరోజున హరిజన ఉద్యమం ఎంత ఉధృతంగా జరిపామో జ్ఞాపకం చేసుకుంటే ఈనాడు హరిజనులకు భానిసత్వం వచ్చిందా లేక స్వేచ్ఛావాయువులు ఎక్కువ వచ్చాయా అంటే—అడ్మినిస్ట్రేటివ్ స్ట్రక్చర్ గాని, సోషల్ స్ట్రక్చర్ గాని వారిని మరింతభానిసలుగా తయారు చేస్తున్నాయి ఎవరికైనా దణంపెట్టికొని బ్రతికితే సరిపోతుందేమో ఆనే ఫరిస్థితిలో వారుంటున్నారు. ఇకనామిక్ బేసిస్—ఇదంతా అధికారులలో వుంది. వారు క్రిందివారిని తలకాయ ఎత్తనీయడంలేదు. ఫ్యూడలిజం ఎక్కువ అయిపోయింది. అందువల్ల కోర్టులకు వెళ్ళినప్పుడు వీరి డిఫెన్సుకు ప్రభుత్వం అవకాశం యివ్వకపోతే వారికి యిచ్చిన హక్కు రక్షింపబడుతుందనే విశ్వాసం నాకు లేదు. ఈనాడు మాలపల్లెల పరిస్థితి చాల విషాదంగా వుంది. హరిజనుల హాస్టలు పాడువనీ, తక్కినవన్నీ మంచివనీ వుద్దేశం వున్నట్లు చెబుతున్నారు. మంచివి మంచివి, చెడువి చెడువి. ఉన్నతకులాలవారిలో చాలామంది దీనిని ఒక వ్యాపారంగా సాగిస్తున్నారు. హరిజనులు వ్యాపారంగా చేస్తున్నారని కొంతమంది అంటున్నారు. అయితే, అందులో ఒక్క హరిజనుడైనా డబ్బు తింటున్నారు. ఉన్నతకులాలవారు నడిపేవాటిల్లో అంతా వారే తింటున్నారు. హరిజనులకు ఒక మనవి చేస్తున్నాను. హరిజనుల హాస్టల్సులో తిసేస్తే వారి విద్యార్థులకే నష్టమై, వారు తిట్టుతారు. వారు సక్రమంగా నడిపిస్తే తక్కినవాటిని మేము అపోజ్ చేస్తామని చెబుతున్నాను. కలేల్కర్ రిపోర్టును లచ్చన్నగారు మెన్షన్ చేశారు. ధేబర్ కమిటీ రిపోర్టులో వివరంగా వుంది. మన ప్రభుత్వం వేసిన వెన్నెలకంటి రాఘవయ్యగారి

కమిటీ రిపోర్టు యిచ్చారు. ఫాదర్ ఎల్విన్ అనే ఆంత్రపాలజిస్టు చాల సమగ్రమైన రిపోర్టు తయారుచేశారు. ఈ రిపోర్టులు చూచి సమగ్రంగా చేయకపోతే అన్యాయం అవుతుంది. మళ్ళానీ రిపోర్టులో స్కాలింజర్సునుకూడ అందరితో సమాన స్థాయిలో ఉండేట్లు చేయాలన్నారు. అదికూడ చూడవలసిన అవసరం వున్నది. హరిజనులకు యిళ్లు కట్టే విషయం సమితులకు యిచ్చాము. మంచిదే. డీసెంట్రలైజేషను కావలసినదే. కేంద్రప్రభుత్వాన్ని అడిగి అయినాసరే హరిజనులకు, విముక్తజాతులకు కొన్ని యిళ్ళు యినా కట్టితే వారు కొంచెం బాగా బ్రతకడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. పిచ్చయ్య (పొయకరావుపేట) : ఆధ్యక్షమహాశయా, ఈనాడు చర్చిస్తున్న పద్దు సుమారు 80 లక్షలమంది ప్రజలకు సంబంధించినది. ఆంధ్రరాష్ట్రంలోని జనాభాలో సుమారు 4వ వంతు జనాభాకు సంబంధించినది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోగాని, సాంఘికపరిస్థితులలోగాని ఈ జనాభాకువున్న స్థానం ఏమిటి? వీరు నిర్వర్తించవలసిన పాత్ర ఏమిటి, వారియెడల ప్రభుత్వం యొక్క ఆర్థిక బాధ్యతలు ఏమిటి, సాంఘిక న్యాయం సమకూర్చడానికి ఒనరులేమిటి అనేవి చూచినప్పుడు స్పష్టంగా అర్థంఅవుతాయి. అనేక రాష్ట్రాలలో వెనుకబడిన హరిజనులున్నారు. వీరినిగురించి పార్లమెంటు ఎంక్వయిరీ కమిటీ నియమించింది. రెండు రిపోర్టులనుసబ్మిట్ చేసింది. వాటిలో ఏమివుందో ఈ సందర్భంలో చెప్పకతప్పదు. హరిజనులలో ఎక్కువ మంది వ్యవసాయ కూలీలుగా బ్రతుకుతున్నారు. ఎక్కువమంది అంటరానివారుగా పరిగణించబడుతున్నారు. సంవత్సరంలో నాలుగునెలలు వీలాంటి వృత్తికూడ లేకుండా వుంటున్నారు అని స్పష్టంగా చెప్పారు. అంతేగాదు, మిగతా 8 నెలల్లో వారికిచ్చే కూలి ఇన్ సఫిషియంట్ గా, గంజిత్రాగడానికిమాత్రమే సరిపోయేదిగా వున్నది తప్ప సరైన యిళ్ళలో నివసించడానికిగాని, ఆరోగ్యవసతులు కలిగివుండడానికి గాని, మంచి ఆహారం పొందడానికిగాని సరిపోవటలేదనికూడ స్పష్టంగా చెప్పారు. పవిలేని నాలుగు నెలల్లోను ధనవంతులదగ్గర, భూస్వాముల దగ్గర అణా, బేడ ఫడ్డీలకు అప్పులు తెచ్చుకోవడంవల్ల ఒక్కొక్క కుటుంబం సగటున 150 రూపాయలనుంచి 250 రూపాయల వరకు అప్పులబాధతో వుంటున్నదని ఆకమిటీ చెప్పింది. వారి ఆర్థికపరిస్థితి అధ్వాన్నంగావుంది. వారు ఈ ప్రజల జీవనపరిస్థితిని మెరుగుపర్చడానికి కొన్ని సూచనలు చేశారు. గ్రామీణప్రాంతంలో నిరుద్యోగసమస్యను రూపుమాపాలంటే వీరంతా వ్యవసాయంమీద నిమగ్నులయ్యేటట్లు చూడాలని ప్లానింగు కమీషను చెప్పింది. అదనపుభూములు సాగులోకి తెచ్చి భూములివ్వాలని చెప్పింది. మొదటి ప్రణాళికలోను,

రెండవ ప్రణాళికలోనుకూడ ఇరిగేషను వసతులు కలిగించి, మిడియం సైజు, మధ్య తరగతి పాజెక్టులు కట్టి వాటిక్రిందవున్న బంజరుభూములు వ్యవసాయ కార్మికుల కివ్వడంవల్ల నిరుద్యోగ సమస్యను చాలవరకు పరిష్కరించవచ్చని స్పష్టంగా చెప్పింది. అది ఏ కమ్యూనిస్టుపార్టీ గాని, దేశంలోవున్న ఏ యితర అతివాదపార్టీ గాని చెప్పినట్లు యితే నమ్మడానికి వీలులేదని కొట్టేస్తే నాకు ఆభ్యంతరంలేదు. ప్లానింగు కమీషను చెప్పినప్రకారం నడచుకుంటున్నామని చెప్పుకొనే ప్రభుత్వం ఈ సూచనలను ఎంతవరకు అమలులో పెడుతోందని అడుగుతున్నాను. ఇప్పటికి రెండు ప్రణాళికలు పూర్తయ్యాయి. కొన్ని పాజెక్టులు నిర్మించడంవల్ల కొన్నివేల ఎకరాలబంజర్లు సాగులోకి వచ్చాయి. ప్లానింగు కమీషను చెప్పినట్లుగా నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి వ్యవసాయ కార్మికులకు బంజరుభూములు పట్టాలమీద యిచ్చారా అని అడుగుతున్నాను. అసలు ఈ ప్రభుత్వాలకు ప్లానింగు కమీషను అంటే నమ్మకం వుందా? వెనుకబడిన తరగతుల ఆర్థికపరిస్థితిని మెరుగుపర్చాలనే ఆలోచనవుంటే చిత్తశుద్ధితో ఆపని ఎందుకు చేయరని అడుగుతున్నాను.

బంజరుభూములను వ్యవసాయకార్మికులకు ఇవ్వలేదు సరికదా, ఆ భూములను అట్టేపెట్టలేదు. రాజకీయబాధితులనే ఒక సైన్యాన్ని సృష్టించి వందల వేలఎకరాలు వారికి కట్టబెట్టారు. ఇంకా ఏమైనా భూములున్నాయంటే వాటిని పంచడానికి ఎమర్జెన్సీ అడ్డంవచ్చింది. అవన్నీ సిపాయిలకు ఇస్తామని వారితరపున వకాల్తా పుచ్చుకుని మేముతప్ప వారినిగురించి మాట్లాడడానికి ఎవరికి హక్కు లేదన్నట్లు మాట్లాడుతున్నారు. అయినప్పటికి సాగుకు లాయకీఅయిన భూములు ఆంధ్ర తెలంగాణాలలో 40 లక్షల ఎకరాలవరకు ఉన్నాయి. నీటివసరులు కల్పిస్తే మరొక 40, 50 లక్షల ఎకరాలు సాగులోనికి తీసుకురావచ్చును. మొత్తం 80, 90 లక్షల ఎకరాలవరకు ఆంధ్రదేశం ఈ బంజరుభూములున్నాయి. వీటిలో కొంతభాగం సిపాయి కు కేటాయించవచ్చును. కాని జవానును అడ్డంపెట్టి 30, 40 సంవత్సరాలుగా సాగుచేస్తూ ఎన్నో కష్టాలనోర్చి కొన్ని వంద పెట్టి భూములను పారవరతం చేసినవారికి ఎమర్జెన్సీ కారణంగా పట్టాలు ఇవ్వకపోతే అధికాహారోత్పత్తికి సహాయపడుతుందా అని అడుగుతున్నాను. రెండవ ప్రపంచయుద్ధ సందర్భంలో బ్రిటిషువారు అధికాహారోత్పత్తి ప్రోత్సహించడానికి ఈ బంజరుభూముల ఉద్యమాన్ని వారే ప్రవేశపెట్టారు. కొన్నివేల ఎకరాల బంజరు భూములను సాగులోనికితెచ్చి వేలకొద్ది టన్నుల ఆహారోత్పత్తిని పెంచడానికి పరాయి ప్రభుత్వమైన బ్రిటిషుప్రభుత్వమే పూనుకున్నది. ఈరోజున దేశంలో ఎమర్జెన్సీ అంటున్నాము. ప్రతిసంవత్సరం కోట్ల విలువగల ఆహారధాన్యాలను ఇతర దేశాలనుంచి

తెప్పిస్తున్నాను. దేశంలో interestతోనైనా బంజరుభూములను అభివృద్ధిపరచే సాగుదారునికి పట్టాఇచ్చే అధికారాహారోత్పత్తికి ఆలోచన చేయకపోవడం విచారకరమైన విషయం. బ్రిటిషుప్రభుత్వానికి ఉన్న దూరదృష్టికూడా కాంగ్రెసుప్రభుత్వానికి లేదా అనే అనుమానం కలుగుతోంది. ప్లానింగ్ కమిషన్ చెప్పిన మేరకైనా ఈ బంజరుల సమస్యను పరిష్కరించవలసిఉన్నది. ఈ 70, 80 లక్షల ఎకరాలను వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పంచగలిగితే ఎంతో పెద్ద ఎత్తున మూడు వంతుల నిరుద్యోగ సమస్యను పరిష్కరించగలిగినవారం అవుతాము. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి చిన్నతరహా పరిశ్రమలనుకూడా అభివృద్ధి చేయాలని ప్లానింగ్ కమిషన్ చెప్పింది. వ్యవసాయంలో absorb అయినవారు పోగా మిగిలినవారందరికి చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలని చెప్పారు. చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించే విషయంలో హరిజనులకు ఇతర వెనుకబడిన తరగతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరగడంలేదు. ఈ విషయం చాలా తీవ్రంగా భావిస్తున్నాను. ఇండ్లస్థలాల సమస్య గురించి అనేక మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. 15,20 సంవత్సరాలనుంచి అప్లికేషన్లు పెట్టినా ఈ సమస్య పరిష్కరింపబడలేదని ఇక్కడ చెప్పారు. నేను ఒక విషయం అడుగుతున్నాను. మీరు చిత్తశుద్ధిగా హరిజనుల ఇండ్ల సమస్యను పరిష్కరించాలని కోరితే తెలంగాణా అభివృద్ధి నిమిత్తమై తెలంగాణా శాసనసభ్యులందరినిచేర్చి రీజనల్ కమిటీని ఏర్పాటు చేసినట్లుగానే 40,45 మంది వరకు ఉన్న హరిజన శాసనసభ్యులను గిరిజన శాసనసభ్యులకుచేర్చి ఒక కమిటీని నియమించి హరిజనులకు సాంఘిక న్యాయం, ఆర్థికాభివృద్ధి కలిగేటట్లు ఎందుకు చేయరని అడుగుతున్నాను. రాబోవు సంవత్సరంలో నైనా ఇటువంటి కమిటీని హరిజన, గిరిజన శాసనసభ్యులతోచేర్చి, ఏర్పరచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇండ్లస్థలాల సమస్య గురించి చెప్పవలసి ఉన్నది. ఆంధ్ర దేశంలో 18521 పట్టాలున్నాయి. వాటిలో 8062 పట్టాలకు ఇండ్లస్థలాలు కావాలి. వెంటనే మాత్రులు మంజూరు కావలసినవి మూడు వేలున్నాయి. ఉన్నటువంటి పరిస్థితి ఇది. ఊధృతరంగాఉన్న ఈ ఇండ్లస్థలాల సమస్యనుకాని పరిష్కరించడానికి కేటాయించిన నిధులు సరిపడతాయా అని అడుగుతున్నాను. ఈ సందర్భంలో ఒక్క విషయం చెప్పాలి. మన లైబ్రరీలో శాసనసభ పాత ప్రొసీడింగ్సు చదువుతూంటే అప్పుడు హరిజన మంత్రిగా ఉన్న లచ్చన్నగారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ నావద్ద ఉన్న అప్లికేషన్లు అన్నీ పరిష్కారం చేయాలంటే నాకు 25 లక్షలు రూపాయలు కావాలి; నాకు బడ్జెటులో కేటాయించినది 6 లక్షలు మాత్రమే అన్నారు. ఇది 1956వ సంవత్సరంలో చెప్పినమాట. ఈ నాటికి అదే పరిస్థితి అని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం కేటాయించినది ఏడు లక్షలవలోపు. ఈనాటి పరిస్థితిలో ఆలోచిస్తే, సంవత్సరానికి కనీసం

20 లక్షలు చొప్పున కేటాయిస్తే ఆ డబ్బు అంతా న్యాయంగా పంచిపెడితే 15,20 సంవత్సరాలలోనైనా హరిజనులు, వెనుకబడిన జాతులవారి ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరించుకోగలుగుతాము. సంవత్సరానికి 6,7 లక్షల చొప్పున కేటాయించి ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరించాలంటే 150,200 సంవత్సరాలు పడుతుందని మనవిచేస్తున్నాను. ఈ విధమైన నత్తనడకతో ప్రారంభిస్తే ఈ సమస్య ఏరకంగా పరిష్కరిస్తారో ఎవరికి అర్థంకాని విధంగా ఉంది. ఎమర్జెన్సీ కారణంగా మంచినీటి బావులకై 50 లక్షల మాత్రమే కేటాయించారు. ఇది చాలా హాస్యాస్పదంగా ఉంది. ఒకవైపు దేశంలో కలరా ఉందని చెబుతున్నాము. హరిజనులు, గిరిజనులు కుంటలలో కాలువలలో పారే మురికినీరు, బురదనీరు, త్రాగుతున్నారని ఒకవైపు అంగీకరిస్తున్నాము. గత సంవత్సరంలో ఇచ్చినదానికంటే 50 లక్షలు తక్కువ చేయడం ఏ విధంగాను సమర్థనీయం కాదని మనవి చేస్తున్నాను. హరిజన హాస్టల్సు, ఇండ్లస్థలాల విషయమై చెప్పాలి. ఏ గ్రామంలోనైనా ఒక వంద గడప హరిజనులుంటే ఏ ఒక్కరో చదువుకొంటూంటారు. వారిలో ఎవరికో ప్రభుత్వం సహాయం చేస్తుంది. దేశంలో నూటికి 80 మంది 90 మంది వరకు ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నవారే ఉన్నారు. ఎవరికో ఒకరికి హరిజనులలో స్కాలర్ షిప్పులు ఇచ్చే సందర్భంలో విశాలదృష్టితోను హుందాతనంగాను మాడకపోవడం బాధగా ఉంటున్నది. చదువుకున్న వారే కొంతమంది హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల విద్యార్థులనుద్దేశించి మీరందరు కాంగ్రెసు ప్రభుత్వానికి అల్లుళ్ళయ్యా, మీకు ఏమిటి అని విమర్శనలు చేయడం బాధాకరమైన విషయం. ఏవో కొన్ని లక్షలు వారికి కేటాయిస్తే డబ్బు అంతా వారేతినేస్తున్నారు. మిగతా కులాలలో కూడా పేదవారున్నా వారే అంతా గుటకాయస్వాహా చేస్తున్నారనేవారు కొంతమంది. ఇటువంటి దృక్పథం ఏ మాత్రం సహాయపడదు. ఇచ్చే స్వల్పమైన సహాయం సకాలంలో ఇవ్వాలి. హరిజన హాస్టల్సుగురించి అనేకమంది చెప్పారు. ఇప్పుడు విద్యార్థికి రు. 15 లు ఇస్తున్నారు. దానిలోనే వార్డెన్ కుటుంబం బ్రతకాలి; అద్దె ఇచ్చుకోవాలి. ప్రవేటు హాస్టలులో మిగిలిందే ఏమైనా విద్యార్థికి తిండి రూపంలో వెడుతుంది. చలపతిరావుగారు మనవిచేశారు. రు. 15 లతో వచ్చే తిండిలో విటమిన్లు, nutrition value లేకపోతుంది అని ఇటువంటి తిండితో హైస్కూలు, కాలేజీల విద్యార్థులు ఏ రకంగా శరీర పటుత్వాన్ని పెంచుకోగలుగుతారు? కనీసం రు. 25 లకైనా పెంచితే కాని వారు ఆరోగ్యంగా బ్రతికి మానసిక శక్తులను పెంపొందించుకొనే అవకాశం ఉండదు. కాలేజీలో చదువుకొనే హరిజన విద్యార్థులున్నారు. మదరాసులో నేను చదువుకొన్నప్పుడు విక్టోరియా హాస్టలులో హరిజన విద్యార్థులు, వెనుకబడిన విద్యార్థులు ఉంటే సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు నుంచి ఫలానా విద్యార్థులకు యివ్వడలచు

కున్నామని చీటీ తీసుకొని సంవత్సరం చివరలో వచ్చినా ఏ సెల జీతం ఆ సెల అడిగే పని లేకుండా remit చేసుకునేవారు. ఇప్పుడుకూడా మదరాసు రాష్ట్రంలో ఆ పద్ధతి ఉంది. మదరాసు సిటీలోను, రూరల్ ఏరియాస్‌లోను ఉంది. ఆ పరిస్థితి ఆంధ్రదేశంలో లేదు. గత సంవత్సరం నుంచి ప్రభుత్వ ఇంజనీరింగు, మెడిసను, ఇతర ప్రొఫెషనల్ కళాశాలలో చదువుకునే హరిజన విద్యార్థులకు ఈ అవకాశాన్ని కలుగజేశారు. ప్రయివేటు హాస్టల్సులో ఉండి చదువుకునే హరిజన విద్యార్థులకు యీ అవకాశంలేదు. దీనినికూడా ప్రభుత్వం ఆలోచించాలి. కాలేజీలోచేరి పుస్తకాలు కొనడం ఒక పెద్ద సమస్య. స్కాలర్షిప్సు యిచ్చేది మార్చి, ఏప్రిలు నెలల్లో యిస్తూంటారు. ఏ నెలకానెల 40–50 రూపాయలు మెస్సు చార్జీలు కట్టడం సాధ్యమయే పనికాదు. ఫలానా యోగ్యులయిన విద్యార్థులకి స్కాలర్షిప్సు యిస్తామని వార్డన్సుకి హామీయిస్తే ప్రభుత్వం యిచ్చే స్కాలర్షిప్సునుంచి డబ్బు రెమిట్ చేసుకునే సదుపాయాలు మదరాసులోలాగ యిక్కడకూడా కలుగజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్ష మహాశయా, ఉద్యోగుల మెరిట్‌ని గురించి కొన్ని అభిప్రాయాలు వెలిబుచ్చడం జరిగింది. ఉద్యోగాలు అన్నప్పుడు ఒక గ్రేడులో 120 ఉద్యోగాలుంటే హరిజనులకు కేటాయిస్తున్నారు. 60 ఉంటే 4–3 ఉంటున్నాయి. మేము కోరేది రిజర్వేషను ప్రిన్సిపిల్ అంగీకరించిన తరువాత 6–7 పూర్తి చేయండి. హరిజనులకు కేటాయించిన వాటిని హరిజనులకే యివ్వాలని అడగడంలో ఎందుకు పొరపాటుగా అర్థం చేసుకోవాలో అర్థం కావడంలేదు. 120 ఉద్యోగాలలో 6 మాత్రం కేటాయించి అందులో రెండు మాత్రమే fill up చేసి మిగతా నాలుగుని పూర్తి చేయడానికి administrative efficiency పోతుంది. కొంపలారిపోయే ప్రమాదం ఉందనేగోల అర్థం కాకుండా ఉంది. అలాగే మెరిట్. కొంతమంది మేధస్సు కగిలిన విద్యార్థులున్నారు. దానికి భౌతిక పరిస్థితులు కావాలంటాను. హరిజన విద్యార్థులు P.U.C. చదవడంలో ఆర్థిక హంగులుండవు. ఇతర విద్యార్థులు P.U.C. చదివితే వారికి ప్రతి సబ్జెక్టులోను ప్రయివేటు మాస్టరు అందుచేత 70–80% మార్కులు తెప్పించుకుంటారు. అవి రాకపోతే మార్కులవేటకుపోయి మెడిసన్ సీటుకన్నా ఇంజనీరింగు సీటుకన్నా సరిపోయేమార్కులు వేయించుకుని ఆ రకంగా ప్రొఫెషనల్ కాలేజీలలో చేరుతారు. ఆర్థిక హంగులున్నవారితో బీదవారికి పోటీపెట్టి మెరిట్ లేదని మార్కులు రావడంలేదని చెప్పడం న్యాయంకాదు. ఉద్యోగాలకు కాంపిటేటివ్ ఎగ్జామినేషన్సులో కూర్చొనరాదాఫి పరీక్షలలోపాసయి ఉద్యోగాలకు రాకూడదా అని చెబుతారు. అందులోకూడా ఎంతమంది మేరిటుమీద వస్తున్నారఫి I.A.S. నుంచి ప్రతిదానికి రికమెండేషన్స్, ఫలానా candidate ఉన్నాడని ఆ భాగవతం అట్లా ఉంటే ఏదో మెరిటు ఉందని మోసం చేయడేరి ఎందుకఫి అది

న్యాయంకాదని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అధ్యక్ష మహాశయా, ప్రొహిబిషను గురించి రెండు మూడు మాటలు చెప్పవలసిన అవసరముంది. నీరా పాప్పును ఆక్ష ను పెట్ట డానికి ప్రభుత్వం అంగీకరించడంద్వారా ఆంధ్రదేశంలో అనేకసంవత్సరాలుగా ప్రొహి బిషను రద్దు చేయాలని ఆందోళన చేసే ప్రజలకు ఇది ఒక రకంగా విజయమని డైరెక్టుగా ఒప్పుకోపోయినప్పటికీ ఇన్ డైరెక్టుగా అంగీకరించిని విషయమే. అయితే ఇంకా ప్రతిష్టంచి కొన్ని ఏవో అడ్డం వస్తున్నాయి. వాటినికూడా కాస్తజాగ్రత్తగా ఆలో చించి తొలగించడం మంచిదని మనవి చేస్తున్నాను. ఈ సెల శ్రీకాకుళం జిల్లాలో, విశాఖపట్నం జిల్లాలో రెండుచోట్ల కాల్పులు జరిగాయి. ప్రొహిబిషను పోలీసులు మధ్య గ్రామాలలో రెండుచోట్ల కాల్పులు జరిపారు. కల్లు గీసేవారిని పట్టుకునే పేరుతో ఒక పార్టీ వెళ్ళుతూ ఉంటుంది. వారి దగ్గర తుపాకులు, కత్తులు, లాటీలు ఉంటాయి. వా స్త వంగా ఆ పార్టీ వెళ్ళేది మామూళ్ళు వసూలు చేసుకొనడానికి తప్ప ప్రొహిబిషనుని అమలు జరపడానికి కాదు. ఏ సెలకు ఆ సెల ఖాతాదార్లదగ్గర మామూళ్ళు వసూలు చేసుకుంటున్నారు. Enquiry జరిపిస్తే తెలుస్తుంది. ఇనస్పెక్టరుకు జీతంకాక సెలకు కనీసం మూడువేల రూపాయలు ఆదాయంవస్తుంది. మూడువేలు అతిశయోక్తిఅనుకుంటే రెండువేలయినా మామూళ్ళు సంపాదిస్తారు. క్రింది ఉద్యోగులకు తర తమ భేదాలలో ముడుతుంది. ఈ రకంగా కొంతమంది వ్యక్తులకు ధారాదత్తం చేయకూడదు. స్కీము ఫెయిలయినదని అంగీకరించినప్పుడు scrap చేసి ఆ డబ్బును ప్రొజెక్టులకు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగించాలని మాత్రం ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే కొన్ని కొన్ని విమర్శలుకూడా జరుగుతున్నాయి. కొంతమంది పెద్దలు మాట్లా డుతూ ఉపన్యాసంయొక్క ప్రారంభంలోను మధ్యలోను కూడా హరిజనులను గురించి మాట్లాడేటప్పుడు మానవత్వం పెల్లుబికి అపరగాంధీలాగ హరిజను లను యివ్వాళే ఉద్ధరిస్తారనే అభిప్రాయం ఏర్పడుతుంది. ముగింపు వచ్చేసరికి హరిజను లకు పెద్ద ఉద్యోగాలు అవసరంలేదు. బంజరు భూములు, చవిటి భూములు పనికిరావు అంటారు. ఈ రకమైన ఆలోచనా విధానం హరిజనులకు వెనుకబడినవారికి ఏ రకంగా సహాయపడతాయని అడుగుతున్నాను. వారి ఆలోచనా విధానాన్ని పునఃపరిశీలన చేస్తే తప్ప దేశంలోని హరిజనులుగాని ముందుకు పోవడానికి సహాయపడదు. సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు గురించి ఒక విషయం చెప్పవలసిన అవసరముంది. ఆఫీసులోఉన్న డైరెక్ట రుకిగాని P.A.కి గాని ఆఫీసుమీద ఎక్కువ కంట్రోలుతో శక్తివంతముగా పనిచేయించే ఏర్పాట్లు చేయకపోతే పరిస్థితి బాగుపడదని మనవి చేస్తున్నాను. ఒక చిన్న ఉదాహ రణ చెబుతాను. నాలుగు రోజుల క్రితం సోషల్ వెల్ఫేరు ఆఫీసుకి వెళ్ళి తిరిగి వస్తున్న సందర్భంలో అక్కడ అరవై ఏళ్ళ ముసలి ఏడుస్తున్నారు. ఆయన కూతురు విశాఖపట్నం

మెడికల్ కాలేజీలో Second year medicine చదువుతున్నది. నిరుడు స్కాలర్షిప్ యిచ్చారు. ఈ సంవత్సరం renew చేయలేదు. నిరుడు యిచ్చిన స్కాలర్షిప్పును renew చేయడానికి ఎందుకు జరుగుతుందో అర్థం లేదు. ఆలస్యం కారణంగా వారం రోజులలో డబ్బు కట్టకపోతే హాస్టలునుంచి బయటకు వెళ్ళాలని ఉత్తరవులు జారీచేశారు. వెంటనే P.A. దగ్గరకు కాగితం తీసుకొని వెళ్ళి సూపరింటెండెంటుతో చెబితే మూడు నాలుగు రోజులలో స్కాలర్షిప్ యిస్తారని చెప్పారు. ఇలాంటి కేసులు ఉండవచ్చు, బయట పెట్టడం ఇష్టం లేదు. ఇప్పటికయినా శక్తివంతంగా సామర్థ్యంతో ఆఫీసులు నడపాలని కోరుతున్నాను. ప్రభుత్వ లోపం లేదు. కేటాయించేడబ్బు ఏ ఫిబ్రవరిలోనో మార్చిలోనో యిచ్చే పద్ధతి కాకుండా మొదటిలోనే కేటాయించండి. వచ్చిన అప్లికేషన్లు అన్ని చాల జాగ్రత్తగా పరిశీలించి ఎవరు యోగ్యులో ఎవరుకారో నిర్ణయించుకొనడానికి ముందుగా డబ్బు బట్వాడా చేయడానికి వీలుంటుంది. చివరగా డబ్బు కేటాయిస్తే దుర్వినియోగం అవడానికి అవకాశం ఉంది. ఆపద్ధతిని మానుకోవాలి. హరిజన విద్యార్థులకు యిప్పుడు కేటాయించిన డబ్బు హరిజనులకు ఏమాత్రం సరిపోదు. వెనుకబడిన స్కాలర్షిప్పుకోసం పెట్టుకునే అప్లికేషన్లు ఎక్కువభాగం తిరస్కరించబడుతున్నవి. 50% మార్కుల basis మీద యిస్తున్నారంటే వెనుకబడిన తనానికి సహాయంకాదు. వారిలో కొంత మెరిటు ఉన్నవారికియ్యి కళ్ళనీళ్ళు తుడవడంతో సమానమైన సహాయంతప్ప నిజమైన సహాయం కాదు.

1.30 P.M.

The House then adjourned till Half Past Eight of the Clock on Monday, the 18th March 1963.

UNSTARRED QUESTIONS

Fire Engines in Service

88—

1401 Q.—*Sri K. Guruswamy Reddy*:—Will hon. the Chief Minister be pleased to state:

(a) the taluq-wise and district-wise number of fire engines in service in the whole state:

(b) the number of villages to which help was rendered by these fire engines during the years 1960 61 and 1961-62 respectively;

(c) the number of casualities due to the fire accidents and

(d) the value of the properties damaged in the years 1960-61, 1961-62?

A:-* Statements furnishing the requisite particulars have been placed on the Table of the House.

Theft Cases Reported to Cumbum Police Station

89—

2498 Q.—*Sri P. Subbaiah*:—Will hon. the Chief Minister be pleased to state:

(a) how many cases of theft have been reported in Cumbum Police Station, Kurnool district from January, 1962 uptill 15—10—1962; and

(b) how many cases have been detected and offenders convicted?

A:—(a) 12 (twelve).

(b) Number of cases detected 10 (ten).
Number of offenders convicted 3 (three).

---

* Vide pages 930-932

Kidnapping of Girls

90—

2771 Q.—*Sri N. Venkataswamy*:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government are aware that many girls are being kidnapped from our State and or being sold in Punjab and other States;

(b) the number of girls kidnapped; and

(c) the action taken by the Government thereon?

A:-(a) A few instances of kidnapping of girls from this State for sale in Punjab and other States have come to the notice of Government.

(b) Altogether, there were 8 such instances, during the last five years. Of the 8 girls involved in these 8 cases 2 were sold at Bombay and the remaining 6 were sold in the Punjab State.

(c) Necessary steps have been taken to prevent the recurrence of such cases. Steps are also being taken to see that the offenders in the 8 cases reported are awarded deterrent sentences by the courts.

Survey of Industries in Kodangal and Kosgi Constituencies

91—

1655 (2071) Q.—*Sri Rukma Reddy*:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether any survey was conducted with regard to industries in Kodangal and Kosigi Constituencies;

(b) the village-wise number of industries (small and big) functioning in Kodangal and Kosigi Constituencies at present; and

(c) the steps taken by the Government to accelarate the progress of the above industries (village-wise) during

the 1st and second plan periods and 1st year of Third Five Year Plan ?

A:-(a) In 1959 a comprehensive industries survey was conducted by the Industries Department in the entire districts of Mahaboobnagar and Kurnool including Kodangal and Kosigi Constituencies respectively.

(b) & (c) * A statement is placed on the Table of the House.

Scholorships to the Students of Backward Classes

92—

41 (496) Q.—*Sri P. Panasa Ramanna*:—Will hon. the Minister be pleased to state :

(a) the amount spent towards scholarships for the students of Backward Classes during the year 1961-62;

(b) the number of applications received;

(c) the number of eligible applications thereon; and

(d) the number of students to whom the scholorships ha ve been given ?

A:—(a) Rs. 43,22,149.92

(b) 43,473

(c) 20,157

(d) 10,138

Police Cases filed in Nuzvid and Tiruvur Taluks

93—

222 (1557) Q.—*Sri Peta Bapaiah*:—Will hon. the Chief Minister be pleased to state :

(a) the village-wise number of police cases filed in Nuzvid and Tiruvur taluks, Krishna district, for the cutting down of reserve forests and taking illegal possession of the same; and

(b) the number of cases decided therein, and those still pending respectively ?

A:—(a)

---

* Vide pages 933 to 937

Name of the taluk	Name of the village	No. of police cases filed
(1) Nuzvid taluk	Katrenipadu	1
	Battulavarigudem	1
	Seetharamapuram	1
(2) Tiruvur taluk	Tatakuntla village	1

(b) All the above cases have been disposed of, except the case filed in Seetharamapuram village in Nuzvid taluk which is pending trial before the Court.

Working Plans for the Forest Division

94—

2306 Q.—*Sri P. Rajagopal Naidu*:—Will hon. the Chief Minister be pleased to state:

(a) The number of working plan parties engaged in the preparation of working plans for the forest divisions in the State;

(b) the number of divisions in which the preparation of working plans completed by now; and

(c) the estimated cost of each plan in each forest division?

A:—(a) Eight.

(b) Nine, since 1956.

(c) Rs. 1,17,000.

Forest Produces

95—

2328 Q.—*Sri P. Rajgopal Naidu*:—Will hon. the Chief Minister be pleased to state:

(a) the time allowed for the removal of various forest produces under the permit system; and

(b) the reason for not extending the period for twenty four hours?

A—(a) The period allowed depends upon the distance and also the nature of produce to be removed from the forests.

(b) if a period, longer than that required to transport forest produce is given, the permits are likely to be misused.

Applications for Lands in Warangal District.

96—

1701 (2293) Q.—*Sri N. Yathi Raj Rao*:—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) the No. and names of political sufferers who submitted applications for lands in Warangal district.

(b) the No. and names of persons to whom lands were assigned so far; and

(c) the reason for not assigning the land so far, to the remaining persons?

A:—(a) 1,163 applicants.

(b) 208 grantees.

As regards the particulars of the names of persons, the time and labour involved in furnishing the particulars in this case are not commensurate with utility.

(c) the land applied for by the political sufferers are of objectionable categories such as Reserve Forest land etc., and most of them also have not produced original certificates.

Assignment of Lands to the Political Sufferers in Mollagunta Sea Area.

97—

1745 (2554) Q.—*Sri M. Pitchayya*:—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether is it a fact that the lands in Mollagunta sea area in Repalle taluk, Guntur district were assigned to

the political sufferers between 1955 and 1962 evicting the persons who were in possession of the said lands since a long time; and

(b) the number and names of persons to whom the aid land was assigned together with the extent of the same?

A:—(a) Yes Sir, in a few cases only, in one case of about 20 years standing and in the remaining six of about six years duration.

(b) the particulars are as follows:

Fasli	S. No.	Name of the person to whom assigned.	Extent
(i) 1365	171/1	Sri Vadlamudi Kameswara Rao ...	Ac. 2.73*
		*Sri Mekale Balaramayya is the encroacher with about 20 years occupation and is a rich ryot.	
(ii) do	52/1 (Gangadipalem)	Sri Sk. Davood ...	Ac. 4.83**
		**Sri Repalle Sreeramulu is the encroacher of about six years standing and he occupied Ac. 1.00 of land in this S. No. subsequent to the occupation of Ac. (0.54) by the political sufferer.	
(iii) 1366	632/2B	Sri Peruchuru Venkata Subbayya ...	Ac. 2.59+
	633/1	Do. ...	Ac. 1.99

+Sri Nayudu Laxmayya Sri Srimannarayana Smt. Boddu Subbamma Sri Nayuduraghavayya Sri Laxmayya	The encroachers are of about 6 years standing.

Banjar Lands to Harijans in Gummadam Village

98—

1800 Q.—*Sri G. Suryanarayana*:—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether banjar lands have been issued on pattas to Harijans of Gummadam village in Cheepurupalli taluk, Srikakulam district;

(b) the extent of banjar land (in acres) assigned to Harijans on pattas together with Survey Numbers:

(c) whether it is a fact that there is obstruction from the ryots to give possession of the lands assigned to the Harijans on pattas by the Government: and

(d) whether the Government propose to give instructions to the authorities there in the matter?

A:—(a) Yes.

(b) Ac. 37.27:

Survey numbers:—1/3, 1/4, 7/3, 7/5, 7/6, 8/1, 8/2, 8/3, 47/1, 65/3, 66/5, 79/1, 79/3, 79/5, 118/1, 118/8 and 132/3.

(c) the lands assigned to the Harijans are under their possession and enjoyment except the land assigned in S. Nos. 7 and 8 an extent of Ac. 8.02. For this land, it is reported that the harijans have filed a criminal case against the ryots and it is pending disposal.

(d) Does not arise.

Distribution of Land to the Landless Poor in Kurnool District

99--

1823 Q.—*Sri E. Ayyapu Reddy*:—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) the extent of banjar land available for distribution to the landless poor in Kurnool district;

(b) the extent of banjar land distributed so far to the landless poor in Kurnool district;

(c) the extent of lagoon lands reclaimed under the K. C. Canal Scheme which is under unauthorised occupation of landless poor, or small peasants ; and

(d) the amount collected from them as penalty so far ?

A:- (a) An extent of Ac. 31,236.50 is still remaining unassigned in Kurnool district but the entire extent is not available for assignment. An extent of Ac. 12,818.69 is unfit for cultivation and an extent of Ac. 13,068.73 is covered by blocks exceeding Ac. 250.00 whose assignment is prohibited in G. O. Ms. No. 901 Rev. dated 24—5 - 61. Thus the actual extent available for assignment is only Ac. 5,349.08.

(b) an extent of Ac. 36,974.93 has been assigned to the landless poor persons in Kurnool district from 1-2-61.

(c) & (d) An extent of Ac. 1,625.00 in Tangedancha Lagoon area of Nandikotkur taluk and an extent of Ac. 406.00 in Edurur Lagoon area of Kurnool taluk was reclaimed under the scheme of improvements to K. C. Canal. The praticulars of extent occupied in each fasli and the amount of penalty levied are furnished below ;

Fasli 1367	Extent occupied	Ac.	80.52	Nil.
	Penalty levied.	Rs.	7.25	
Fasli 1368	Extent occupied	Ac.	806.09	Nil.
	Penalty levied.	Rs.	92.25	
Fasli 1369	Extent occupied	Ac.	975.29	.. Ac. 12.26
	Penalty levied.	Rs.	422.50	.. Nil.

Fasli 1370	Extent occupied	Ac. 1134.92	.. Ac. 29.48
	Penalty levied.	Rs. 305.00	.. Nil.
Fasli 1371	Extent occupied	Ac. 1116.32	.. Ac. 22.60
	Penalty levied.	Rs. 226.00	Nil.

4½% State Loan

100 –

1940 Q.—*Sri P. Rajagopal Naidu* :— Will the hon. Minister for Finance and Co-operation be pleased to state :

(a) the amount collected towards 4½% Loan floated in the month of August, 1962 ; and

(b) the amount raised from the Banks towards the above loan in the state ;

(c) the number of individuals contributed towards this loan ;

(d) the amount of commission paid to the Banks and other individuals who contributed towards this loan ; and

(e) how this commission was met by the Government ?

A:– (a) Rs. 13,25,18,500,

(b) Subscriptions were received as noted below :—

Reserve Bank of India Branches at Bombay, Bangalore, Calcutta, Madras, Nagpur and New Delhi.		4,96,90,300
State Bank of India Branches	—	7,23,41,000
State Bank of Hyderabad Branches	—	98,37,100
Treasuries and Sub-treasuries	—	6,50,100
Total	...	18,25,18,500

(c) information not available ; likely to be available only when finally scripts are issued by the Reserve Bank of India to all applicants.

(b) Rs. 0.50 nP. for every Rs. 100/ of the loan applied for; in addition, brokerage at the rate of 6 Naya Paise per Rs. 100 (Nominal) to recognised Banks and broker was paid as per para 14 of the Loan Notification dated 7—8—1962.

(c) From the budget provision under "16 Interest on Debt and other obligations. A-Interest on Public Debt and other obligations; (b) discount on Loans and (ii) Expenditure connected with issue of New Loans".

4½% Loan in Cuddapah District.

101—

2109 Q.—*Sri C. Balireddy* :— Will the hon. Minister for Finance and Co-operation be pleased to state :

(a) the target fixed for Cuddapah District for the Andhra Pradesh State Development 4½% Loan recently floated; and

(b) the name of the persons together with the amount subscribed by each in the above district ?

A:- (a) Rs. 60 lakhs.

(b) Information not available with Government.

102—

2369 Q.—*Sri P. V. Ramana* :— Will the hon. Minister for Finance and Co-operation be pleased to state ;

(a) the number of Consumer Co-operatives in the State ;

(b) the number of Public Servants Consumer Co-operatives in the State ;

(c) whether the said Co-operative Stores are working at profit ; and

(d) the number of persons benefited by these Co-operatives ?

A:- (a) As on 30-6-1961, there were 289 Consumers' Co-operative Societies.

(b) (i) Co-operative Stores for the State Government Employees. 15

(ii) Stores for the Central Government employees (including 11 for Railway employees). 15;

(c) only 52 stores worked at profit

(d) 67,000

Residential quarters for women teachers in Telangana rural areas.

103—

85 (980) Q.— *Sri K. Rajamallu* :— Will the hon. Minister for Education be pleased to state ;

The district-wise names of the villages where the residential quarters for women teachers in Telangana rural areas were constructed ?

A:–* A statement is laid on the Table of House.

Percentage of passes in the H. S. C. Examination in Telangana area.

104—

189 (1451) Q.— *Sri J. T. Fernandez* :— Will the hon. Minister for Education be pleased to state ;

(a) the percentage of passess in the H.S.C. Examinatoin in the year 1961-62 in the Telangana area in respect of school candidates and private candidates in Government schools and aided schools, separately;

(b) the percentage of passes in each medium of instuction i.e., English, in Telugu, Urdu etc,; and

(c) the percentage of passes of girl students separately?

A:–(a),(b)&(c): ** A statement is laid on the Table of the House.

High Schools in Andhra Pradesh.

105—

981 Q.—*Sri Antony Reddy*:—Will the hon. Minister for Education be pleased to state:

(a) the number of high schools at present in Andhra Pradesh district-wise under Government management, the Zilla Parishad management and under private management;

---

* Vide pages 937 to 940

** Vide pages 940 to 941

(b) the number of middle schools upgraded into high schools during 1962-63; and

(c) the number of middle schools started during 1962-63 ?

(a) * Information is placed on the Table of the House.

(b) 217(For boys 196 and for girls 21).

(c) 169(For boys 160 and for girls 9).

Library Cess in Chittoor District.

106—

1004 Q. *Sri P.Rajgopal Naidu*:—Will the hon. Minister for Education be pleased to state:

(a) the amount collected by way of library cess in Chittoor District during 1961–62;

(b) the expenditure incurred on Library in Chittoor District during 1961–62;

(c) the cost of books purchased during 1961–62 for the Libraries in Chittoor District; and

(d) the number of Libraries under Local Library Authorities in Chittoor District during 1961–62 ?

A;-(a) an amount of Rs. 30,997.46nP. was collected as Library Cess in Chittoor District during 1961–62;

(d) an expenditure of Rs. 55,473 was incurred during 1961–62 on the maintenance and upkeep of all Libraries Authoritity, Chittoor District,

(c) the cost of books including periodicals purchased during 1961–62 was Rs. 8,152-32nP.

(d) the number of Libraries under its control during 1961–62 is as follows:

(i)	District Central Libraries	...	1
(ii)	Branch Libraries	...	10
(iii)	Children's Libraries	...	2
(iv)	Book Deposit Centres	...	19

* Vide pages 942–943

Upgrading of Middle Schools.

107—

2130 Q. *Sri P.O. Satyanarayana Raju*:—Will the hon. Minister for Education be pleased to state:

(a) the number of middle schools upgraded during 1961–62 in the State; and

(b) the total amount of expenditure incurred for the purpose?

		Boys	Girls
(a) Government	...	15	5
Zilla Parishad	...	173	10
Municipal	...	2	1
Aided	...	10	2
Total Rs.		200	18
(b) Telangana	...	2,03,040	
Andhra (estimated)	...	30,560	
Total Rs.		2,33,600	

Tamil Section in Govt. Training Schools, Chittoor.

108—

2376 Q. *Sri C.D. Naidu*:—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether there is Tamil section in the Higher and Secondary Grades of the Government Training School, Chittoor;

(b) if not, why;

(c) whether there is any proposal to establish a Tamil section in Zilla Praishad Multi-purpose High School, Bommasamudran, Chittoor Taluq;

(d) how many N. C. C., A. C. C., units are in Zilla Parishad Multipurpose High School, Chittoor;

(e) is there any proposal to start another unit in the said school; and

(f) the grade of pay given to the Telugu Pandits in those High Schools?

A:-(a) There is one Tamil Secondary Grade Training Section (Two years Course) in the Government Basic Training School, Chittoor, but there is no Tamil Higher Grade section in that school.

(b) As the Tamil candidates of Andhra Pradesh were not available for admission into the Tamil Secondary Grade first year class, during the current year, no admission could be made during 1962-63. Hence the section is being kept in abeyance during the current academic year.

(c) No, Sir.

(d) There are four units: 1. Junior Air Troop. 2. Junior Girls Troop. 3. Junior Army Troop. 4. A.C.C. Troops.

(e) No, Sir.

(f) According to the Inspection Report of the Zilla Parishad Multipurpose school, Chittoor for 1961-62 there were 9 Telugu Pandits (5 Grade I and 4 Grade II) The scale of the Grade I is Rs. 90-250 and the scale of pay of Grand II is Rs. 50-120 (Pre-merger of D. A.)

Employees Working in Chittoor Electric Corporation Ltd.

109—

2063 Q.—*Sri P. Rajgopal Naidu* :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) the number of employees working in Chittoor Electric Corporation Ltd., prior to its taking over by the Government;

(b) the number of additional employees employed for the same jurisdiction and for the same work after its ng over; and

(c) the amount spent each year for such extra staff employed?

A:- (a) 48

(b) 7, consisting of billing clerks and 5 bill collectors.

(c) Rs. 6,300 per year.

Services of the Employees of the Private Electrical Undertakings.

110—

2064 Q.—*Sri P. Rajagopal Nadu*:–Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

The conditions under which the services of the employees of the private electrical undertaking were taken over by the Government.

